4-8Pg1exHMNWJQEBPRCK.qxdo/p:4-8Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:37 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 12 వెల: 8.00



4-8pg2exHMNWJQE.qxd:4-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1





శనివారం న్యూఢిల్లీలోని అగ్రికల్చర్ సైన్స్ సెంటర్ ఎగ్జిబిషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించిన దృశ్యం

# యామినీ కృష్ణమూర్తి ఇక లేరు

>> ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యామిని శనివారం అక్కడే తుది శ్వాస విడిచారు. భరత నాట్యం,కూచిపూడి నృత్య రీతుల్లో యామిని కృష్ణమూర్తి విశేష పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సాధించారు. సంప్రదాయక నృత్యరీతులతో పాటు ఆమె నాట్యం ప్రక్రియల్లో అనేక కూర్పులు, మార్పులు చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లెలో యామిని 1940లో జన్మించారు. ప్రఖ్యాత నృత్యకారిణి,గురువు రుక్మిణీదేవి అరుండల్ వద్ద శిష్యరికం చేసారు.1957లో చెన్నపట్టణం(చెన్నయి)లో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చారు.1968లో పద్మశ్రీ,1977లో సంగీత అకాడమీ అవార్డు, 2016 పద్మవిభూషణ్ పురస్కారం లభించింది.యామినీ కృష్ణమూర్తి టిటిడి ఆస్థాన నాట్యకళాకారిణిగాను సేవలు అందించారు. ఆమె ఒడిస్సీ నత్యరీతిలోను ప్రావీణ్యం సంపాదించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ యామిని మృతిపట్ల విచారం వ్యక్తం చేసారు.

# కౌలు రైతు చట్టం రద్దు!

>> కూడా న్యాయం జరగాలన్నారు.సాగు చేసే ప్రతిరైతుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టిడిపి హయాంలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలన్నారు.కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వాలన్నారు.పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలు ఇవ్వాలని స్పష్టం చేసారు.ఇప్పటి నుంచే పరిస్థితులు మారాలన్నారు.బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలన్నారు.వ్యవస్థలో లోపాలు సరిదిద్వాలన్నారు.డిజిటైలేజషన్‌తో అక్రమాలకు చెక్ చెప్పగలమన్నారు.సహకార సంఘాల్లో అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు.ఆప్కాబ్ సేవలు విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆప్కాబ్, డిసిసిబి సహకార సంఘాల్లో జవాబుదారీతనం పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.సహకార వ్యవస్థలో ఇ కెవైసీ అమలు చేయడంతో పాటు ఇ-ఆఫీస్ విధానంలో కార్యకలాపాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకే రుణాలు ఇచ్చే విషయంలో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సిఎం చంద్రబాబు నేతృత్వంలో సహకార శాఖలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తానన్నారు.బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలను తీర్చి దిద్దాలని స్పష్టం చేసారు.వ్యవసాయరంగాభివృద్ధి సహకార బ్యాంకుల ద్వారా ప్రయోజనకరంగా రుణాలను అందిస్తామన్నారు.యాంత్రీక వినియోగానికి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# అధికార్లను వదలం

>> కొందరు బాధితుల ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేసారు.కొందరు మహిళలు,యువతులు సిఎం చంద్రబాబును కలిసి ఆయా అంశాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తామని చంద్రబాబు వారికి తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఎన్టీఆర్ భవనం హోడా విడిగా కన్పించింది.సీఎం చంద్రబాబు ఒక పక్క ఫిర్యాదులు స్వీకరిస్తే,మరో పక్క మంత్రులు ఫిర్యాదులు స్వీకరించారు.

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం**

ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలో ప్రభుత్వం పూర్తి మార్పులు తీసుకుని వస్తోందని సిఎం చంద్రబోబుతెలిపారు. ఎక్స్ (ట్వీటరు) వేదికగా ఈ విషయంపై ఆయన పలు విషయాలు వెల్లడించారు.గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళు చేసిన గత ప్రభుత్వం చెల్లింపులు జరపలేదన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. 2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు. పౌరసరఫరాలు, ధాన్యం సేకరణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఇందులో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు తక్కువ ధరకు అమ్మాలని అధికారులకు సిఎం సూచించారు.

# తిరుమలేశుని దర్శనం!

>> ఎండకు,వానకు సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతం. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతరోజుల్లో ఏకంగా 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. దీంతో వేలకిలోమీటర్ల దూరం నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడు. గంటలతరబడి దర్శనానికి వేచి వుండాల్సిన అవసరం ఎందుకనేది ఇప్పుడు గుర్తించారు. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కలిగిన భక్తులతోబాటు కాలినడకన తిరుమలకు చేరుకున్న దివ్యదర్శనమ్ భక్తులకు ఎంత సమయం పడుతుందనే కోణంలో ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి రంగంలోకి దిగారు. దేవదేవుని క్షణకాల దర్శనమ్ కోసం సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే తపన ఆ ఇద్దరి అధికారుల్లో స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిభక్తుడిలో దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషం చూసేలా పనిచేసే దిశగా అడుగులువేస్తున్నారు. వీలైనంత త్వరగా సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు స్వామి దర్శనమ్ కొన్ని గంటల్లోపే చేయించాలని నిర్ణయంతో ఉన్నారు. వారాంతం, ప్రత్యేకపర్వదినాల్లో తిరుమలలో అశేష భక్తుల రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించడమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఆలయంలోపల కూడా గంటకు సరాసరి 4,500మంది భక్తులకు ఆనందనిలయుడ్ని మహాలఘులో దర్శించుకునే వెసలుబాటు కల్పిస్తున్నా గంటలతరబడి కంపార్టుమెంట్లలో నిరీక్షణ కష్టాలు తప్పడంలేదు.

**వీలైనంత త్వరగా స్వామి దర్శనం!:**

ఆ వ ద వె ఖ క ్క ల వా డ ు . . . వ డ్డీ కా న ు ల వేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శనం కోసం దేశవిదేశాలనుండి రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతోంది. నిత్యం 1.20 లక్షలమందివరకు భక్తులు వస్తున్నారు. రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనం చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేల మంది భక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనో, ఆరుబయటే నిరీక్షణ ఉంది. రెట్టింపవుతున్న భక్తులకు సకాలంలో ,తక్కువ సమయంలో గోవిందుని దర్శనం చేయించాలనే సదుద్దేశం రాష్ట్ర ప్రభుత్వం, సిఎం చంద్రబాబు మదిలోఉంది. దీన్ని ప్రస్తుత టిటిడి ఇఒ, అదనపు ఇఒ శ్యామలరావు, వెంకయ్యచౌదరి అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించిన భక్తులకు వీలైనంత త్వరగా 5-6గంటల్లోగానీ, 6-7గంటల్లోనే దర్శనమ్ ముగించేలా చూడాలని ప్రణాళికలు వేస్తున్నారు. శుక్రవారం డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో కొందరు భక్తులు త్వరగా దర్శనం చేయించడంపై చూడాలని విజ్ఞప్తి చేయడంతో అధికారుల్లో కదలిక వచ్చింది. కంపార్టుమెంట్లలో భక్తులకు కల్పించిన ఉచిత టెలిఫోన్ సౌకర్యం, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అల్పాహారం, టీ,కాఫీ, పాలు, తాగు నీరు అందించడంపై మరింత దృష్టి సారించారు.తిరుమలేశుని దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా స్వామిని చూశామని మనసులో ఆనందం కలిగేలా కసరత్తు మొదలుపెట్టారు. రానున్న దసరా సెలవులకు, స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవా లకు కంపార్టుమెంట్లలో సామాన్యభక్తులు నిరీక్షణ సమయం బాగా కుదించాలనేది టిటిడి అధికారుల్లో బలమైన ఆకాంక్ష.



శనివారం ఉత్తరప్రదేశ్‌లో ఏడవ అంతర్జాతీయ ఎక్స్‌పోను ప్రారంభించిన కేంద్రమంత్రి గజేంద్ర సింగ్

# కోర్టుకు రావాలని జడ్జిని బెదరించిన ఐఎఎస్!

**శ్రీనగర్, ఆగస్టు 3 :** ఒక కేసులో పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పును ఐఎఎస్ అధికారి లెక్కచేయలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చెల్లించలన్న కోర్టు తీర్పును ఐఎఎస్ అధికారి లెక్కచేయలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చేయాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అయితే ఆ జడ్జిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఐఏఎస్ అధికారి ప్రయత్నించారు. న్యాయమూర్తి నివాసానికి అధికారులను పంపి ఆయనను బెదిరించడంతో పాటు వేధింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో క్రిమినల్ ధిక్కారానికి పాల్పడిన ఐఎఎస్ అధికారికి హై కోర్టు సమన్లు జారీ చేసింది. జమ్ముకశ్మీర్‌లో ఈ సంఘటన జరిగింది. 2018 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అధికారి శ్యాంబీర్ సింగ్, 2022 నుంచి గందర్బాల్ జిల్లా కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కాగా, ఒక కేసులో బాధిత పక్షానికి న్యాయస్థానం ద్వారా పరిహారం చెల్లించాలన్న 2022 అక్టోబరు నాటి కోర్టు డిక్రీని ఐఎఎస్ అధికారి శ్యాంబీర్ సింగ్ పాటించలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చేయాలని గందర్బాల్ జిల్లా కోర్టు జడ్జి ఫజాజ్ అహ్మద్ ఖురేషీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆ న్యాయమూర్తిపై ప్రతీకారం తీర్చుకునేందుకు డిప్యూటీ కమిషర్ ప్రయత్నించారు. జడ్జి ఫయాజ్ భయపెట్టేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రభుత్వ అధికారులను న్యాయమూర్తి ఇంటికి పంపి వేధించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

మరోవైపు జడ్జి ఫియాజ్ అహ్మద్ ఖురేషీఫిర్యాదును జమ్మకశ్మీర్ హై కోర్టు తీవ్రంగా పరిగణించింది. గందర్బాల్ జిల్లా కమిషన్ శ్యాంబీర్ సింగ్‌కు సమన్లు జారీ చేసింది. ఆగస్టు 5న కోర్టుముందు హాజరు కావాలని పేర్కొంది. ఆ ఐఎఎస్ అధికారిపై వచ్చిన క్రిమినల్ ధిక్కార ఆరోపణలపై వ్యక్తిగతంగా సమాధానం ఇవ్వాలంటూ జస్టస్ అతుల్ శ్రీధర్, జస్టిస్ సంజీవ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింద. సమన్లు పట్టించుకోకపోయిన, కోర్టుకు హాజరు కాకపోయిన తీవ్రంగా పరిగనణిస్తామని హెచ్చరించింది. విచారణకు కోర్టుకు సహకరించేందుకు సీనియర్ న్యాయవాది రియాస్ అహ్మద్ జాన్‌ను అమికస్ క్యూరీగా హై కోర్టు నియమించింది.

# సమస్యలపై బాధ్యతగా స్పందించాలి

>> న్నామని, అయితే వాటిని బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని ఆయన అధికారులను తన ప్రకటనలో స్పష్టం చేసారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం తదితరంశాల్లో వస్తున్న అభ్యర్ధనలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం తరుణ వ్యాధులు ప్రబలే దిశలో పరిస్థితులున్నాయనే అధికారుల సమాచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకూడదన్నారు. మనకు వస్తున్న పిటిషన్‌లో బాలికలు,యువతల అదృశ్యం,వారికి వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలపై ఉంటున్నందున ఆ దిశలో చర్యలు గట్టిగా తీసుకోవాలన్నారు. తమ పరిధిలోని మంత్రిత్వ శాఖలు,ఇతర ప్రభుత్వరంగ శాఖల పరిధిలో వచ్చే ఫిర్యాదుల విషయంలోను మన చర్యలు పరిష్కరించే దిశలో ఉండాలన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 534151
2nd Prize Rs.7000/- 98846
3rd Prize Rs.3500/-
17320 25879 26190 30495 35168
59226 60311 67773 93264 96531
4th Prize Rs.200/-
0170 0215 0478 5368 6058
6924 7343 7840 8419 9681
5th Prize Rs.100/-
0694 1718 2576 3681 4226
6366 7052 7146 7188 9865
6th Prize Rs.50/-
0088 2006 3467 5208 6972 8574
0752 2021 3566 5434 7072 8726
0837 2040 3731 5513 7210 8758
0858 2049 4093 5553 7398 8839
0985 2131 4187 5583 7575 8862
1065 2325 4236 5660 7796 8932
1080 2327 4593 5828 7875 8971
1123 2519 4716 6009 7891 9019
1174 2520 4772 6123 7944 9225
1325 2602 4878 6138 7961 9274
1415 2979 5053 6212 8067 9298
1419 3088 5063 6380 8110 9502
1685 3214 5065 6499 8170 9695
1819 3226 5068 6674 8223 9765
1865 3245 5119 6699 8251 9985
1962 3312 5127 6730 8272
1963 3354 5198 6960 8367

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 600112
2nd Prize Rs.7000/- 42464
3rd Prize Rs.3500/-
08454 13867 19146 32564 42403
70086 76908 84121 85364 87810
4th Prize Rs.200/-
1371 2010 2858 3304 4452
5019 6953 7175 8293 8344
5th Prize Rs.100/-
1232 1852 2225 3228 4947
7300 7893 8673 9205 9658
6th Prize Rs.50/-
0305 1906 3046 4741 6516 8743
0394 1925 3487 4751 7011 8750
0810 1935 3715 5244 7037 9007
0907 1973 3730 5312 7160 9009
0939 2216 3815 5450 7209 9102
0946 2349 3853 5508 7232 9249
1234 2384 3882 5575 7329 9293
1365 2506 3948 5632 7593 9385
1404 2534 3957 5638 7603 9523
1418 2650 4070 5719 7788 9526
1564 2725 4078 5763 7954 9531
1578 2735 4155 6010 8162 9535
1665 2766 4190 6089 8174 9765
1792 2802 4225 6218 8308 9779
1827 2897 4359 6228 8312 9795
1872 2925 4542 6353 8591
1874 2949 4703 6479 8620

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 276144
2nd Prize Rs.7000/- 33838
3rd Prize Rs.3500/-
00565 05489 54060 55582 76834
83104 84688 85251 91196 98029
4th Prize Rs.200/-
0161 0328 1003 1024 1776
4229 4246 4393 8288 8552
5th Prize Rs.100/-
1774 1781 2828 3186 3337
3519 3793 4475 5178 7178
6th Prize Rs.50/-
0036 1857 4098 5457 7621 8623
0347 1921 4105 5646 7633 8729
0445 2051 4156 5704 7735 8799
0462 2073 4340 5860 7742 9121
0517 2143 4385 5871 7814 9233
0655 2339 4422 5932 8056 9257
0970 2474 4499 5942 8121 9331
1028 2500 4553 6159 8226 9465
1046 2538 4659 6220 8328 9497
1119 2543 4893 6268 8334 9604
1281 2700 4936 6324 8399 9805
1322 2867 4984 6376 8403 9867
1327 3424 5123 6385 8407 9907
1406 3630 5327 6845 8417 9949
1518 3788 5391 6866 8439 9964
1553 3989 5407 6911 8463
1653 4019 5451 7341 8486

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 649672
2nd Prize Rs.7000/- 08105
3rd Prize Rs.3500/-
08910 11381 18125 24708 24950
38287 40306 42315 60774 69870
4th Prize Rs.200/-
0442 0689 0941 3066 4644
5041 5408 8046 8288 9949
5th Prize Rs.100/-
0407 2950 3513 4113 7622
7911 8713 8818 9354 9465
6th Prize Rs.50/-
0076 2242 3562 5068 6939 8991
0088 2399 3642 5101 7036 9067
0103 2409 3740 5384 7132 9089
0136 2491 3862 5515 7255 9113
0174 2522 3924 5538 7536 9140
0401 2563 4051 5545 7805 9166
0488 2642 4064 5884 8271 9268
0577 2834 4213 5924 8388 9370
0716 2900 4516 6124 8403 9491
0823 2963 4624 6215 8527 9526
1025 3096 4646 6222 8649 9559
1094 3111 4714 6348 8687 9731
1555 3127 4720 6664 8779 9735
1794 3294 4864 6849 8829 9741
1928 3313 4985 6883 8844 9822
1931 3413 5027 6896 8877
2110 3537 5035 6907 8913

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 424704
2nd Prize Rs.7000/- 50314
3rd Prize Rs.3500/-
03944 46734 58104 64810 68751
72172 72222 76620 82514 98330
4th Prize Rs.200/-
0510 0861 2857 3246 3838
3916 4173 4594 5659 6900
5th Prize Rs.100/-
0237 0422 1119 3400 3405
4209 4917 6968 8800 9309

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 997905
2nd Prize Rs.7000/- 01507
3rd Prize Rs.3500/-
08285 17054 21790 25162 36458
49791 57096 64390 68400 81946
4th Prize Rs.200/-
0210 1590 1711 2442 3372
3587 5933 6174 6744 8537
5th Prize Rs.100/-
1416 1619 2601 2626 3681
4555 6836 7430 8826 9888

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 336443
2nd Prize Rs.7000/- 36405
3rd Prize Rs.3500/-
35533 36871 40122 42617 47721
49356 61255 74223 90151 93983
4th Prize Rs.200/-
1072 2934 5049 5296 6003
6063 6141 7653 7933 9934
5th Prize Rs.100/-
0737 1678 3013 3668 4680
5816 7751 8051 8260 8463
6th Prize Rs.50/-
0024 1660 3186 4791 6471 8249
0231 1666 3280 5157 6596 8302
0265 1737 3314 5165 6602 8470
0316 1960 3338 5225 6636 8621
0410 2080 3406 5449 6726 8660
0500 2119 3604 5594 6826 8740
0536 2362 3645 5606 7088 9123
0701 2427 3796 5742 7106 9214
0771 2575 3955 5818 7175 9348
0950 2784 4001 5870 7233 9386
0997 2888 4060 5943 7328 9426
1016 2896 4069 5970 7352 9459
1160 2915 4169 5990 7433 9463
1163 3010 4530 6075 7682 9656
1220 3011 4613 6130 7704 9961
1446 3133 4755 6184 7780
1588 3144 4789 6192 7867

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 437542
2nd Prize Rs.7000/- 11710
3rd Prize Rs.3500/-
03166 05953 18227 28162 39412
52825 55891 80521 82513 92418
4th Prize Rs.200/-
0115 1166 3563 4084 4784
4919 6371 6739 7698 9117
5th Prize Rs.100/-
1323 2948 5311 6189 6704
7465 9257 9620 9969 9985
6th Prize Rs.50/-
0072 1804 3493 5009 6944 8401
0084 1912 3729 5144 7096 8545
0200 1996 3810 5184 7255 8548
0476 2012 4051 5536 7508 8876
0565 2014 4199 5596 7688 8877
0980 2059 4228 5608 7724 8925
1036 2180 4300 5621 7740 9002
1164 2184 4413 5698 7764 9151
1531 2565 4422 5835 7773 9262
1539 2881 4531 5846 7997 9278
1574 3052 4535 5949 8089 9295
1588 3177 4538 5989 8102 9355
1604 3223 4757 6060 8237 9475
1605 3286 4763 6078 8263 9850
1619 3330 4826 6192 8289 9880
1721 3386 4915 6489 8331
1739 3422 5002 6752 8378

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 139402
2nd Prize Rs.7000/- 41984
3rd Prize Rs.3500/-
17697 28246 39754 52626 63289
74373 74860 85656 96207 96516
4th Prize Rs.200/-
0150 0701 2526 3898 5048
7041 7431 8353 8479 8795
5th Prize Rs.100/-
0067 3463 3571 3874 4080
5588 5870 6836 7616 9124
6th Prize Rs.50/-
0116 1330 3526 5566 7082 8561
0123 1374 3604 5634 7170 8577
0369 1476 3635 5702 7229 8642
0513 1541 3824 5902 7264 8709
0652 1558 3842 5909 7420 8787
0664 1696 4124 6002 7484 8913
0723 1915 4216 6068 7508 9164
0797 1954 4292 6163 7623 9297
0857 2059 4461 6227 7632 9311
1049 2215 4549 6282 7688 9365
1083 2290 4656 6318 7939 9381
1124 2348 4663 6517 7987 9507
1139 2551 5057 6574 8190 9649
1140 2627 5104 6604 8221 9721
1290 2791 5137 6973 8229 9840
1324 3104 5342 7018 8323
1325 3165 5389 7044 8516

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 262726
2nd Prize Rs.7000/- 95765
3rd Prize Rs.3500/-
16101 16901 27298 27902 38764
49688 51463 51876 73448 84185
4th Prize Rs.200/-
2539 2607 3323 4873 7965
8560 8824 8874 9169 9711
5th Prize Rs.100/-
0699 2121 4059 4870 4935
5431 5494 5782 8907 9099
6th Prize Rs.50/-
0062 1166 3699 5134 7423 8703
0203 1172 3752 5212 7581 8755
0319 1175 3907 5496 7587 8760
0337 1205 3966 5685 7707 9063
0347 1248 4223 5910 7719 9065
0397 1402 4334 6046 7893 9086
0408 1854 4529 6442 7899 9152
0442 2009 4593 6469 7968 9196
0505 2907 4732 6481 8038 9372
0510 3034 4761 6545 8359 9451
0531 3036 4788 6904 8420 9475
0539 3134 4796 6962 8423 9606
0638 3249 4801 7006 8430 9844
0666 3501 4861 7223 8510 9885
0757 3537 4906 7282 8542 9977
0851 3620 4929 7339 8568
0918 3678 4949 7341 8584

6th Prize Rs.50/-
0015 1773 2905 5172 6722 8732
0039 1844 2992 5184 6789 8813
0282 2241 3331 5264 6882 8894
0315 2243 3562 5376 6897 8951
0331 2353 3631 5396 7092 9040
0393 2361 4138 5486 7135 9113
0417 2405 4148 5524 7230 9159
0437 2443 4410 5699 7556 9221
0438 2608 4414 5785 7638 9464
0511 2655 4490 5803 7974 9488
0654 2705 4544 6022 7987 9584
0865 2710 4652 6152 8014 9622
1205 2756 4669 6237 8029 9669
1394 2785 4808 6275 8063 9840
1397 2827 4877 6487 8557 9893
1490 2853 4998 6573 8703
1534 2860 5169 6624 8730

6th Prize Rs.50/-
0109 2308 3671 5496 7240 8389
0263 2326 3750 5626 7243 8435
0295 2368 3833 5628 7276 8496
0531 2504 3876 5721 7409 8587
0571 2611 3885 5759 7599 8652
0615 2762 3932 5879 7680 8812
0790 2778 3952 5966 7790 8874
0918 2803 4057 6028 7881 8955
0991 2959 4070 6030 7936 8975
1027 3015 4407 6299 7981 9175
1037 3196 4462 6476 8000 9296
1110 3216 4502 6519 8024 9427
1264 3259 4656 6828 8127 9518
1266 3287 4695 6854 8217 9818
1903 3295 5224 6929 8239 9942
1924 3503 5241 6979 8296
1925 3539 5342 7014 8319

# పింఛన్లు మరో ఐదేళ్లు పొడిగింపు

>>చడం జరిగిందని, ప్రస్తుతం వారిలో 249 మంది మాత్రమే ఉన్నారని, ఇప్పుడు మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు అనుమతించడం జరిగిందన్నారు. సిఆర్‌డిఎలో గతంలో 47 మంది కన్సల్టెంట్లు ఉండే వారిని, వారిలో 15 కన్సెల్టెన్సీల పనులు పూర్తి కావడంతో మిగిలిన 32 మంది కన్సల్టెంట్లను ఇప్పుడు తీసుకోవడానికి అథార్టీ నిర్ణయించిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సిఆర్‌డిఎ ఉండేలా నిర్ణయించడం జరిగిందనిన, ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలో మీటర్లకు కుదించిందన్నారు. అయితే పాత విధానం మేరకు ఆ పరిధి ఉండాలని అథార్టీలో నిర్ణయించడం జరిగిందన్నారు. సిఆర్‌డిఎ నుండి ఎక్కువ భాగం తీసేసి పల్నాడు, బాపట్ల అథారిటీలు చేయడం జరిగిందని, అయితే ఆ అథారిటీలు ఉంటాయని, వాటిలోని సిఆర్‌డిఎ భాగాన్ని వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందన్నారు.

అయితే ఇందులో 54 చదరపు కిలోమీటర్లు గల నాలుగు గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపడం జరిగిందన్నారు. ఈ 54 చదరపు కిలోమీటర్లను తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలుపుతూ మొత్తం 217 చదరపు కిలోమీటర్ల పరిధిగా కోర్ క్యాపిటల్ సిటీని నిర్ణయించడమైందన్నారు.

## నిపుణులు పర్యటన

>> చింది. ఎన్జీవో నివాస భవన సముదాయాల్లో ఇనుప చువ్వలు భారీ తుప్పు పట్టాయి.వీటి విషయంలో ఏం చేయాలన్నది. ఇప్పుడే చెప్పలేమని నిపుణులు తెలిపారు.చువ్వలను పూర్తిగా తొలిగించిన తరువాత లేదా శుభ్రం చేసిన తరువాతే పనులు ప్రారంభించాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. పూర్తి స్థాయి పరీక్షలు చేసిన తరువాతే సామర్థ్యం తేలుతుందని చెప్పారు.ఇందుకు చాలా సమయం పడుతుం దన్నారు. విభాగాధిపతులు బంగ్లాలో ఇనుప చువ్వలు, తుప్పుపట్టి.స్తంభాలు పలు చోట్ల పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు.కట్టడాల పటిష్టతను అంచనా వేసేందుకు మట్టి పరీక్షలతో పాటు నాన్- డ్రిస్ట్రక్టివ్,కోర్ కటింగ్ పరీక్షలు నిర్వహించాలని సీఆర్డీఏ అధికారులకు నిపుణులు సూచించారు.

# రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

>> చిన వెంటనే స్పందించి, అధికారుల బృందాన్ని పంపిస్తానని, మీ ఆలోచనలు తెలియజేయాలన్నారు. అక్కడ మీరంతా ఎలా కావాలనుకుంటారో చెబితే వాటిని ఆమోదిస్తానని చెప్పారని ఆమె వివరించారు. డిఆర్‌ఎం నరేంద్ర పాటిల్ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యేల సూచనలు తీసుకున్నామని, అన్నింటినీ క్రోడీకరించి రాజమండ్రి స్టేషన్‌ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ తూర్పు వైపు కూడా అభివృద్ధి చేస్తామన్నారు. రాజమండ్రి రోడు ్డ కం రైలు వంతెన పై భారీ వాహనాలు నిషేదించమని జిల్లా అధికారులకు స్పష్టంగా చెప్పామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైల్వే మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. నల్లమిల్లి రామకృష్ణారెడి ్డ మాట్లాడుతూ అనేక రకాల ముడిసరుకుల దిగుమతి దృష్టిలో ఉంచుకుని బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని కోరగా, డిఆర్‌ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్‌ఓబి ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఇందుకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడానికి కృషి సాగిస్తామని చెప్పారు.

# అమెరికాలో 'పావు వంతు' భారత్!

>> డెవలప్‌మెంట్ రిపోర్టు 2024 : ది మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్ పేర్కొంది. 2023 చివరినాటికి 108దేశాలను మధ్య ఆదాయ దేశాలుగా వర్గీకరించారు. వీటి వార్షిక తలసరి జిడిపి 1,136 డాలర్ల నుంచి 13,845 డాలర్ల శ్రేణిలో ఉంది. ఈ దేశాల్లో 600 కోట్ల జనాభా ఉండగా.. ఇది ప్రపంచ జనాభాలో 75 శాతానికి సమానం. ఈ జనాభాలో ప్రతి ముగ్గురిలో ఒకరు తీవ్రమైన పేదరికంలో జీవిస్తు న్నారు. వేగంగా వృద్ధాప్య జనాభా పెరుగుతుం డటం, అప్పుల పెరుగుదల, భౌగోళిక, రాజకీయ, వాణిజ్య ఘర్షణలు, పర్యావరణాన్ని కలుషితం చేయకుండా ఆర్థిక పురోగతిని వేగవంతం చేయ డంలో ఇబ్బందులు వంటివి ఇందులో ఉన్నాయని పేర్కొంది. చాలా మధ్య ఆదాయ దేశాలు గత శతాబ్ద ప్లేబుక్‌నే వాడుతున్నాయని, ముఖ్యంగా పెట్టుబడులను విస్తరించడానికి రూపొందించిన విధానాలపై ఆధారపడుతున్నా యని నివేదిక పేర్కొంది. ఇది ఫస్ట్‌గేర్‌లో కారును నడుపుతూ వేగంగా వెళ్లేందుకు ప్రయత్నించడం వంటిదని తెలిపింది. పాత ప్లేబుక్‌కే కట్టుబడి ఉంటే చాలా అభివృద్ధి చెందుతున్నదేశాలు శతాబ్దం మధ్య కాలా నికి సహేతుకమైన సంపన్న సమాజాలను సృష్టించే పోటీని కోల్పోతాయని ప్రపంచ బ్యాంకు గ్రూప్ చీఫ్ ఎకనామిస్ట్, డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ఇందెర్మిత్ గిల్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.4.43
పుష్యమి మ.1.25
వర్జ్యం రా.3.15-4.58
దు.సా.5.01-5.53
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సంతానం విదేశాలలో విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వస్త్రా కొనుగోలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మిథునం:** ఎంతటి వారినైన మాటలతో ఆకట్టుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత వరకు కలిసి వచ్చే కాలం.

**సింహం :** నూతన మిత్రుల పరియమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. ధనం లాభం.

**కన్య :** బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**తుల:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రుణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు.

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అందరిలోనూ గుర్తింపు రాగలదు.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

4-8Pg3exHMNWJQE.qxd:4-8Pg3exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 12 వెల: 8.00

కోర్టుకు రావాలని జడ్జిని బెదరించిన ఐఎఎస్! 2లో

కమలా హారిస్‌తో డిబేట్‌కు ట్రంప్ ఓకే 5లో

# అవినీతి అధికార్లను వదలం

## ఫిర్యాదులలో ఎక్కువ రెవెన్యూ వ్యవస్థలే

### ప్రజలనుంచి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

### టిడిపి కేంద్ర కార్యాలయంలో సిఎం బిజీబిజీ

### ఇక నియోజకవర్గాలు, జిల్లాలోని టిడిపి కార్యాలయాల్లో వినతుల స్వీకరణ: చంద్రబాబు



శనివారం మంగళగిరిలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అక్రమమార్గాల్లో పేదల భూములను పెత్తందారులకు కట్టబెట్టేందుకు ప్రయత్నించిన ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ప్రతి అవినీతి అధికారి చిట్టా ప్రభుత్వం దగ్గర ఉందని స్పష్టం చేసారు. అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. సీఎం చంద్రబాబు వారం రెండు రోజులు అంటే శని, ఆదివారాలు విధిగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బసచేస్తారు. ప్రజల నుంచి ఆయన నేరుగా అక్కడ నుంచే వినతలు స్వీకరిస్తారు. ఈ శనివారం ఆయన పలు వినతి పత్రాలను పరిశీలించారు. ఆయా అంశాలపై అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. భూకబ్జాదారులకు కొంత మంది అధికారులు పనిగట్టుకుని సహకరించారన్నారు. రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో ప్రతి మండలంలోను ఓ భూకుంభకోణం బయటపడుతుందన్నారు. కబ్జాదారులకు అనుకూల రీతిలో అధికారులు రికార్డులను కుడా తారుమారు చేసారన్నారు.

భూముల రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బదులు వస్తున్నాయన్నారు. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా నియోజకవర్గాలు, జిల్లాలో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రజలు నుంచి వచ్చిన వినతులను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖల వారిగా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తాను ఇతర ప్రాంతాలకు పర్యటనలకు వెళ్తే తప్పించి, రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లోనే ప్రతి రోజు ఉదయంనుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటున్నానన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు శనివారం ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. ఆయన్ను కలిసి పలువురు వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వారితో చంద్రబాబు చాలా బిజీ. బిజీగా గడిపారు. వారి నుంచి చంద్రబాబు స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు.

తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామంటూ పలువురు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన తీవ్ర వేధింపులకు గురయ్యామని >>2



శనివారం ఆప్కాబ్ సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# కౌలు రైతు చట్టం రద్దు!

## కొత్త చట్టం తెస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతు చట్టాన్ని రద్దు చేయనున్నట్లు వ్యవసాయ, సహకార శాఖల మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన చట్టం కౌలు రైతులకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేదన్నారు. కౌలు రైతులకు మంచి ప్రయోజనాన్ని కలిగించే నూతన చట్టం అమలులోకి తీసుకుని వస్తామన్నారు. విజయవాడ శనివారం ఆప్కాబ్ సమావేశం అచ్చెన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టచివరి కౌలు రైతుకు >>2



# ప్రముఖ నృత్యకారిణి పద్మవిభూషణ్ యామినీ కృష్ణమూర్తి ఇక లేరు

## అస్వస్థతతో ఢిల్లీలో కన్నుమూత

### భరతనాట్యంలో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన నర్తకీమణి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత నృత్యకళాకారిణి, ప్రయోక్త, పద్మవిభూషణ్ యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూసారు. కొంత కాలం నుంచి అనారోగ్యంతో ఆమె ఇబ్బంది పడుతున్నారు. >>2

# బానిస విద్యావిధానానికి స్వస్తి

## విద్యావంతులంతా ప్రభుత్వ ఉద్యోగాలు కోరితే కష్టమే

### జాతీయ విద్యావిధానంపై జరిగిన సదస్సులో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యావంతులంతా ప్రభుత్వ ఉద్యోగులే కావాలంటే సాధ్యం కాదని రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రైవేటు సంస్థల్లో రాణించాలంటే నైపుణ్య శిక్షణ చాలా అవసరమన్నారు. విజయవాడలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ-2020 అమలుపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్ ఆధ్వర్యంలో రెండు రోజుల సదస్సు జరుగుతుంది. శనివారం సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన ఎపి మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నూతన విద్యావిధానంపై ఈ సదస్సులో కీలకంగా చర్చించడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలో 50 రోజుల పాలనలో ఇంకా తాను ఇంకానేర్చుకునే పనిలో ఉన్నానన్నారు. ఎన్నో సాదక బాధకాలు తెలుసుకుంటూ వాటిపై అవగాహన పెంచుకుంటున్నానన్నారు. గత అయిదేళ్లలో మన విద్యావిధానం భ్రష్టు పట్టిందని విమర్శించారు. భారతీయ విద్యా విధానం దారి మళ్లించి, బ్రిటీష్ విద్యను అమలు చేసారు. ఇదే బానిస ఆలోచనలతో ఇంకా ఉంటే. యువశక్తిని ఉపయోగించుకునే అవకాశం ఉండదన్నారు. భారతీయ విలువలను జోడించి, కొత్త విద్యావిధానం అమలు చేయాల్సి ఉంది.

1986లో కొత్త విద్యావిధానం రాజీవ్‌గాంధీ నేతృత్వంలో వచ్చినా పూర్తిగా అమలు చేయలేదు. 2009లో నాలెడ్జ్ కమీషన్ తీసుకుని వచ్చి, అందులో కొత్త విధానం అమలు చేసారు. ఈ దేశానికి ఇంగ్లీషు అవసరమని విద్యార్థులపై బలవంతంగా రుద్దారు. ఇటీవల మళ్ళీ కొత్తగా అమలుల్లోకి వచ్చిన విద్యావిధానం వల్ల యువత భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. అందరు ప్రభుత్వ ఉద్యోగాలు కావలనుకోవడం అసాధ్యమైన విషయం అన్నారు. ప్రైవేటు సంస్థలలో రాణించాలంటే, నైపుణ్య శిక్షణ చాలా అవసరమన్నారు. మరో వైపు బట్టిపట్టే చదువులవల్ల జీవితంలో ఒడిదుడుకులు ఎలా ఎదుర్కొంటారన్నారు. ఏ భాష అయినా మాధ్యమం మాత్రమేనన్నారు. మాతృభాషను మరచిపోతే ఎలా? అని ప్రశ్నించారు. చైనా, జపాన్‌లు పారిశ్రామికంగా ఎలా ఎదుగుతున్నారో చూడాలన్నారు. ప్రాథమిక విద్య మొత్తం మాతృ భాషలో ఉంటేనే వారిలో సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు. అన్ని దేశాల్లో ఇది అమలువుతున్నా, మన దేశంలో మాత్రం పరభాషపై మోజు పెరిగిందన్నారు. 8వ తరగతి నుంచి ఇతర దేశల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యా విధానంలో ఉందన్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబంనుంచి వచ్చినందువల్ల నేను ఇంజినీరింగ్ పూర్తి చేయలేకపోయాను. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్ద ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. టెక్నాలాజీ, ఇండస్ట్రీయల్, అగ్రికల్చరల్ రెవెల్యూషన్‌హ వచ్చిన సమయంలో దేశం కూలీలను తయారు చేసిందన్నారు.

గతంలో ఉన్న విద్యావ్యవస్దల ద్వారా ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే పరిస్దితి ఉండేదన్నారు. కొన్ని సంవత్సరాల పాటు ఉపాధి కోసమే కాదు, విద్య కోసం వలసలు పోయారు. ఇప్పుడు విద్యావిధానం విద్యార్థులకు ఒక వరం లాంటిదన్నారు. గత పాలకులు సరైన విద్యావిధానం, ఆర్థిక విధానం తీసుకుని రావడంలో విఫలయయ్యారు. నేడు మన దేశం అగ్రదేశాలకు దీటైన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

# అమరావతి రైతుల కౌలు, పింఛన్లు మరో ఐదేళ్లు పొడిగింపు

## - మంత్రి నారాయణ

**విజయవాడ, ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని, ఈ సమావేవంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో సిఆర్‌డిఎలో పనిచేసేందుకు 778మంది ఉద్యోగులను నియమిం >>2



అమరావతిలో ఐఐటి మద్రాస్ నిపుణుల బృందం పడవలో పర్యటిస్తున్న దృశ్యం

# అమరావతిలో ఐఐటి నిపుణుల పర్యటన

## నీటిలో ఉన్న కట్టడాలను పడవలలో వెళ్లి పరిశీలించిన బృందం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఐఐటి మద్రాస్ నిపుణులు బృందం శనివారం పర్యటించింది. నిర్మాణం తుది దశలో కట్టడాలు నిలిచిపోయిన అనేక భవనాలను ఐఐటి నిపుణుల బృందం పరిశీలించింది. సచివాలయం, హెచ్‌వోడి భవనాలు, హైకోర్టు నిర్మాణాల పటిష్టతపై ఈ బృందం అధ్యయనం చేస్తోంది. ఐకానిక్ టవర్లు వద్ద రాఫ్ట్ ఫౌండేషన్ నిపుణులు పరిశీలించారు. ఎస్డీఆర్ఫ్ సిబ్బందితో కలిసి నీటిలో మునిగిన నిర్మాణాలను ఐఐటి నిపుణుల బృందం పడవల్లో వెళ్లి పరిశీలన చేపట్టారు. ఈ నిర్మాణాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాత నిపుణుల బృందం నివేదికను సీఆర్డీఏకు అప్పగించనుంది. ఈ బృందంలో నిర్మాణం, ఆకృతి, సాయిల్ తదితర అంశాల్లో నిపుణులున్నారు. వారు నీళ్లలో మునిగి ఉన్న కీలక భవనాల పరిశీలించారు. నీటిలో తడిసితుప్పుపట్టి దాదాపు పనికి రాకుండా పోయిన రాడ్‌లను గమనించారు.

చాలా వరకు భవనాల పునాదుల స్దితి అధ్వాన్నంగా ఉండటాన్ని గమనించారు. వీటన్నింటిపైన వెంటనే నివేదిక ఇవ్వలేమని తెల్చిచెప్పారు. ఇనుము పనికి వస్తుందో లేదో తెలియని స్థితిలో ఉందన్నారు. హైదారాబాద్ ఐఐటి నిపుణుల బృందం నిన్న అమరావతిలో పర్యటిం >>2

# తక్కువ సమయంలో తిరుమలేశుని దర్శనం!

## భక్తుల సుదీర్ఘనిరీక్షణ తగ్గింపుపై అధ్యయనం !



శనివారం కంపార్టుమెంట్లను తనిఖీచేస్తున్న ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**పి.పద్మనాభమ్/తిరుమల**

అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని సామాన్యభక్తులు తక్కువ సమయంలో దర్శించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయి. అశేషసంఖ్యలో భక్తులు కొండకు చేరుకున్నా కిలో మీటర్లు దూరం వ్యాపించిన వెలుపల క్యూలైన్లలోనే గాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన అవసరాన్ని కుదించేపనిలో అనుభవం ఉన్న అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇందుకు కార్యాచరణ అమలుచేసే దిశగా శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు టిటిడిలో సమర్ధవంతమైన అధికారులు ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి అధికారులతో కలసి వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను, క్యూలైన్లను స్వయంగా తనిఖీ చేశారు.

కంపార్టుమెంట్లలో వేచివున్న భక్తులను పలకరించి ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన సమయం, కంపార్టుమెంట్లలోకి ప్రవే శించిన సమయం, ఎన్ని గంటలు నిరీక్షిస్తున్నారనే అంశాలపై వివరాలు తెలుసుకుని నిశిత అధ్యయనం చేస్తున్నారు. వారాంతం, రద్దీ రోజుల్లో గాక సాధారణ రోజుల్లోనూ తక్కువ కంపార్టు మెంట్లలో భక్తులు ఉంటున్నా నిరీక్షణ తప్పక పోవడం, 60వేలమందిభక్తులుదాటితే ఇక క్యూలైన్లు చాంతాండంతదూరంవ్యాపిస్తాయి. ఇక్కడ >>2



శనివారం రాజమండ్రిలో రైల్వే అధికారులతో చర్చిస్తున్న ఎంపి పురందేశ్వరి

# ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

## తూర్పువైపు పూర్తి స్థాయిలో అభివృద్ధి

### 2027కు పనులు పూర్తి: ఎంపి పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 3, (ప్రభాతవార్త) :** రాజమండ్రి రైల్వేస్టేషన్‌ని వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నట్లు ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. రైల్వే డీఆర్ఎం నరేంద్ర పాటిల్, ఇతర రైల్వే అధికారులతో రాజమండ్రిలో శనివారం సమావేశమై దాదాపు రెండు గంటల పాటుచర్చించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని సూచనలు, విజ్ఞప్తులు చేశారు. అనంతరం ఎంపి పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి స్టేషన్ అభివృద్ధికి సంబంధించి తాము ఏం ఆకాంక్షిస్తున్నామో అన్ని అంశాలను డిఆర్ఎం తో చర్చించామన్నారు. అధికారులు వేసిన ప్లాన్లతో పాటు తమ వైపు నుంచి కూడా సూచనలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం రోజువారీ 32వేల నుంచి 33 వేల మంది ప్రయాణికులు వస్తున్నారని అంచనా ఉందన్నారు.

రాబోయే 40, 50 సంవత్సరాల్లో రోజువారీ 95 వేల మంది నుంచి లక్ష మంది ప్రయాణికులు వస్తారన్న అధికారుల అంచనాకు అనుగుణంగా ఈ స్టేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉందని ఎంపి పురందేశ్వరి చెప్పారు. స్టేషన్ ఆధునీకీకరణ మాత్రమే కాకుండా ఇక్కడకొచ్చే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎంపి పురందేశ్వరి చెప్పారు. పైన ఒక ప్లాజా, అందులో వెయిటింగ్ రూమ్స్, అలాగే మొత్తం అన్ని ప్లాట్ ఫార్మ్‌కి కనెక్టివిటీ ఉండేలా రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు వస్తాయని ఆమె సూచించారు. పెరుగుతున్న రాజమండ్రి సిటీ చూస్తే మొత్తం తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఉందని, అక్కడ వంద అడుగుల రోడ్డుతో పాటు అనుసంధానంగా, రెండు రోడ్లు కూడా ఉన్నాయని అన్నారు. అందుచేత భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని తూర్పు వైపు అభివృద్ధి చేయడం గురించి చర్చించినట్లు ఆమె చెప్పారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని ఢీల్లీలో కలిసి సమస్యలు గురించి చర్చిం >>2



# అమెరికాలో 'పావు వంతు' భారత్!

## • ప్రపంచ బ్యాంక్ అంచనా • ప్రతి ముగ్గురులో ఒకరు తీవ్ర పేదరికం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో భారత్ సహా 100కు పైగా దేశాలు అధిక ఆదాయం కలిగిన దేశాలుగా మారడానికి తీవ్రమైన అవరోధాలను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. అలాగే అగ్రరాజ్యం అమెరికా తలసరి ఆదాయంలో భారత్ కేవలం పావు వంతును చేరుకోవడానికి దాదాపు 75 యేళ్లు పడుతుందని అంచనా వేసింది. అదే చైనాకు అయితే పదేళ్లకుపైగా పట్టే అవకాశం ఉందని, ఇండోనేషియాకు దాదాపు 70 యేళ్లు పడుతుందని 'వరల్డ్ >>2



# సమస్యలపై బాధ్యతగా స్పందించాలి

## -డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఎంతో నమ్మకంతో తాము గత అయిదేళ్ల కాలంలో అనుభవించిన ఇబ్బందులను పరిష్కరించాలని అందిస్తున్న వినతులపై బాధ్యత స్పందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశించారు. పవన్ కల్యాణ్ విజయవాడ క్యాంపు కార్యాలయంలోను, మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో, సచివాలయంలోనితన ఛాంబర్‌లో ఇంచుమించు పెద్దసంఖ్యలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై అర్జీలను స్వయంగా స్వీకరిస్తున్నారు. అప్పటికప్పుడు ఆయన ఆయా అంశాలపై అక్కడిక్కడే నిర్ణయం తీసుకుని, అధికారులకు ఆ దిశలో ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో అనేక మంది అర్జీదారులు సమస్యలు పరిష్కారం అనువ్యా జరుగుతుండటంతో ఆయనను కలిసి తమగోడు విన్నిస్తున్నారు. అయితే ఆయా సందర్భాల్లో అధికారులను ఆయన తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి ఆయనొక కీలక ప్రకటన చేసారు. అర్జీదారుల నుంచి వినతి పత్రాలు తీసుకుంటున్నాం, సంబంధిత సమస్యలు పరిష్కరిస్తామనేవాగ్దానం చేస్తు >>2

4-8Pg6exHMNWJQE.qxd:4-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1



# పులికాట్ జాలర్లకు పూడికతీత ఆశలు



పులికాట్ సరస్సు అభివృద్ధిపై అధికారులతో మాట్లాడుతున్న తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్

**- ముఖద్వారం తెరిచేందుకు అధికారులతో కలెక్టర్ సమావేశం**

**తడ, ఆగస్టు 3 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వంలో పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులు పూర్తిచేసేలా అధికారులు ముందడుగు వేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ జిల్లా కేంద్రంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఇక్కడ పూడిక తీస్తే సముద్రం నీరు సరస్సులోకి వచ్చి వేలాది మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభించడంతో పాటు పర్యాటకరంగం అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, పర్యాటక అవకాశాలు మెరుగుపడటం కాకుండా తడ మండలంలోని వివిధ గ్రామాల ప్రజల రహదారి, మౌలిక సదుపాయాల కల్పన సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. ఇందుకు సంబంధించి కొన్ని సూచనలు చేసిన కలెక్టర్ తడ మండలానికి చెందిన వేలాది మత్స్యకారులకు విస్తారంగా మత్స్యసంపద లభిస్తుందన్నారు. సరస్సులో ఎప్పుడూ నీరు నిలిచి ఉండటం వల్ల ఎకో సెన్సిటివ్ జోన్‌లో ఉన్న పులికాట్ మరియు నేలపట్టు పక్షుల అభయారణ్యం అభివృద్ధి చెంది రకరకాల పక్షులు వస్తాయని, సందర్శకులు విరివిగా వచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమానంగా నిధులు సమకూర్చి రూ.97.09 కోట్లకు సాగరమాల పథకం కింద అనుమతులు వచ్చాయని, నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు. పులికాట్ సరస్సుకు మూడు ముఖద్వారాల్లో రాయ దొరువు, కొండూరు పాలెంలు మన రాష్ట్రంలో ఉండగా, మూడవ ముఖద్వారం పల్లువర్‌కాడ్ తమిళనాడు రాష్ట్రంలో ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపి.. ఏపీలో ఉన్న రెండు ప్రాంతాల్లో ఇసుకమేటలు పేరుకుపోయి సముద్రపు నీరు పులికాట్ సరస్సులోకి రాకుండా అడ్డుగా ఏర్పడటం వల్ల జూన్ నుంచి ఫిబ్రవరి దాకా మాత్రమే మనకు పులికాట్ సరస్సులో నీరు నిలిచి ఉందని, తమిళనాడులో మాత్రం సరస్సు సంవత్సరం పొడవునా నీరు నిలిచి ఉంటుందని ఆయన చెప్పారు. ఇదిలావుంటే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేరుగా పులికాట్ సరస్సు ముఖద్వారాల పూడికతీత పనులకు శంకుస్థాపన జరపాలని పర్యటన ఖరారు చేసి ఆఖరు సమయంలో భారీ వర్షం కారణంగా ఈ కార్యక్రమం రద్దయింది. ప్రస్తుతం ఆ నిధులను కొత్త ప్రభుత్వం వెచ్చించి ఈ పనులకు చొరవ చూపించడంతో ముఖ్యంగా తడ మండలంలోని పులికాట్ జాలర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నాటి సమావేశంలో జాయింట్ కలెక్టర్ శుభంభన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, వైల్డ్‌లైఫ్ డిఎఫ్ఓ శామ్యూల్, జిల్లా మత్స్యకార అధికారి ఎ.నాగరాజు, పర్యాటకశాఖ అధికారి రూపేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల శాఖ ఇఎన్‌సిగా బాధ్యతలు చేపట్టిన ఎం.వెంకటేశ్వరరావు

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జలవనరుల శాఖ ఇంజీనీర్ ఇన్ చీఫ్‌గా ఎం.వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. వెంకటేశ్వరరావును ఈఎన్‌సీగా నియమిస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈఎన్‌సీ పోస్టులో ఉన్న సి. నారాయణరెడ్డి ఇటీవల పదవీ విరమణ చేశారు. దాంతో వెంకటేశ్వరరావును నియమించ డంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈయన రాష్ట్ర ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారుగా పని చేస్తున్నారు. వెంకటేశ్వరరావు గతంలోనూ జలవనరుల శాఖ ఈఎన్‌సీగా పనిచేశారు. 2019 డిసెంబరులో పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత నుంచి ఆయన జలవనరుల శాఖలో సలహాదారుగా కొనసాగుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం కూడా ఆయన్ను సలహాదారుగ నియమించింది. ప్రస్తుతం ఇంజీనీర్ ఇన్ చీఫ్‌గా అదనపు బాధ్యతల్లో ఉన్న నారాయణ రెడ్డి కమిషనర్ ఆఫ్ టెండర్స్, కృష్ణా డెల్టా చీఫ్ ఇంజినీరు పోస్టులు కూడా నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఆ రెండు స్థానాలు కూడా ఖాళీ అయ్యాయి. జలవనరుల శాఖలో సంయుక్త కార్యదర్శి పోస్టులో ఉన్న కె. వెంకటాచార్యులు కమిషనర్ ఆఫ్ టెండర్స్ పోస్టులో అదనపు బాధ్యతల్లో నియమితులయ్యే అవకాశం ఉంది. చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ పోస్టులోనూ అదనపు బాధ్యతలు ఇచ్చారు.

# తిరుమల సమాచారం

## పటిష్టంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

**- అక్టోబర్ 4నుండి12వరకు ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దు - అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్న సాలకట్ట బ్రహ్మోత్సవాలు పటిష్టంగా ఉండాలని, సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆ తొమ్మిదిరోజులు అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. పూర్తిగా సర్వదర్శనం మాత్రమే అమలవుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ, 9న స్వర్ణ రథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం ఉంటుందన్నారు. గరుడసేవరోజు అశేష భక్తులకు అవసరమైన సేవలందిం చేందుకు ఇప్పటినుండే అదనపు సిబ్బంది విధులపై కార్యాచరణ సిద్దంచేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవల వీక్షణకు సౌకర్యాలు పక్కాగా ఉండాలన్నారు.

## శ్రీవారి సేవలో గజల్‌శ్రీనివాస్



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో దేశ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు జానపద సినీ గాయకుడు గజల్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆయన దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండ పంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి సివిఎస్‌ఒగా శ్రీధర్



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం ముఖ్యనిఘాభద్రత అధికారిగా(సివిఎస్ఒ) సుసారపు శ్రీధర్ నియమితులయ్యారు. 2017 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన ప్రస్తుతం బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు. గతంలో ఆయన అమలాపురం డిఎస్పీగా పనిచేశారు. పోలీసుశాఖలో మంచి సమర్థవంతమైన, నిజాయితీ కలిగిన అధికారిగా పేరు ఉంది. ప్రజల సేవనుండి భక్తుల సేవకు వస్తున్న ఆయన ఇక్కడ భిన్నంగా పనిచేయాల్సి ఉంది. శనివారం శ్రీధర్‌ను టిటిడి సివిఎస్‌ఒగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇదివరకు ఇక్కడ సివిఎస్‌ఒగా పనిచేసిన నరసింహాకిశోర్‌ను బదిలీ చేయడంలో ఆ స్థానంలో శ్రీధర్‌ను నియమించింది.

## పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితి

**- రాష్టానికి ప్రత్యేకహోదాకు మించిన అదనపు ప్రయోజనాలు**

**- కేంద్ర పరిశ్రమల సహాయమంత్రి శ్రీనివాసవర్మ**



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత రెండునెలల కాలంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన పరిస్థితి నెలకొందని, పరిశ్రమలు తీసుకువచ్చే దిశగా రాష్ట్రప్రభుత్వం కూడా సిద్దమవుతోందని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్టానికి పెద్దపీట వేశారన్నారు. అమరావతి,పోలవరం విషయంలో, ఇతర ఫెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు జరిగాయన్నారు. విశాఖ ఉక్కువల్ల సంవత్సరానికి 4వేల కోట్ల రూపాయలు నష్టం వస్తోందని, అయినా విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కాకుండా కాపాడుతామన్నారు. విశాఖ ఉక్కును లాభాలబాటలో నడిపించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్టానికి ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ఇచ్చిందని, ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేక హోదాకు మించిన అదనపు ప్రయోజనాలు ఆంధ్రప్రదేశ్‌కు చేకూరుతున్నాయని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తెలిపారు. ఎన్డీయే పాలనలో ఆంధ్రరాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ శనివారం సాయంత్రం తిరుపతి అలిపిరిలో మీడియాప్రతినిధులతో మాట్లాడారు.

## నంద్యాల చాగలమర్రి ఘటన పట్ల సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు.ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలడంతో తల్లపురెడ్డి గురుశేఖర్‌తో పాటు ఆయన భార్య,ఇద్దరు పిల్లలు మృతి చెందారు.గురుశేఖర్ రెండో కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులో నాయనమ్మ నాగమ్మ సమక్షంలో 10వ తరగతి చదువుతోంది. రాత్రికి రాత్రి తల్లిదండ్రులు,తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాధగా మారింది.ప్రసన్నకు తాము అండగా ఉంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.ప్రసన్నకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం,.ఆమె నాయనమ్మకు రూ.రెండు లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు.

# ఉచిత బస్సు పై మహిళలకు త్వరలో శుభవార్త

**- ఐదేళ్లలో విస్తృతంగా ఎలక్ట్రిసిటీ బస్సులు - చిత్తూరులో కొత్త సర్వీసులను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**



చిత్తూరులో నూతన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహాన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహాన్‌లు

**చిత్తూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పబోతున్నదని, ఇందుకు సంబంధించిన కసరత్తు జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. చిత్తూరు ఆర్టీసీ-2 డిపోలో శనివారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, మేయర్ అముదలతో కలిసి 17 ఆర్టీసీ నూతన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యం అయ్యిందని, సిఎంగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన అనంతరం సుమారు 1,400 బస్సులు ఎపిఎస్ ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయన్నారు. అలాగే సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు. గత ఐదేళ్ళుగా నిర్వీర్యమైన ఆర్టీసీని సిఎం నారా చంద్రబాబునాయుడు గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిఎం నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎపిఎస్ఆర్టీసీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుందని, మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని, కుగ్రామాలకు సైతం ఆర్టీసీ బస్సులు వెళ్ళడం జరుగుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎక్కడా చూసినా ఎలక్ట్రిసిటీతో నడిచే బస్సులను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్రనాధ్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు, తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీమలో రైల్వే ట్రాఫిక్ పనులు

**- రైల్వే నిర్వహణకు అంతరాయం**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న రైల్వే ట్రాఫిక్ పనుల కారణంగా రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. డోన్-గుత్తి-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్07 289/90 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నేటి నుంచి ఈ నెల 04 నుంచి 07 వరకు రద్దు చేశారు. అలాగే గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07693/94 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి 07 వరకు హనుమాన్ సర్కిల , గూళ్యపాళెం, వెంకటాంపల్లి, ఇమాంపురం, ఖాదర్‌పేట, కల్లూరుల మీదుగా మళ్లించామన్నారు.

# పెద్దిరెడ్డి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి టిడిపిపై బురద

**- ఆయనవల్ల నష్టపోయిన వారికి న్యాయం - రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**

**చిత్తూరుటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ప్రభుత్వంలో ఐదేళ్ళుగా మంత్రిగా వున్న సమయంలో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై ప్రస్తుతం బురద చల్లుతున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా చిత్తూరు నగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు, కడప, తిరుపతి జిల్లాల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలుగుదేశం క్యాడర్‌ను ఇబ్బందులు పెట్టారని, ఎక్కడ పడితే అక్కడ అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి ఇప్పుడు వాటిని కప్పి పుచ్చుకోవడానికి తెలుగుదేశం పార్టీపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను పుంగనూరు, పీలేరు, మదనపల్లిల్లో పర్యటిస్తుంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ఐదేళ్ళ కాలంలో చేసిన అక్రమాలపై బాధితుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం వల్ల తాము ఆర్థికంగా నష్టపోయామని, భూములు లాక్కున్నారని ఇలాంటి ఫిర్యాదులు ఇస్తున్నారన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎవరికైతే అన్యాయం చేశారో వారికి కచ్చితంగా ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఎవరైతే అవినీతికి పాల్పడ్డారో వారికి తెలుగుదేశం పార్టీ వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తుందన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రాండ్డి పుట్టిన గడ్డపైనే తాను పుట్టానన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు తిరక్కుండానే హత్యలు జరిగాయని ఢిల్లీలో ఎమ్మెల్యేలతో కలిసి ఆ పార్టీ అధ్యక్షుడు విహార యాత్రకు వెళ్ళి వచ్చారన్నారు.

## యూజిసి జాయింట్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎన్‌యు విసి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 02,ప్రభాతవార్త :** న్యూ ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట ్స కమీషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అవిచల్ రాజ్‌కపూర్‌ను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ కులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు మర్యాదపూర ్వకంగా కలిశారు. విజయవాడలో ఓ అకడమిక్ వర్క్ షాప్‌లో పాల్గ ్గనేందుకు వచ్చిన ఆయనతో భేటీ అయ్యారు.ఈ సందర ్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో ఇచ్చిన అనుమతితో కోర్సులు నడుస్తున్నాయని ప్రస్తుతం ఆర్ట్స్ విభాగంలో కోర్సులు మాత్రమే ఉన్నాయని సైన్స్ కోర్సులకు దరఖాస్తులు చేసుకున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.సైన్స్ కోర్సుల ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు విద్యనభ్యసించే అవకాశం ఉంటుందని ఆయనకు తెలియజేశారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని అందుకు నాణ్యమైన బోధన,స్టడీ మెటీరియల్,విద్యార్థి సేవలు ముఖ్యకారణం అని వివరించారు. విశ్వవిద్యాలయ దూరవిద ్య సేవలను విస ్తృతం చేసే క్రమంలో సైన్స్ కోరు ్సలను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.సైన్ ్స కోరు ్సలు వచ్చినట్లయితే విశ్వవిద్యాలయ అభివృద్ధి వేగంగా జరుగుతుందని తద్వారా మెరుగైన విద్యార్థి సేవలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వేదికగా నిలుస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. వీసి వినతిపై యూజిసి జాయింట్ సెక్రటరీ డాక్టర్ రాజ్‌కపూర్ సానుకూలంగా స్పందించారు. దూరవిద్య కేంద్రానికి సైన్స్ కోరు ్సలు వచ్చేందుకు సహకారం అందిస్తానన్నారు.

## మామ తీరుకు నిరసనగా అల్లుళ్ల నిరాహార దీక్ష

**ప్లీజ్ మామ.. మా భార్యలను కాపురానికి పంపండి!**

**ఏలూరు ఆగష్టు 3 ప్రభాతవార్త:**ఎఫ్1,ఎఫ్2 సినిమాలు గుర్తుండేవుంటాయి అత్తామామల తీరుకు అళ్ళుళ్ళకు ఫ్రస్టేషన్ ఎలా వస్తుందో సినిమాల్లో అళ్ళుళ్ళు కష్టాలను చూపిస్తారు. ఏలూరులో కలెక్టర్‌రేట్ ఎదురుగా ఇద్దరు అళ్ళుళ్ళు తమ మామ శాడిజంపై తిరుగుబాటు చేసారు.అన్ని శక్తులు యుక్తులు ఉపయోగించినా మామ ముందు పారలేదు. కూతుళ్ళను కాపురానికి పంపేది లేదని నిర్విద్దంగా తోసి పుచ్చారు. దీంతో అళ్ళుళ్ళు ఉన్నతాధి కారులను పట్టుకుని పిర్యాదు కూడా చేసారు. అక్కడా న్యాయం జరగలేదు.దీంతో అళ్ళుళ్ళు ఒకరు గుజరాత్ నుండి మరొకరు విజయవాడ నుండి వచ్చి మామపై సవాల్ అంటూ ఏలూరు కలెక్టర్‌రేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ స్థితికి రావటానికి

తన మామ శ్రీనివాస రామానుజం అయ్యంగార్ భాద్యులని ఎంత వేడుకున్నా కట్టుకున్నదాన్ని కాపురానికి పంపడంలేదని పిల్లల మనసులో కూడా తమ పట్ల విషభీజాలు నాటుతున్నారని వాపోయారు. ఏలుకుంటాం మొర్రో అంటే కుంటి సాకులు చెబుతూ పుట్టిల్లు మెట్టు దిగనీయడంలేదని వాపోయారు.

# కొండపై నాణ్యతలేని ఫాస్ట్‌ఫుడ్ !

**- మూతలు ఉండని అల్పాహారం**



**తిరుమల,ఆగస్ట్ 3ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్ళు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారు చేస్తూ వడ్డిస్తున్నారు. లక్షమందివరకు రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు తింటున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాం కదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్ళిన వాళ్ళు మళ్ళీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహారపదార్థాలు, తినుబండారాలు తయారుచేయాల్సి న హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు వాటిని గాలికొదిలేశారు. ఏకంగా తిరుమలలో మరుగుదొడ్లు, మూత్రశాలలకు సమీపంలోనే ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు నడుపుకుని రెండు చేతుల్లా వ్యాపారాలు చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గత ఐదేళ్ళలో తిరు మలలో విచ్చలవిడిగా హోట ళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు ఆహార పదా ర్థాలు రుచిగా లేకున్నా, నాణ్యత పాటించకున్నా అడిగే అధికారిగానీ, పట్టించుకున్న పాపాన లేదు. భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చినా కనీసం నామమాత్రం స్పందన కరువైంది. ఇప్పుడు రాష్ట్రంలో టిడిపి కూటమిప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు వీలైనంత వరకు సంతోషకర సేవలందించాలని టిటిడి అధికారులకు ఆదేశించారు. తొలుత నాణ్యతగా ఉన్న ఆహారపదార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలపై తనిఖీలు మొదలుపెట్టారు. కౌస్తుభం విశ్రాంతి గృహం ప్రాంతంలో ఉన్న ఓ హోటల్ నిర్వాహకులు రుచి,శుచి,నాణ్యత పాటించడంలేదనే ఫిర్యాదులతో హోటల్‌ను సీజ్ చేసిన విషయం విదితమే. ఇంకా ఇలాంటి దోరణిలోనే సిఆర్ఓ సమీపంలో అనేక ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో కూడా కనీసం శుభ్రత పాటించడంలేదనేది భక్తుల ఆవేదన. ఇక్కడ మురుగునీరు క్రింద ప్రవహిస్తున్నా, హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ, దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర వాటికి కనీసం మూతలు ఉండవంటే అతిశయోక్తి లేదు.

# సిబిఐ రైల్వే లంచం కేసులో నిందితులకు మధ్యంతర బెయిల్

**- సొంత పూచీకత్తుపై షరతులతో బెయిల్ మంజూరు**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3 ప్రభాతవార్త** రైల్వే గుత్తేదారుల నుంచి అక్రమంగా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారన్న నేరారోపణలపై జులై 05న సిబిఐ అరెస్టు చేసిన కేసుల్లో ఇద్దరు నిందితులకు సొంత పూచిపై, షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ విఆర్‌కె కృపాకర్ మంజూరు చేశారు. క్రిమినల్ రివిజన్ కేసు నెంబర్ 620 ఆఫ్ 2024 కేసుల్లో భాగంగా ఐఏ నెంబర్ 1 ఆఫ్ 2024 కేసు శుక్రవారం విచారణకు వచ్చింది. కేసులో నింధితులైన ఏ-1, ఏ-2లు ఒక్కొక్క రూ.30వేలు రూపాయలను సెల్ఫ్ బాండ్ల (పూచీ)లను కర్నూలులోని సిబిఐ కోర్టులో సమర్పించడంతో పాటు, ప్రతి శనివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సిబిఐ విచారణాధికారి ఎదుట హాజరయ్యేందుకు అందుబాటులో ఉండాలని, అధికారి విషయాలలో, పరిపాలన పరమైన అంశాలలో ఎలాంటి జోక్యం చేసుకోరాదని, ఈతరహా నేరారోపణల కేసుల్లో ఎలాంటి జోక్యం చేసుకోరాదని న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్ తన ఎనిమిది పేజీల మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల్లో నింధితులకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేశారు.

## అపజయాల నుండి విజయాల దిశగా ఇస్రో

**- ఎన్నో పాఠాలు నేర్చుకొని ఇంతదాకా ఎదిగాం: ఛైర్మన్ సోమనాథ్**

**శ్రీహారికోట (తడ), ఆగస్టు 3 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాల్లో ఎన్నో అపజయాలు తట్టుకొని విజయాల వైపు దూసుకెళ్లామనిఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరు నుంచి పలువురు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ప్రత్యక్ష ప్రసారంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒక విద్యార్థి ఇతర దేశాలకన్నా మించి ఇటీవల మనం సాధిస్తున్న విజయాలను కొనియాడుతూ ఇందుకు మీరు ఎలా స్పందిస్తారని ప్రశ్నించారు. దీనికి ఛైర్మన్ తన సమాధానంలో కొన్ని ప్రపంచ దేశాలతో పాటు ఇస్రో కూడా అపజయాలకు కొత్తేమీ కాదన్నారు. ఎన్నో పరీక్షలను తట్టుకొని తాము విజయవంతంగా రాకెట్లను ఎగరవేయగలుగుతున్నామన్నారు. భవిష్యత్‌లో గగన్‌యాన్‌తో పాటు ఇతర ప్రయోగాలు విజయవంతంగా జరిపి మరోసారి అందరి ప్రశంసలు పొందుతామని ఛైర్మన్ అన్నారు.

# ప్రాణాలకు తెగించి.. ఓ కుటుంబాన్ని రక్షించి..



## బురదలో కూరుకుపోయినవారిని వెలికి తీసిన సహాయక బృందాలు

### వయనాడ్‌లో ఇంకా హృదయ విదారక దృశ్యాలే..

**వయనాడ్, ఆగస్టు 3:** కేరళలోని వయనాడ్‌లో కొండచరిలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. కొండ చరియలు విరిగిపడడంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమ య్యాయి. వందలమంది బురదమట్టిలో కూరుకు పోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైని కులు నేటికీ సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృ త్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసా గిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరి జన కుటుంబం చిక్కుకుని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దే శంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకుని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్ది రోజులుగా ఆహారం తీసుకోక పోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయిఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమవద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారినికోరగా ఆ కుటుంబం నిరాకరిం చిందని, సురక్షిత ప్రాంతానికి తరలి స్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు.

పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకుని తాళ్ల సహాయంతో గిరిజన కుటంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్త మాల యాంటీ పోచింగ్ కార్యాలయానికి తరలిం చినట్లుగా పేర్కొన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలా మందిని సురక్షితప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియలో వైరల్‌గా మారడంతో కేరళ సిఎం పినరయి విజయన్ స్పందించారు.వయనాడ్‌లో నెలకొన్నభీభత్సంలో అటవీఅధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమి స్తున్నాయని రెస్క్యూ బృందం 8 గంటలు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది.



## ఊరంతా కొట్టుకుపోయి ఒక్క ఇల్లే మిగిలింది!

**సిమ్లా, ఆగస్టు 3 :** రాత్రి నిద్ర ఉన్నవారు లేచి చూసేసరికి ఇంటి చుట్టంతా నీరుచూసి వణికిపో యారు. తమ ఇల్లుమాత్రమే మిగిలి ఉండటంతో భయంతో గుడి దగ్గరకు పారిపోయారు. హిమా చల్ ప్రదేశ్‌లో కుంభవృష్టి కారణంగా మెరుపు వరదలు పోటేత్తడంతో.. శిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలో సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో తమ ఇల్లు తప్ప అంతా ధ్వంసమైందని ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితా దేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరుకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తన భయానక అనుభాన్ని పంచుకున్నారు. 'విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకు వచ్చాం తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకుపోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్లముందే అంతా కొట్టుకుపోయంది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదు. అని తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షిరామ్ ఈ విలయం తీరని నష్టాన్ని మిగి ల్చింది. ఆమె 14 మంది కుటుంబ సభ్యులను కోల్పోయింది. నెనప్పుడు రాం పూర్‌లో ఉండ టంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేద్ను అని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటా రేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడు న్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపడుతు న్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సి ఉంది.

## ఢిల్లీలో యుపిఎస్సీ అభ్యర్థిని ఆత్మహత్య

### చాలా విసిగిపోయానంటూ నోట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్ నగర్‌లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటన మరవకముందే అదే ప్రాంతంలో సివిల్ సర్వీసెస్ అభ్యర్థిని తాజాగా ఆత్మహత్య చేసు కుంది. మహారాష్ట్రకు చెందిన అంజలి అనే విద్యార్థిని గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ.. సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సన్నద్ధమవు తోంది. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు బలవన్మం ణానికి ముందు ఓ నోట్ కూడా రాసి పెట్టింది. 'మమ్మీ, పాపా.. నన్ను క్షమించండి. నిజంగా నేను చాలా విసిగిపోయాను. ఇక్కడ కేవలం సమస్యలు మాత్రమే ఉన్నాయి. డిప్రెషన్ నుంచి బయటపడేందుకు సాధ్యమైనంత వరకూ ప్రయత్నించాను. కానీ, నావల్ల కాలేదు' అని సూసైడ్ నోట్ రాసి పెట్టి బలవ న్మరణానికి పాల్పడింది.

ఈ ఘటనపై అంజలి స్నేహితురాలు శ్వేత మాట్లాడుతూ.. 'అంజలి యుపిఎస్సీ ఎగ్జామ్‌ను మూడుసార్లు ప్రయత్నించారు. కానీ పరీక్షల్లో ఫలితం రాలేదు. దీంతో తీవ్రమైన ఒత్తిడికి లోనైంది. దానికి తోడు కొన్ని నెలలుగా పిజిల్లో అద్దె కూడా పెరుగుతుండటంతో ఆర్థిక పరిస్థి తులు తనని చుట్టుముట్టాయి' అని తెలిపింది. మరోవైపు ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద సంఘటనకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆహారభద్రతకు భారత్ విశేష కృషి



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రపంచ ఆహారభద్రతకు భారత్ విశేష కృషిచేస్తోందని మన దేశంలో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం ఢిల్లీలోని అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానంపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. 75 దేశాలప్రతిని ధులు, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్కరణల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలో పేతంచేస్తున్నట్లు ప్రధాని అన్నారు. ఆర్థిక విధా నానికి వ్యవసాయమే కేంద్రం అని చిరుధా న్యాలు, పాలు, పప్పులు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లోసుస్థిర వ్యవసా యంపై పెద్ద ఎత్తున దృష్టిసారించామని ప్రధాని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వం కొత్త వాతావరణాన్ని తట్టుకోగల వెయ్యి 900 రకాల పంటలను అందించిందని చెప్పారు. భారత దేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తోందని ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధికింద ఒక్క క్లిక్‌తో పదికోట్లమంది రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీచేస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచిందన్నారు. రసాయన రహిత సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పెట్రోల్ 20శాతం ఇథనాల్‌ను కలిపి వినియోగించాలనే లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. భారత్ గత పదేళ్లలో వాతావరణపరిస్థితులు తట్టుకునే 1900 కొత్త వంగడాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించారని ఆయన కొని యాడారు.

ఏడో తేదీవరకూ జరిగే ఈ సదస్సులో సుస్థిర వ్యవసాయం, ఆహార వ్యవస్థలదిశగా పరిమాణం అనే థీమ్‌తో ఈ ఏడాది సదస్సు నిర్వహిస్తు న్నారు. భారత్‌లో ఈసదస్సు 65 ఏళ్ల తర్వాత నిర్వహించడం గమనార్హం. వ్యవసాయ రంగానికి సంబంధించి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన వాటిని ప్రదర్శించనున్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశో ధనా సంస్థలమధ్య భాగస్వామ్యాన్ని బలపరచ డమే దీనిముఖ్యోద్దేశ్యమని అన్నారు.

## మణిపూర్ తెగల హింసను సత్వరమే పరిష్కరించండి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మిజోరమ్ సిఎం భేటీ



**ఐజ్వాల్, ఆగస్టు 3:** మణిపూర్‌లో ఎగిసి పడుతున్న తెగల వివాదానికి వెంటనే పరిష్కారం చూపిం చాలని మిజోరమ్ ముఖ్యమంత్రి లాల్దు హోమా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తిచేసారు. కుకిజో తెగకు చెందిన గిరిజననాయకులతో జరిగిన చర్చల్లో పాల్గొన్న మీజోరమ్ సిఎం పొరుగు రాష్ట్రంలో నెలకొన్న ఈ వివాదం ఇతర రాష్ట్రా లకు సైతం వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చ రించారు. ఇందుకు సంబంధించి హోంశాఖ అధికారులు, స్వదేశీ తెగలకు సంబంధించిన గిరిజన నాయకుల ఫోరమ్‌తో చర్చలు ఏర్పాటుచేయాలని, మణిపూర్‌లోని అన్ని గిరిజన తెగలకు ప్రాతినిథ్యం వహిస్తున్న సంఘాలను పిలవాలని ఆయన కోరారు. తనను సమావేశానికి రావాలని మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ కోరారని అలాగే ఇంపాల్‌ను కూడా సందర్శించాలనికోరారని ఆయన చెప్పారు. త్వరలోనే ఆయన కోసం తాను మణిపూర్‌లో పర్యటిస్తానని చెప్పారు. నీతి ఆయోగ్‌సమావేశం సందర్భంగా గతవారంలోనే ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వివిధ అంశాలకు సంబంధించి చర్చలు జరిపారని, ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాల సీఎంలు లాల్దుహోమా, నాగాలాండ్ సిఎం నైఫ్యూరియోలతో కూడా చర్చలుజరిపారని మణిపూర్ సిఎంఒ ప్రకటన విడుదలచేసింది. మిజోరమ్‌లో తలదాచుకుంటున్న మణిపూర్ వాసులకోసంకేంద్రహోంశాఖ పదికోట్లుమంజూరు చేయడంపై మణిపూర్‌సిఎం ధన్యవాదాలు తెలి పారు. 35,120 మంది శరణార్తులు మైన్మార్ నుంచి వచ్చినవారు మిజోరమ్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరో రెండువేలమంది బంగ్లా దేశీ గిరిజనులు కూడా మిజోరమ్‌లోనే ఉంటు న్నారు.ప్రస్తుతం అంతర్గతంగాజరిగిన ఘర్షణల్లో నిరాశ్రయులైన 4215 మంది మణిపూర్‌లో షెల్టర్‌లలో ఉన్నారు.

## కమలాహారిస్‌తో డిబేట్‌కు ఓకే..

### డేట్ ఫిక్స్ చేసిన ట్రంప్!



**వాషింగ్టన్, ఆగస్టు 3 :** కమలాహారిస్‌తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. వచ్చే నెలలో వీరిద్దరి మధ్య డిబేట్ జరగనుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీక రించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ వీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. 'సెప్టెంబర్ 4న ఫాక్స్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారస్‌తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఎబిసి ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది.

ఫ్యాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగు తుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటార్ను అని ట్రంప్ వెల్ల డించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీ షన్స్‌కు హారిస్ అంగీకరించారా, లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించ లేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలాహారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు.

తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబేట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజా అధ్యక్షుడు పేర్కొ న్నారు. కమలాహారిస్, ట్రంప్ మధ్య ముఖా ముఖీ చర్చ జరిగితే.. అదే ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది. జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే.ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది. దీంతో అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగి కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు పంజాబ్ సిఎంకు అనుమతి నిరాకరణ



**చండీగఢ్, ఆగస్టు 3:** పారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటుతున్న భారత హాకీ జట్టుకు దగ్గరుండి మద్దతు తెలపాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ భావించారు. ఇందుకోసం పారిస్ పర్యటనకు అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది. భద్రతా కారణాల రీత్యా పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వలేమని చెప్పినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దౌత్య పాస్‌పోర్టు కలిగిన భగవంత్ మాన్ నేటి నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు పారిస్ పర్యటన చేపట్టేందుకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. ఈ క్రమంలోనే సిఎం కార్యాలయం కేంద్ర విదేశాంగ శాఖను అనుమతులు కోరింది. సీనియర్ రాజకీయ నాయకుల విదేశీ పర్యటనలకు విదేశాంగ శాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్ తప్పనిసరి. అయితే సిఎం మాన్‌కు జడ్‌ప్లస్ భద్రత ఉండటంతో ఇంత తక్కువ సమయంలో ఆయనకు పారిస్‌లో ఆ స్థాయి భద్రత కల్పించడం సాధ్యం కాదని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఒలింపిక్స్‌లో జోరుమీదున్న భారత హాకీ జట్టు మరోసారి అదరగొట్టింది. 52 ఏళ్ల తర్వాత ఒలింపిక్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ సందర్భంగా సిఎం భగవంత్ మాన్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆగస్టు 4న మన జట్టు క్వార్టర్స్ మ్యాచ్ జరగనుంది. ఇదిలా ఉండగా క్రీడాకారులకు పంజాబ్ ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం దక్కడం లేదంటూ షూటర్ అర్జున్ బబుతా నిన్న సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.



## సరిహద్దుడ్రగ్స్ సిండికేట్‌పై ఫోకస్

### ఐదుగురు పోలీసులు, ఒక టీచర్ డిస్మిస్

**శ్రీనగర్,ఆగస్టు 3:**డ్రగ్స్, ఉగ్రవాద కార్యకలాపాల్లో ప్రమేయం ఉందన్న అభియోగాలపై జమ్ము కాశ్మీర్‌లో ఐదుగురు పోలీసులు, ఒక ఉపాధ్యా యుడిని విధులనుంచి డిస్మిస్‌చేసారు. ఉగ్రవా దులకు నిధుల సాయం చేస్తున్నట్లు వస్తున్న నిఘా సంస్థల సమాచారంపై జమ్ముకాశ్మీర్ యంత్రాంగం ఫోకస్‌పెంచింది. వేర్పాటు వాదుల వాతావరణాన్ని ఈప్రాంతంనుంచి తరిమేసే లక్ష్యంతోనే విస్తృత స్థాయిలో తనిఖీలుచేస్తోంది. డిస్మిస్ అయిన పోలీసుల్లో అధికశాతం సరిహద్దుప్రాంతాలకు చెందినవారేనని వీరంతా కూడా డ్రగ్స్ స్మగ్లింగ్ కార్యకలాపాల్లో సహకరిం చారన్న అభియోగాలున్నాయి. అలాగే అంతర్జాతీయ సరిహద్దుప్రాంతంలోని నార్కో టిక్స్ సిండికేట్లతో సంబంధాలున్నాయని చెపుతున్నారు. ఫరూక్ అహ్మద్‌షేక్, ఖలీద్ హుస్సేన్‌షా, రెహమత్‌షా, ఇర్ఫాన్ అహ్మద్ చాకో, సైఫుల్దీన్‌లు కాగా స్కూలు టీచర్ నజిమ్ ఉద్దీన్ ను కూడా ఈకేసుల్లోప్రమేయం ఉందని తేల్చారు. దీనితో అధికారులు వెంటనే వీరిని విధులనుంచి శాశ్వతంగా డిస్మిస్‌చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసారు.ఇటీవలి కాలంలో అనేక మంది పోలీసులు, ఆర్మీ, పారామిలటిటరీ సిబ్బందిని ఈ డ్రగ్స్ స్మగ్లింగ్‌కు సంబంధించి జమ్ముకాశ్మీర్‌లో అరెస్టులుచేసారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉన్న డ్రగ్స్ సిండికేట్ ఇపుడు భద్రతా సిబ్బందిని సవాల్‌చేస్తోంది. వీరి సాయంతోనే ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సాయం వంటివి జరుగుతున్నట్లు నిఘా సంస్థలు నివేదికలిచ్చాయి. ఎన్ఐఎ ఒక బిఎస్ఎఫ్ అధికారిని అరెస్టు చేసింది. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలో పనిచేస్తున్న ఈ అధికారి సరిహద్దుడ్రగ్ సిండికేట్‌ను నిర్వహించారన్నది అభియోగం.

## జమ్ముకాశ్మీర్ ఎన్నికల నిర్వహణకు సిఇసి కసరత్తు



**శ్రీనగర్, ఆగస్టు 3:**జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించేందుకుగాను వచ్చేవారం కేంద్ర ఎన్నికల సంఘం అక్కడ పర్యటిస్తోంది. సుప్రీంకోర్టు నిర్దేశించిన సెప్టెంబరు 30వ తేదీ గడువులోపు ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తులు ముమ్మరం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ జమ్ముకాశ్మీర్‌లోనిఅధికార యంత్రాం గంతో సమావేశం నిర్వహిస్తారు. అలాగే అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శ్రీనగర్, జమ్ము కేంద్రాలుగా సమావేశం అవుతారు. ఈనెల 8నుంచి పదవ తేదీవరకూ అక్కడే ఉండి మొత్తం ఏర్పాట్లను సమీక్షిస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలను బహుశా ఆగస్టు 15 తర్వాత ప్రకటించవచ్చని, సెప్టెంబరు 30వ తేదీ గడువు లోపు నిర్వహించాల్సి ఉన్నందున స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత తేదీలుకూడా ప్రకటించవచ్చని రాజకీయ పార్టీలు ఆదిశగా సమాయత్తం అవుతున్నాయి.

370వ అధికరణంపై తీర్పు చెపుతూ సుప్రీం కోర్టు ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఖచ్చితంగా ఎన్నికలు నిర్వహించాలని, సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. అలాగే సాధ్యమైనంత సత్వరమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మూడేళ్లకుపైబడి పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు అందరినీ బద లీలుచేయాలని సిఇసినుంచి ఆదేశాలు అందాయి. అదేవిధమైన మార్గదర్శకాలు హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌రాష్ట్రాల ప్రధాన కార్య దర్శులకు కూడా జారీచేసింది. గడచిన ఆరేళ్లుగా జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు లేని ప్రభుత్వం నడుస్తోంది. 2014 డిసెంబరులో మాత్రమే అసెంబ్లీ ఎన్నికలు చివరిసారిగా జరిగాయి. వచ్చేవారానికి జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడి ఐదేళ్లు పూర్తిచేసుకుంటుంది. 2019 ఆగస్టు ఐదో తేదీ కేంద్రపాలిత ప్రాంతంగా ఆవిర్భవించింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించిన కేంద్రం అసెంబ్లీతో కూడిన యుటిగా జమ్ముకాశ్మీర్, లడక్‌నుప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతంగాను ప్రకటించింది.

ఇటీవలే జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి కూడా సవరణలు తెచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు విస్తృత అధికారాలను కల్పించింది. ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంత నమూనాతోనే ఇక్కడ కూడా అవే అధి కారాలు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటాయని కేంద్రం వెల్లడించింది. ఎన్నికైన ప్రభుత్వానికి కేవలం పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయి. విస్తృత అదికారాలన్నీ లెఫ్టి నెంట్ గవర్నర్‌కే ఉంటాయి. ఈతీరు అప్రజాస్వా మికమని రాజకీయ పార్టీలు తీవ్ర నిరసన వ్యక్తంచేసినా అధికారాల సవరణ జరిగింది. ఎల్జీకి విస్తృత అధికారాలు ఇవ్వడం ఎన్నికైన ప్రభుత్వాన్ని రబ్బరుస్టాంప్‌గా మార్చడానికేనని ఆరోపించాయి. గత జూన్‌లో శ్రీనగర్ పర్య టనలో ప్రధానిమోడీ కూడా జమ్ముకాశ్మీర్‌కు సత్వరమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన అంశం తెలిసిందే.

## వయనాడ్ బాధితులకు 100 ఇళ్లు కట్టిస్తా : కర్ణాటక సిఎం

**బెంగళూరు, ఆగస్టు 3 :** కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్నహస్తం అందించింది. కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. కేరళరాష్ట్రం వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 358 మంది ప్రాణాలు కోల్పో యారు. ఇప్పటికే పలువురు సినీ తారలు, రాజకీయ నేతలు కేరళ సీంఎం డిజాస్టర్ రిలీఫ్ పండ్‌కు విరాళాలు అందించిన విషయం తెలి సిందే.ఈ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్న హస్తం అందించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌వేదికగా వెల్లడించారు. మరోవైపు సీఎండీ ఆర్ఎఫ్‌కు ఇప్పటి వరకు సినీతారలు విరాళాలు అందించిన విషయం తెలిసిందే. నయనతార-విఘ్నేష్ దంప తులు రూ.20లక్షలు, విక్రమ్.రూ.20 లక్షలు, హీరో సూర్యఫ్యామిలి జ్యోతిక, హీరో కార్తితో కలిసి సంయుక్తంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు 50 లక్షలు అందించారు. అదే విధంగా మలయాళ నటుడు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కాన్ సల్మాన్ కలిసి 35 లక్షలు, మోహన్‌లాల్ 25 లక్షలు, షహాజ్ ఫాజిల్ రూ.25 లక్షలు, రష్మిక రూ.10 లక్షలు విరాళంగా అందించారు.

## సోమాలియాలో ఆత్మాహుతి దాడి.. 32 మంది మృతి!

**మొగదీషు, ఆగస్టు 3 :** బీచ్ హోటల్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడిన ఘటన సోమాలియాలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. సోమాలియా ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు. వారాంతంలో ఉల్లాసంగా గడిపేందుకు వచ్చిన పౌరులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు, బాంబు పేలుళ్లకు తెగ బడ్డారు. రాజధాని మొగదీషులోని ఓ బీచ్ హోటల్‌లో ఉగ్రవాదులు సృష్టించిన బీభత్సంలో 32 మంది మృతి చెందారు. మరో 63 మంది గాయపడ్డారు. మొగదీషులోని లిడో బీచ్ హోటల్‌లోకి ఉగ్రవాదులు చొరబడ్డారు. తొలుత కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఉగ్రవాదుల్లో ఒకడు తనను తాను పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దీంతో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు బీచ్‌లో మృతదేహాలు చెల్లాచెదరుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మృతుల్లో సైనికుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సమాచారమందుకున్న భద్రతా సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. మరో దుండగుడిని పట్టు కున్నారు.

క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని,మృతుల సంఖ్య మరింత పెరిగే అవ కాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ దాడికి పాల్పడింది తామేనని ఆల్‌ఖైదాతో సంబంధాలున్న ఆల్ షబాబ్ ఉగ్ర సంస్థ ప్రకటించుకుంది. సోమాలియాలో ఇటీవల కాలంలో జరిగిన ఉగ్రదాడుల్లో ఇదే అతి పెద్దదని పోలీసులు వెల్లడించారు.

## కోల్‌కతాను ముంచెత్తిన వర్షం

### ఎయిర్‌పోర్ట్ రన్‌వేపైకి చేరిన వర్షపు నీరు

**కోల్‌కత్తా, ఆగస్టు 3 :** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాను భారీ వర్షం ముంచెంత్తింది. ఈ భారీ వర్షానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానం సైతం నీటమునిగింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. ఈ ప్రాంతంలో ఇళ్లలోకు నీరు చేరి, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎయిర్ పోర్టు రన్‌వేపైకి భారీ వర్షపు నీరు చేరింది. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. కాగా, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే భారీ వర్షాలకు కేరళరాష్ట్రం అతులా కుతులం అయింది. వయనాడ్‌లో కొండచరి యుల విరిగిపడి 360 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇక హిల్‌స్టేట్స్ హిమాలచ్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ మెరుపు వరదలు సంభవించాయి. దీంతో పలుచోట్ల గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయాయి. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనూ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

## అద్భుత విజయాన్ని సాధించిన అగ్రికల్చర్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సెమినార్

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

అగ్రికల్చర్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌పై జిఎంఆర్ స్మార్ట్ సెమినార్ హాల్ ఆంధ్రాయూనివర్శిటి పూర్వ విద్యార్థుల సంఘం, అహబ్,కలాం డ్రీమ్ ల్యాబ్స్‌లో నిర్వహించిన సెమినార్ 80 మందికి పైగా హాజరై అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌లో విశిష్ట వక్తలు ఎ.మోహనరావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ఎపిసిఎన్ఎఫ్, విశాఖప్నం, బి.విజయప్రసాద్, వ్యవసాయ సహాయ సంచాలకులు, భీమిలి (ఆర్) నుండి జ్ఞానవంతమైన ప్రదర్శనలు ఇచ్చారు. వక్తలు వ్యవసాయ స్టార్టప్ లు, సహజ వ్యవసాయం రంగంపై విలువైన అంతర్దృష్టులను అందించారు, ప్రస్తుత సవాళ్ళపై వెలుగులు నిం పారు. కొత్త పద్ధతులకు మార్గదర్శకత్వం వహించారు. వారి సహకారాన్ని ప్రేక్షకులు ఎంతో మెచ్చుకున్నారు. ఎఎఎ చైర్మన్, డా.ఇ.శంకరరావు, తనస్వంత వ్యవసాయ అనుభవాలను చర్చిస్తూ, సంభాషణను మరింత సుసంపన్నం చేస్తూ ఈవెంట్‌కు వ్యక్తిగత స్పర్శను జోడించారు. సేషన్ సజీవ పరస్పర చర్యలతో గుర్తించ బడిం ది. హాజరైనవారు వివిధ వ్యవసాయ పద్ధతుల గురించి చర్చలు, ముఖ్యమైన వ్యవసాయ సమస్యల ను పరిష్క రించారు. ఈ కార్యక్రమం విజ్ఞాన సంపదను అందించడమే కాకుండా రైతులు, పరిశోధరకులు, వ్యవ సాయ ఔత్సాహికులకు విలువైన నెట్‌వర్కింగ్ అవకాశంగా ఉపయోగ పడింది. ఈ సెమినార్ సమయంలో ఆలోచన లు, అనుభవాలమార్పిడి నిజంగా సుసంపన్నమైనది, ఇదిపాల్గొన్న వారందరికి ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

## రొయ్యల పరిశ్రమలో తృటిలో తప్పిన ప్రమాదం

**నక్కపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

క్లోరిన్ హఠాత్తుగా టేబుల్ మీద నుంచి క్రిందన పడిన సంఘటనతో రొయ్యల పరిశ్రమలో పనిచేస్తున్న మహిళలు స్వల్పస్వస్థత గురయ్యారు. అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం ధర్మవరం కోస్టల్ గోల్డ్ రొయ్యల కంపెనీలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది కోస్టల్ గోల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ రొయ్యల పరిశ్రమలోని ఒక బ్లాకులో క్లోరిన్ ఐదు లీటర్లతో ఉన్న టిన్ ఒకసారిగా కింద్రపడడంతో నీకై బ్లాకంతా వాయువు వెద జల్లడంతో ఆ వాసనకు బ్లాకంతా వాయువు వెదజల్లడంతో ఆ వాసనకు బ్లాకులోపనిచేస్తున్న మహిళా కార్మికులు స్వల్ప అస్వస్థతకు స్పందించి ట్యాంకు లీకేజి నివారించడంతో పెద్ద ప్రమాదం తప్పింది స్పందించిన ఇంచార్జి బాధితులను తమ బస్సులో అడ్డురోడ్డులో ప్రయివేటు అసుపత్రికి తరలించి ఊపిరి పీల్చుకున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో యలమంచిలిలో ఓ ప్రయివేటు అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది ఇంచార్జి కొంతమందికి ప్రమాదం లేదని నిర్ధారణ కావడంతో ఎవరికి వారే వెంటనే విధుల్లోకి వెళ్లిపోయారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్ఐ విభీషణరావు, చేరుకొని సందర్శించి బాధితులతో మాట్లాడారు. విలేకరులకు ఫ్యాక్టరీ మేనేజర్ హరి అందరూ బానే ఉన్నారని సకాలంలో స్పందించడం వల్ల ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. హోంమంత్రి అనితమ్మ విషయం తెలుసుకోమని మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం రాష్ట్ర యువజన నాయకుడు గుర్రం రామకృష్ణుడు పంపించారు. బాధితులను పరామర్శించి వారు మాట్లాడగా ప్రస్తుతంబానే ఉందని చెప్పడంతో మంత్రికి సమాచారం అందజేశారు.

## సింహాచలం బిఆర్‌టిఎస్ బాధితులకు పూర్తి న్యాయం చేస్తాం

**విశాఖపట్నం/సింహాచలం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణలో ఇళ్లు, ఇళ్ళ స్థలాలు కోల్పోయిన భాధితులకు పూర్తిన్యాయం చేస్తామని మున్సిపల్ మంత్రి పి.నారాయణ హామి ఇచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు సమక్షంలో 98 వార్డు సభ్యుడు పివి నరసింహం శనివారం ఎంవిపి కాలనీలోని గంటానివాసంలో ఆయనను కలిశారు. జివిఎంసి జారీ చేసిన టిడిఆర్‌లను అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని, అత్యధిక మార్కెట్ ధరను భాధితులందరికి వర్తింపచేయాలని విజ్ఞప్తి చేసారు. బిఆర్‌టిఎస్ మొదటి స్ట్రెచ్‌లో బాధితులకు 2018లో అప్పటి మంత్రిగా ఉన్న గంటాశ్రీనివాసరావు టిడిఆర్ సహ పూర్తిస్థాయి నష్టపరిహారాన్ని ఇప్పించారని, అధే విధంగా ఇప్పుడు రెండో స్ట్రెచ్‌లో భాధితులకు కూడా న్యాయం చేయాలని కోరారు. భాధితులకు ఇచ్చే మార్కెట్ రేటులో రూ.10 వేల నుంచి రూ.35 వేల వరకు ఉన్న వ్యత్యాసాన్ని సవరించి అందరికీ రూ.35 వేల రేటు ప్రకారమే టిడిఆర్‌లు ఇవ్వాలని విన్నవించారు. సింహాచలం బిఆర్‌టిఎస్ స్ట్రెచ్‌ను స్థానికుల అభీష్టం మేరకు రెండు వరుసలుగా ఉంచాలని నివేదించారు. భాధితుల న్యాయమైన కోర్కెల గురించి ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన దృష్టికి తీసుకువచ్చారని నారాయణ తెలిపారు.

## భీమిలి అభివృద్ధిపై మంత్రి నారాయణతో చర్చించిన గంటా

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మున్సిపల్ మంత్రి పి.నారాయణతో ఎంవిపి కాలనీలోని తన నివాసంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం భేటీ ఆయ్యారు. భీమిలి నియోజకవర్గంలో వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ కోసం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. విశాఖలో ఎంవిపి కాలనీ మాదిరిగా భీమిలి భోగాపురం మధ్య ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలతో అన్ని వర్గా లకు అందుబాటులో ఉండేలా హౌసింగ్ టౌన్ షిప్ అభివృద్ధి చేయాలన్నారు. బీచ్ రోడ్డు నుంచి జాతీయ రహ దారి వరకు కనెక్టింగ్ రోడ్లు భీమిలి ప్రధాన రహదారుల విస్తరణ మధురవాడ, పీఎం పాలెం కొమ్మాది జంక్షన్ల వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం భీమిలి, తగరపువలసల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం భీమిలి చిల్లపేట చెరువు అభివృద్ధి తదితర అంశాలను చర్చించారు. భవిష్యత అవసరాల దృష్ట్యా కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ అబివృద్ధి చేయాలని చెప్పారు. సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్లు బాధితులందరికి స్ట్రూటీని కమిటీ మినిట్స్‌లో పేర్కొన్నట్లు అధిక మార్కెట్ రేటు ధృవీకరిస్తూ టీడీఆర్‌లను మంజూరు చేయాలన్నారు. భీమిలి మేనిఫెస్టోలో పేర్కొన్న అభివృద్ధి అంశాలు పట్ల మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు.

## అభిచర్ల గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

**కూనవరం, ఆగస్టు 3, (ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కూనవరం మండలం అభిచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరిబాబులు విధుల పట్ల బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు రంపచోడ వరం డివిజినల్ పంచాయతీ అధికారి జిఎల్‌విఎన్ రాఘవన్ తెలిపారు. శనివారం రోజున ఆయన పర్యటించారు. గ్రామ పంచా యతీ పరిధిలో ప్రతీరోజూ నిర్వహించాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు గాని, శుక్రవారం నిర్వహిం చాల్సిన ఫ్రీడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహించక పోవడం వలన వీరిని బాధ్యతా రాహిత్యంగా పరిగణలోకి తీసుకుని వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు అందిన 24గంటలలోపు సంజా యిషీ ఇవ్వాలని కూడా పేర్కొన్నారు. వారం రోజుల పాటు మంచినీటి ట్యాంకులు శుభ్రపరిచి క్లోరినేషన్ చేయా లని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన పర్చాలని, రిపేరులో ఉన్న మోటార్లు బాగు చేయించాలని, మంచినీటి కొళాయిల వద్ద, బావుల వద్ద మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు.

## బొత్సకు వెన్నుపోటు గండం?

**7వపేజీ తరువాయి..**

సమాచారం. జివిఎంసి పరిధిలో ప్రజాప్రతినిధులు తిప్పల నాగిరెడ్డి, కోలాగురువులలో ఎవరో ఒకరికి ఇస్తే బాగుండుననే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. అలాగే అనకాపల్లి, అల్లూరి జిల్లాలో మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అయితే బాగుండుననే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఒక ఎమ్మెల్సీ శ్రీకాకుళం, మరో ఎమ్మెల్సీ విజయనగరం అయితే తమ సమస్యలు ఎలా చెప్పుకోవాలలని మధన పడుతున్నారు. జరిగిన ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే కూడా తమ పార్టీ నుంచి లేకుండా పోయారని, ఈ సమయంలో ఎమ్మెల్సీ అయినా అందుబాటులో లేకుండా పోయారనీ, ఈ సమయంలో ఎమ్మెల్సీ అయినా అందుబాటులో లేకుండా జగన్ నిర్ణయం తీసుకున్నారని కేడర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎమ్మెల్సీ స్థానం దక్కకపోవడంతో ఆశావహులు సైలెంట్ అయిపోయారు. తమ ప్రాంతాల్లో తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో కూటమి నాయకులు టచ్‌లోకి వస్తున్నారని తెలిసినా వీరు మిన్నకుండిపోతున్నట్టు సమాచారం. ఈనేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్సాకు వెన్నుపోటు గండం పొంచి ఉందని, ఇదంతా తమ స్వయంకృతాపరాధమేనని వైసిపి నాయకులు అంటున్నారు. పార్టీలో సీనియర్ నాయకునిగా, విశేష రాజకీయ అనుభవంతో చక్రం తిప్పి ఎమ్మెల్సీ సాధించుకున బొత్సకు తప్పకుండా మద్దతు తెలుపుతామంటూ కొందరు వైసిపి ప్రజా ప్రతినిధులు నర్మగర్భంగా నవ్వుతూ చెప్పడం చూస్తుంటే చాపకింద నీరులా సమీకరణలు శరవేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. కాగా వైసిపి ఎమ్మెల్సీ బొత్సాకు మాత్రం ఆశావహులతోపాటు పార్టీ ముఖ్య నాయకులంతా అభినందనలు తెలుపుతూ అఖండ మెజార్టీతో గెలుస్తామని చెబుతుండడం కొసమెరుపు.

## హెర్నియా వ్యాధిపై రెండు రోజుల సదస్సు


**జగదాంబ,ఆగస్టు 3,ప్రభాతవార్త**




విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్స్‌లో ఈనెల 3,4 తేదీల్లో హెర్నియా వ్యాధి నుద్దేశించి రెండు రోజుల సదస్సు కొనసాగుతుంది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ ఎసిపి (దిశా) సిహెచ్.వివేకానంద జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారం భించారు. వివిద రాష్ట్రాల నుండి సుమారు 300 మంది సర్జన్లు ఈ సదస్సులో పాల్గొన్నారు. హెచ్ఒడి, ఛీఫ్ కన్సల్టెంట్ జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కె.తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కాన్ఫరెన్స్, ఓపెన్ ఆపరేషన్స్ పాత ట్రెడిషన్‌ని పక్కనపెట్టి లేటెస్ట్ రోబోటిక్ టెక్నాలజీతో చేసే విధానం ఇప్పుడు వస్తున్న యంగ్ సర్జన్స్‌కు ఉపయోగపడుతుంది. హెర్నియా లైవ్ ఆపరేటివ్ నిర్వహించి ప్రస్తుత కొత్త శస్త్రచికిత్స విధానాలను తెలియచేసారు. హెర్నియా సమస్యకు సర్జరీ చక్కని మార్గం అని హశ్రీర్నియా సమస్యను గుర్తించకుండా అజాగ్రత్త చేస్తే అది రపాణానికి సమస్యగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పద్మజ (రీజినల్ డైరెక్టర్ మెడికవర్ హాస్పిటల్స ఎపి), డా.బిబిదాస్ (డైఉరెక్టర్ ఆఫ్ సర్జికల్ గాస్ట్రో ఎంటరాలజిస్ట్), డా.జెసి నాయుడు (ఐఎంఎ ప్రెసిడెంట్) డా.శివశంకర్ అపాసీ ప్రెసిడెంట్, డా.పిఎష్‌శ్రీనివాసరావు, డా.ఎంవిఎస్ఎస్‌భాపారావు ఐఎంఎ విశాఖపట్నం, డాక్టర్ దీపక్‌సుబ్రమణ్యం ఎడబ్ల్యుఆర్ సెక్రటరీ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**మధురవాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త**




వీ డెంటల్ వి హెల్త్ డైరెక్టర్ రమేష్ సాక్షి విశాఖ్‌లో జరిపిన ఉచిత వైద్య శిబిరంలో సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు ఉషారాణి అన్నపూర్ణరావు, శ్రీనివాస్‌నాయక్ వచ్చిన సభ్యులకు వారి కుటుంబాలకు బయట ప్రజలకు బిపి షుగర్ ఈసీజీ దంత కంటి, వైద్య సేవలు అందించారు. డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వివిధ జ్వరాలైన టైఫాయిడ్, మలేరియా డెంగ్యూ అతిసారము వంటి వాటిని ప్రాధమిక దశ లోనే గుర్తించి వైద్యులని సంప్రదించాలని తగు సూచనలు సలహాలు చెప్పారు. ఇందులో బ్యూరో చీఫ్ రాఘవేంద్ర రెడ్డి, మేనేజర్ చంద్ర రావు, అవినాష్ వివిధ భాగాల ఇన్చార్జులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా సత్యనారాయణదొర బాధ్యతలు స్వీకరణ

**రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల నూతన విద్యాధికారిగా కె.వి.వి. సత్యనారాయణదొర శనివారం విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ యంఇఓ.1గా ఇన్‌చార్జి విధులను నిర్వహించిన ఎల్.రాంబాబు నుండి బాధ్యతలను ఆయన స్వీకరించారు. తాను రంపచోడవరం యంఇఓగా విధులను నిర్వహిస్తూ రాజవొమ్మంగి మండల విద్యాధికారిగా పూర్తిస్థాయిలో పనిచేస్తానన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మంచి విద్యను అందించాలనే తన లక్ష్యమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తొంబైశాతం హాజరు ఉండాలన్నారు. ఎంఇఓ-1 ఎల్.రాంబాబు, కె.వి.వి.సత్యనారాయణదొర, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణు, ఆదినారాయణరెడ్డి, మంగరాజు, సతీష్, సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్య పోరాట స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలి

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు పిలుపు

**రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త**



ఆదివాసీ పోరాట యోదుదు,భద్రాచల నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కామ్రేడ్ సున్నం రాజయ్య స్ఫూర్తితో ఆదివాసీయులు హక్కులకోసం పోరాడాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు పిలుపు నిచ్చారు. సున్నం రాజయ్య 4వ వర్ధంతి వేడుకలు మండల నాయకులు పి.పాపారావు అద్యక్షతన స్థానిక ప్రజా సంఘాలు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. రాజయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులను అర్పించారు. సిపిఎం నేతలుపాండవుల సత్యనారాయణ, పొత్తూరి సత్య నారాయణ, రాంబాబు, ఎం.రమేష్, రామరాజు, టి.శ్రీను పాల్గొన్నారు.

## రెండు జిల్లాల మధ్య ప్రమాదకర రహదారి మరమ్మత్తుల పనులను నేడు ఎమ్మెల్యేచే ప్రారంభం

**రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా నుండి కాకినాడ జిల్లా ఏలేశ్వరంకు వెళ్ళే ఆర్అండ్‌బి రహదారిపై ప్రయాణం నరకంగా మారింది. శనివారం కూడా గోతుల్లో ఆర్టీసీ బస్సు లుకదలలేని పరిస్థితి ఏర్పడింది. ఆదివారం అడ్డతీగల మండలం గొంటువానిపాలెం నుండి ఏలేశ్వరం వెళ్ళే రహదారి మరమ్మత్తు పనులకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అద్యక్షులు ఎం.విజయ్‌బాస్కర్ చేతులు మీదుగా ప్రారంబించనున్నట్లు రాజవొమ్మంగి మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల టిడిపి కార్యదర్శి ముప్పన కేశవ్,పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో గల రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం మండలాలకు చెందిన ప్రజలు అత్యవసర వైద్యసేవలకు వెళ్ళాలంటే ఈరహదారిపై తప్పనిసరిగా ప్రయాణం సాగించాలి. రాజమహేంద్రవరం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు వెళ్ళాలంటే ఈరహదారిపై ప్రయాణం కోసం ప్రజలు హడలిపోతున్నారు. మరమ్మత్తులు చేస్తే ప్రజలు కాస్తంత ఊపిరి పీల్చుకుంటారు.

## పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

విశాఖ జిల్లా జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌లతో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య సమావేశం శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గాల్లో క్రియా శీలక సభ్యత్వం అత్యధికంగా నమోదు కావడానికి ఇన్చార్జిలు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసు కోవాలని తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి జనసేన పార్టీ విశాఖ నగర పార్టీ కార్యాల యం వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. పార్టీ పదవుల్లో పార్టీ నామినేటెడ్ పదవులలో పార్టీకి మొదటి నుంచి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత కల్పించాలని అధ్యక్షులు వారి సూచనలు పాటించాలని తెలిపారు. పార్టీ విధి విధానాల ప్రకారం నియమనిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి కోన తాతారావు, ఈస్ట్ ఇన్చార్జి సత్యనారాయణ, నార్త్ ఇన్చార్జి ఉషాకిరణ్, భీమిలి ఇన్చార్జి సందీప్ వైస్ ఇన్‌చార్జి ప్రశాంతి, సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.




## ఉత్తమ సేవలకు కేంద్రం గుర్తింపు

**ఆరిలోవ, ఆగస్టు 3, ప్రభాతవార్త**

పేద ప్రజలకు జీవన్‌ధాన్ పథకంపై అవగాహన, అవయువాలు దానాన్ని ప్రోత్సహిస్తున్న ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే జాతీయ అవయువ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఢిల్లీలోని డా.బి.ఆర్.అంబేద్కర్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వానికి లభించిన జీవన్‌ధాన్ అవార్డును రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా.కె.రాంబాబు స్వీకరించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా అవయవాలను దానం చేయడంతో పాటు, ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన సేవలను గుర్తించి దేశ వ్యాప్తంగా అందించే ఈ అవార్డులను తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కింది. ఈ అవార్డును కేంద్ర, ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్, నీతి అయోగ్ సభ్యులు డా.వినోద్ కె.పాల్, ఆరోగ్య శాఖ సెక్రటరీ ఎస్.హెచ్. అపూర్వ చంద్ర, డా.అతుల్ గోయల్ చేతుల మీదుగా ఈ అవార్డును డా.కె.రాంబాబు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యేకంగా అవయువదానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు.

## నేడు 'ఉదయ కిరణాలు' (శతకం) పుస్తకావిష్కరణ

### -వినోదాల విందు కామెడీ షో

**జగదాంబ,ఆగస్టు 3,ప్రభాతవార్త**

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ విశాఖపట్నం, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ సాయంత్రం 5.45 గంటల నుండి ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ యం.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. 'ఉదయ కిరణాలు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరౌతారు. సభాధ్యక్షులుగా మాజీ ఎయు జర్నలిజం విభాగాధిపతి పి.బాబివర్ధన్, పుస్తకరచయిత డా.మీగడశశిభూషణ స్వామి అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్, ఆత్మీయ అతిధి పి.చంద్రభూషణం, ప్రముఖ రచయిత, పుస్తక సమీక్ష ప్రముఖ సైకాలజిస్ట్ డా.జి.రాజేశ్వరరావు, నాగబోయిన నాగేశ్వర రావు సీనియర్ జర్నలిస్టు, అనంతరం 'వినోదాల విందు, కామెడీ షో ఉంటుంది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధదులుగా డా.నండూరి రామకృష్ణ కళావేదిక వ్యవస్థాపకులు, తిలక్ పట్నాయక్ టాక్స్ కన్సల్టెంట్, బాదంగీర్‌సాయి రంగసాయి గ్రంధాలయం హాజరౌతారు.

## నేడు హనుమంతవాకలో రక్తదాన శిబిరం

**ఆరిలోవ, ఆగస్టు 3, ప్రభాతవార్త**

నేస్తం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక 9వ వార్డు హనుమంతవాక సంజీవిని మెడికల్స్ వద్ద ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నేస్తం వెల్ఫేర్ సభ్యులు తెలిపారు. దాతలు ఎవరైనా రక్తదానం చేయాలనుకునేవారు ఈ శిబిరంలో పాల్గొన్నవల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలుకు 92903 37666, 6281392909 నెంబర్లుకు సంప్రదించాలని తెలిపారు.

## వంధ్యత్వం గురించి విజయవంతంగా అవగాహన ఫెర్టీ-9 ప్రచారం

**అల్లిపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం 2024ను పురస్కరించుకుని ఫెర్టీ-9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన వినూత్నమైన టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఏపీ తెలంగాణా రాష్ట్రాలలో నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన మెరుగుపరచడం ఇన్ విట్రోఫెర్టిలైజేషన్ పట్ల ఆంగీకారాన్ని పెంచడం లక్ష్యంగా చేసుకుంది. ఈ ప్రచారం క్రింద ఏపీ, తెలంగాణా అంతటా 15వేర్వేరు ప్రదేశాలలో వీధి నాగకాలులేదా నుక్కడ్ నాటకాలను ప్రదర్శించింది. వంధ్యత్వం, ఐవిఎఫ్ పట్ల ఉన్న అపోహాలను నీర్వర్యం చేయడంలో సహాయపడ్డాయి. సంగీతం మానిసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని నిరూపించబడింద. ఇది ఒత్తిడి ఆందోళనను తగ్గిసుంది. ఫెర్టీ9 మ్యూజిక్ ఆఫ్ హోప్స్ ప్రారంభించింది. ఇది వంధ్యత్వానికి చికిత్య చేసే ప్రయాణంతో సంపూర్ణత ప్రశాంతతను అనుసంధానించడానికి రూపొందించబడిన ఒక సంగీతం ఈ ట్యూన్ విడుదల సమయంలో ప్రేక్షకులు ట్యూన్ని విన్నారు. ఫెర్టీ 9 తమ రోగులకు అదనపు సౌకర్యం మద్దతును అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ తెలంగాణ వ్యాప్తంగా ఒకేసారి 3వేలు మంది గైనకాలిజిస్టులకు ఈ ట్యూన్ని చేరవేశారు.

## ఇంటర్మీడియేట్ కళాశాలలు ఆదివారం శెలవు పాటించాల్సిందే : ఆర్ఐఒ మురళీధర్

**జగదాంబ,ఆగస్టు 3,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విశాఖ ఉమ్మడి జిల్లాలో అని యాజమాన్యాల ఇంటర్మీడియేట్ కళాశాలలు ఆదివారం, రెండో శనివారం ఇతర ప్రభుత్వ సెలవుదినాల్లో ఎట్టిపరిస్థితుల్లో కళాశాలలు తెరవడానికి వీల్లేదని, సెలవులు పాటించాల్సిందే ఇంటర్మీడియేట్ బోర్డు ఆర్ఐఒ పి.మురళీధర్ శనివారం ఆదేశాలు జారీచేసారు. ఈ ఆదేశాలు ప్రకారం బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఏ కళాశాలకు ఎటువంటి మినహాయింపులు ఉండబోవని అన్నారు. వీటిని పర్యవేక్షంచేందుకు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## మిలీనియం సాఫ్ట్వేర్ క్యాంపస్ డ్రైవ్‌లో 97 మందికి ప్లేస్‌మెంట్ అర్హత

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

విశాఖలోని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో 97మంది ప్లేస్‌మెంట్ పొందారు. సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ శనివారం ప్రకటించారు. ఆర్కిటెక్చరల్ ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ జియోస్పేషియల్ సొల్యూషన్స్‌లో జూనియర్ జిఐఎస్ ఇంజనీర్ పదవికి సంబందించి విశాఖలోని ఆరోవానా ఇంజనీరింగ్ సర్వే సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. డిప్లొమా, బిటెక్ మెకెసివిల్ స్ట్రీమ్‌ల నుంచి ఫ్రెషర్ల అనుభవజ్ఞులైన దాదాపు 500మంది అభ్యర్థులు క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొంటే 97మంది ప్లేస్‌మెంట్ పొందారని మేనేజర్ తెలిపారు. గత 24సంవత్సరాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలు క్యాంపస్ డ్రైవ్‌లను నిర్వహించి ఇప్పటి వరకు 1.50లక్ష విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ కల్పించామన్నారు. రానున్న కాలంలో మరిన్నీ జాబ్ మేళాలు క్యాంపస్ డ్రైవ్‌లను ఏర్పాటుకు ఒక లక్ష్యంతో పనిచేస్తుందని వివరించారు. అరోవానా మంచి కెరీర్ అవకాశాలతో స్థిర పడిన సంస్థ హైదరాబాద్, భువనేశ్వర్‌లలో శాఖలను కలిగి ఉందని సంస్థ బిజినెస్ డైరెక్టర్ డిజధర్మారావు అన్నారు. మెకాట్రానిక్స్ (మెకానికాల్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ ఏకీరణ) మార్కెట్‌లో అభివృద్ధి చెందుతోందని మెరుగైన కెరీర్ అవకాశాల కోసం మెకానికల్ విద్యార్థులు పైథాన్ జావా డేటా సైన్స్ వంటిసాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ కోర్సులతో తమను తాము అప్‌గ్రేడ్ చేసుకోవలని ఆయన సూచించారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు మంచి గుర్తింపు పొంది శిక్షణా కేంద్రమని క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నందుకు ఆయన అభినందించింది. ఈకార్యక్రమంలో డైరెక్టర్ ఇజ్రాయెల్ అరోవానా కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ అనంత్‌శ్యామ్ ఎంఎస్ బి.రమ్మ మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయకుమార్‌కి వినతిపత్రం అందజేసిన డైలీ పాసింజర్స్, రైల్వే అసోసియేషన్

**ఎలమంచిలి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

ఎలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ ఆవరణలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కి ఎలమంచిలి డైలీ పాసింజర్స్, రైల్వే అసోసియేషన్ ఆద్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రైల్వే డైలీ పాసింజర్స్ అసోసియేషన్ ప్రతినిదులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. పట్టణంలో చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఈ రైల్వే స్టేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చుట్టుపక్కల ప్రాంతాలవారి ఎంతో ఉపయెగకరంగా ఉండే ఈ స్టేషన్లో ప్రధాన ట్రైన్లు హాల్ట్ లేకపోవడంతో అనకాపల్లి తుని, వెల్లవలసి పరిస్థితి ఏర్పడుతుంన్నాయని తప్పకుండా ట్రైన్లను ఎలమంచిలలో అగేవిధంగా చర్యలు చేపట్టాలని డైలీ పాసింజర్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుళ్లారు. ఈకార్యక్రమంలో జనసేన జిల్లా నాయకుడు కొట్టారు నరేష్ పిట్టా శ్రీను, పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీను, పల్లా సత్యనారాయణ, బిజెపి నాయకులు, డైలీ పాసింజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

**నర్సీపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

నర్సీపట్నంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ నర్సీపట్నంలో గంజాయి కోర్టు ఏర్పాటు చేయాలన్న అలాగే జిల్లా స్థాయిలో ఒక బెంచ్ ఏర్పాటు చేయాలని ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాలు విస్తరింప చేయాలని కోరారు. నర్సీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్ట ప్రభాకర్ కార్యదర్శి అనిమిరెడ్డి శివకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కోసూరి అప్పలనాయుడు సీనియర్ న్యాయవాదులు పోక్కునూరు నరసింహం కామిరెడ్డి అప్పలనాయుడు రుత్తుల అప్పారావు కామిరెడ్డి సత్యనారాయణ, అనిమిరెడ్డి గోవిందరావు లోకా లోవరాజు పాల్గొన్నారు.

## శ్రీసంపత్ వినాయగర్ ఆలయం హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త**

శ్రీసంపత్ వినాయగర్ దేవాలయం యొక్క హుండీ లెక్కింపు 28రోజులకుగాను రూ.18,36,453 బంగారం-3గ్రాముల 320మిల్లీ గ్రాములు, వెండి 143గ్రాముల 400మిల్లిగ్రాములు, యుఎస్ఏ డాలర్స్ 228, కతర్ రియల్స్ 551, మలేషియా రింగేట్-3, వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారి కె.శిరీషా తెలిపారు. ఈ హుండీలో ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ టిఆర్ చోళన్ కూడా హాజరయ్యారు. శివజ్యోతి, శ్రీవెంకటేశ్వరసేవా సంఘం సభ్యులు, దేవాదాయ ధర్మాదాయశాఖ తనిఖీదారులుగా కె.గాయిత్రి వచ్చారు. దేవాలయ సిబ్బంది డిఎస్ ప్రసాద్, జిజగోవందరెడ్డి భక్తులు బ్యాంకు ఆఫ్ ఇండియా పాల్గొన్నారు.

## ఇన్నోవా హైక్రాస్ జెడ్ఎక్, జెడ్ఎక్స్ఓ బుకింగ్‌ను ప్రారంభించిన టాయోటా కిర్లోస్కర్

**ఆరిలోవ, ఆగస్టు 3, ప్రభాతవార్త**

ఇన్నోవా హైక్రాస్ జెడ్ ఎక్స్, జెడ్ ఎక్స్ ఓ గ్రేడ్‌ల మోడళ్ల బుకింగ్‌లను తిరిగి ప్రారంభించినట్లు టాయో కిర్లోస్కర్ మోటర్ (టికేయం) ప్రకటించింది. విడుదల చేసినప్పటి నుండి (నవంబర్ 2022), ఇన్నోవా హైక్రాస్ అపూర్వ స్థాయిలో కస్టమర్ స్పందనను అందుకుంది. సెల్ఫ్ ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వేరియంట్ అలాగే గ్యాసోలిన్ వేరియంట్ రెండింటిలోనూ లభ్యమయ్యే వైవిధ్యమైన ఇన్నోవా హైక్రాస్, దాని ఆకర్షణీయత, అధునాతన సాంకేతిక, సౌలభ్యం, భద్రతా లక్షణాలు, డ్రైవింగ్‌లో థ్రిల్ కోసం ఎక్కువ మంది కోరుకుంటున్నారని ఆ సంస్థ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. ఇన్నోవా హైక్రాస్, యొక్క టాప్-ఎండ్ గ్రేడ్-జెడ్ ఎక్స్ జెడ్ ఎక్స్ ఓల కోసం బుకింగ్‌ను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. తాత్కాలికంగా బుకింగ్‌లు నిలిచిపోయిన సమయంలో మా విలువైన కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. బుకింగ్‌ల పునఃప్రారంభం మా కస్టమర్ల డ్రైవింగ్ అనుభవాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
**punjab national bank**
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1. 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 81144 35036. 98850 84217. ఇ-మెయిల్: cs8333@pnb.co.in

### స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

| | |
|---|---|
| బ్రాంచ్ పేరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎల్ఐసి బిల్డింగ్ (046200), విశాఖపట్నం. |
| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు & చిరునామా | (1) M/s కెవిఆర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, చైర్మన్ శ్రీ కె. వెంకట రావు, ఆఫీసు చిరునామా: ఫ్లాట్ నెం 2, 5వ అంతస్తు, 47-11-3, ఈశ్వర హోమ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016 మరియు హామీదారులు: (1) శ్రీ కె. వెంకట రావు, ఫ్లాట్ నెం 2, 5వ అంతస్తు, 47-11-3, ఈశ్వర హోమ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016 మరియు #15-141, చీపురుపల్లి రోడ్డు, రాజాం, శ్రీకాకుళం జిల్లా, ఎపి - 532127. (2) శ్రీ నరమళ్ల ఆనందరావు (డైరెక్టర్), డి.నెం. 6-86, విపి కాలనీ, కొత్తవలస, రాజాం, జిఎమ్ఆర్ నగర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532127, (3). శ్రీ వి. హారిక (మేనేజింగ్ డైరెక్టర్), డి.నెం15-141(A), చీపురుపల్లి రోడ్డు, రాజాం, శ్రీకాకుళం-532127, (4) శ్రీ కె. రత్నకుమారి (డైరెక్టర్), డి.నెం. 15-141(A), చీపురుపల్లి రోడ్డు, రాజాం, శ్రీకాకుళం-532127. |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేది | 11.09.2020 |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు తేది | 31.03.2021 |
| స్వాధీనత (నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక) | లాంఛనాత్మక స్వాధీనత (రెసిడెన్షియల్ బిల్డింగ్ & ఫ్లాట్) భౌతిక స్వాధీనత (ఒపెన్ ప్లాట్లు) |
| డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం | CC(H) - రూ. 14,06,53,067/- (అక్షరాల పద్నాలుగు కోట్ల ఆరు లక్షల యాభై మూడు వేల అరవై ఏడు రూపాయలు) మరియు WCTL - రూ. 4,81,81,003/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల మూడు రూపాయలు) కలిపి మొత్తం బకాయి రూ. 18,88,34,070/- (అక్షరాల పద్దెనిమిది కోట్ల ఎనభై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల డబ్బై రూపాయలు) మరియు మొత్తం చెల్లించేంత వరకు తేది 01.06.2020 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు. |

**ఇ-వేలం తేది & సమయం: 06.09.2024, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు**
**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 05.09.2024**

| స్థిరాస్తి వివరములు (తనఖాదారు/ఆస్తి యజమాని పేరు) (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎనకంబరెన్స్‌లు: బ్యాంకు రికార్డుల ప్రకారం ఎనకంబరెన్స్‌లు ఏమీ లేవు, భౌతిక స్వాధీనం అందుబాటులో లేకపోవడం మినహాయించి) | రిజర్వు ధర (లక్షల్లో) / ధరావత్తు (లక్షల్లో) / బిడ్ పెంపుదల (లక్షల్లో) |
|---|---|
| ఆస్తి నెం.1: విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం టౌన్, అల్లీపురం వార్డు, ద్వారకానగర్, 1వ లేన్, డి.నెం 47-11-3/21, టి.ఎస్.నెం. 653 మరియు 683, ఫ్లాట్ నెం. 200B, మొత్తం 902.27 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 30 చ॥గ॥ స్థలంతో "ఈశ్వర్ హోమ్స్", 4వ అంతస్తులో 1346 చ॥అ॥ [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 85.57 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 08.56 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.50 లక్షలు |
| ఆస్తి నెం.2: [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 133.20 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 13.32 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 1.00 లక్షలు |
| ఆస్తి నెం.3: [illegible] ఫ్లాట్ నెం. 1, 2 మరియు 3: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4052/2005, మొత్తం విస్తీర్ణం 217 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 11.70 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 1.17 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.4: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4053/2005, మొత్తం విస్తీర్ణం 72.22 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.90 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.39 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.5: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3929/2005, మొత్తం విస్తీర్ణం 72.22 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.90 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.39 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.6: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3932/2005, మొత్తం విస్తీర్ణం 72.22 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.90 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.39 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం. 7 & 8: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3943/2005, మొత్తం విస్తీర్ణం 144.44 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 7.80 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.78 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం. 9 & 10: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4004/2005, మొత్తం విస్తీర్ణం 144.44 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 7.80 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.78 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం. 11 & 12: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3931/2005, మొత్తం విస్తీర్ణం 144.44 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 7.80 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.78 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.13: రిజిష్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 3930/2005, మొత్తం విస్తీర్ణం 65 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.51 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 0.35 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం. 14, 15 & 16: రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3944/2005, మొత్తం విస్తీర్ణం 247 చ॥గ. [illegible] | రిజర్వు ధర (లక్షలు): రూ. 13.34 లక్షలు; ధరావత్తు సొమ్ము: రూ. 1.33 లక్షలు; బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |

ఇ-వేలం నిబంధనలు: [illegible] https://ebkray.in [illegible] www.pnbindia.in [illegible]

తేది: 02.08.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



## మిలీనియం సాఫ్ట్‌వేర్ క్యాంపస్ డ్రైవ్‌లో.. 97 మందికి ప్లేస్‌మెంట్



6లో

## విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి

- సిఎం చంద్రబాబు హామీ - పల్లా సమక్షంలో సిఎంను కలిసిన ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు



8లో

# బొత్సకు వెన్నుపోటు గండం..?

- లోలోన రగిలిపోతున్న వైసిపి నాయకులు
- కూటమికి మెరుగుపడుతున్న గెలుపు అవకాశాలు

అనకాపల్లి,ఆగస్టు 4,ప్రభాతవార్త

విశాఖ ఉమ్మడి జిల్లా వైసిపిలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ముసలం పుట్టింది. ఎమ్మెల్సీ టిక్కెట్ ఆశించి భంగపడ్డ ఆశావహులు, పార్టీలో ముఖ్య నాయకులు గుంభనంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎంపికలో జగన్ తీసుకున్న నిర్ణయంపై లోలోన రగిలిపోతున్నారు. మూడేళ్ళక్రితం జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకటి వంశీకృష్ణశ్రీనివాస్‌కు, రెండో స్థానంపై చాలా మంది వైసిపి నాయకులు ఆశపెట్టుకున్నారు. అప్పుడు కూడా జగన్ అనూహ్య నిర్ణయం తీసుకుని శ్రీకాకుళం జిల్లాకు చెందిన వరుదు కళ్యాణికి కేటాయించడంతో విశాఖ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసారు. కానీ జగన్ నిర్ణయాన్ని ఎవరూ ప్రశ్నించేసాహసం చేయలేదు. మళ్ళీ ఇప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లాను కాదని పక్కా జిల్లాకు చెందిన సీనియర్ నేత బొత్సకు ఉన్న ఒక్క స్థానాన్ని ఖరారు చేయడం ఎవరికీ మింగుడు పడడం లేదు. ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలో లేదు, బాహాటంగా తమ నిర్ణయాన్ని జగన్‌కు చెప్పవచ్చు. అయినాసరే ఎవరూ ముందుకు రాకపోవడం విశేషం. కానీ తమను దారుణంగా అవమానించిన అధిష్టానానిక రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. వీరిలో కొందరు లోపాయికారీగా కూటమి నాయకులతో టచ్‌లోకి వచ్చినట్టు విశ్వసనీయ - మిగతా 6వ పేజీలో



### బిఆర్‌టిఎస్ బాధితులకు..
## పూర్తి న్యాయం చేస్తాం



- రాష్ట్ర మున్సిపల్ మంత్రి నారాయణ హామీ
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో 98 వ వార్డు సభ్యుడు పివి నరసింహం వినతి పత్రం అందజేత

6లో

### పార్టీ బలోపేతానికి
## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- విశాఖ జిల్లా జనసేన పార్టీ నాయకులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమావేశం



6లో

## ఎమ్మెల్యే విజయ్‌కు వినతి

- ఎలమంచిలి డైలీ ప్యాసింజర్స్ రైల్వే అసోసియేషన్ ఆధ్వర్యంలో..



6లో

## భీమిలి అభివృద్ధిపై మంత్రితో గంటా చర్చ



6లో

## సంపత్ వినాయగర్ హుండీ లెక్కింపు

- 28 రోజులకు గాను రూ. 18,36,453 నగదు, ఇతర కానుకలు రాక



6లో

### అద్భుత విజయాన్ని సాధించిన ..
## అగ్రికల్చర్ ఎంటర్‌ప్రెన్యూర్స్ సెమినార్



6లో

### అయ్యన్నను కలిసిన..
## నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు



6లో



9లో

## మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సులు

- అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్

## రొయ్యల పరిశ్రమలో... త్రుటిలో తప్పిన ప్రమాదం

- క్లోరిన్ లీకేజీతో అస్వస్థతకు గురైన మహిళలు
- స్పందించిన యాజమాన్యం
- ఎస్. రాయవరం మండలం ధర్మవరం కోస్టల్ గోల్డ్ రొయ్యల కంపెనీలో ఘటన



6లో

### పోలీసుల విధులకు ..
## అవరోధం కలిగిస్తే చర్యలు తప్పవు

- మూడు ఘటనల్లో పోలీసులపై దాడులు
- ముగ్గురు అరెస్ట్... రిమాండ్‌కు ఇద్దరు
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ



9లో

## విఎంఆర్డీఏ ఆర్థిక పరిపుష్టికి కృషి

- మధ్యతరగతి ఆదాయ వర్గాలకు చేయూత లక్ష్యం
- అందుబాటులోకి స్మార్ట్ టౌన్‌షిప్‌ల మౌలిక వసతులు
- విఎంఆర్డీఏ మెట్రో పాలిటన్ కమిషనర్ విశ్వనాథన్



8లో

### వాతావరణం అనుకూలిస్తే..
## రవాణా పునరుద్ధరిస్తాం

- విజయవాడకు చెందిన ఆర్ అండ్ బి ఎన్‌హెచ్ సర్కిల్ ఎస్ఈటి సత్యనారాయణ



9లో

## వేంపాడు కొత్తూరులో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



నక్కపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు శివారు వేంపాడు కొత్తూరు కేంద్రంలో పరిధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గర్భవతులకు, బాలింతలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి తల్లి పాల ప్రాముఖ్యత, విశిష్టత, పుట్టిన గంటలపు బిడ్డకు తల్లిపా పట్టించాలి అని, తల్లి పాల యొక్క నియోజనాలన సూపర్వైజర్ సత్యవతి, పార్వతి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, టీచర్ కామేశ్వరి, అంగనవాడి టీచర్ నాగజయ తదితరులు వివరించారు ..

## బాగా చదవాలి.. విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలి..

నక్కపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త



ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు అనేకమందిని ఆదర్శంగా తీసుకుని మంచి ఫలితాలు సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నక్కపల్లి, కొక్కిరాపల్లి తాళ్లపాలెం, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదివిన పదో తరగతి ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన వారిని సత్కరించారు పాఠశాలకు నలుగురు విద్యార్థులు చొప్పున సత్కరించి ప్రోత్సాహకాలు అందజేశారు. బి ఆర్ అంబేద్కర్ గురుకులాల ఉమ్మడి విశాఖ జిల్లా కో- ఆర్డినేటర్ రూపవతి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమం లో గురుకులాల ప్రిన్సిపాల్ సువర్ణ, గ్రేస్ , మాణిక్యం, ఉపాధ్యాయులు, అప్పా ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగల రాము , అనకాపల్లి అధ్యక్షుడు యాదగిరి పాండు రంగ, ఉపాధ్యక్షుడు గంటేడి దేవుడు, అప్పా కమిటీ సభ్యులు కే .కృష్ణ, రాయి వెంకట రమణ , నక్కపల్లి రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లీదండ్రులు పాల్గొన్నారు.




## చెక్కపై దార్ల రవి ప్రతిభ

నక్కపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

స్నేహితులు దినోత్సవ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు మనలోని చిన్న దొడ్డుగల్లు కు చెందిన దార్ల రవి గంట సమయం కేటాయించి స్నేహం స్నేహితులు మధ్య ఉండే బంధం ఏ విధంగా ఉంటది అనేది ఈ చెక్కపై ఈ రూపాన్ని చిక్కి అందర్నీ అబ్బరపరిచారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 3, ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దుంబ్రిగూడ మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ నీలిమ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం నుంచి అరకు- పాడేరు రహదారి వరకుభారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి తల్లిపాల విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ నీలిమ, డిప్యూటీ తాసిల్దార్ ముజీబ్, ఎస్సై సంతోష్ కుమార్, వైద్యాధికారి రాంబాబు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు కుర్చీల వితరణ..

నక్కపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

జనసేన నాయకులు మండలంలోని చిన్నతీనార్ల గ్రామంలో కందాల నాగరాజు, చొక్కా ప్రసన్న కుమార్ , కందాలశివాజీ యూత్ ఆధ్వర్యంలో ఎంపీపీ పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా కందాల అమ్మోరియా వర్ధంతి సందర్భంగా స్కూల్ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసి కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో గరికిన నూకరాజు, కంబాల అమ్మోరియ్య, పిక్కి రాము, సిరిపిల్లి నూకరాజు, సిరిపిల్లి సింహాచలం, సిరిపిల్లి భవాని, ప్రసాద్,మైలపల్లి ధనరాజు యువకులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచితంగా గర్భకోశ చికిత్సలు



ఆనందపురం, ఆగస్టు, 3, ప్రభాతవార్త

మండలంలోని బీపీవి కల్లాలు, వేములవలస, ఆనందపురం గ్రామాలలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 85 పశువులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పాడి రైతులకు అందించారు. 30 లేగ దూడలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, 75% రాయితీతో పశుగ్రాస విత్తనాలను రైతులకు అందజేశారు. డి ఎల్ డిఎ ఈవో రామ్మోహన్, ఏడి సజ్జ శ్రీనివాస్ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల బాలికల విద్యాలయాన్ని భీమిలికి రప్పించాలి...!

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి



భీమునిపట్నం ఆగస్టు, 3, ప్రభాతవార్త

మత్స్యకారుల బాలికల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో భీమిలి మండలం అన్నవరంలో ఏర్పాటు చేయాలని తలపెట్టిన మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ ఫిషర్మెన్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌ను భీమిలిలో కాకుండా అనకాపల్లి జిల్లా సబ్బవరంలో నడుపుతున్నారని వెంటనే భీమిలికి రప్పించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి, స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. విద్యాలయం ఏర్పాటు మార్పునకు కారణమేమిటో తెలియడం లేదన్నారు. అలాగే ప్రస్తుత పాఠశాలలకు వసతులు కూడా అరకొరగా ఉన్నాయని అన్నారు. స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ద చూపించి పూర్తిస్థాయి వసతులతో ఈ పాఠశాలలను భీమిలికి రప్పించే ప్రయత్నం చేయాలని గంటా నూకరాజు కోరారు.

## జిల్లా ఎస్పీని కలసిన పోలీస్ అడహాక్ కమిటీ

అనకాపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ని శనివారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ అప్పలనాయుడు, సెక్రటరీ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి నేతృత్వంలో సమావేశం అయ్యి పోలీస్ సిబ్బంది సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా సహాయ పడాలని, అదేవిధంగా పోలీస్ పిల్లలకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ఇవ్వాలని తీర్మానించుకుని, జిల్లా ఎస్పీ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం ట్రెజరర్ హెచ్.సి లలిత, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యుడు ఎస్సై గిరి, సంఘం సభ్యులు ఎస్సై మోహన్, ఎస్సై మోహిద్దీన్, ఎస్సై రమణ, హెచ్.సి మల్లీశ్వర, హెచ్.సి సత్యనారాయణ, హెచ్.సి అచ్చియ్య పాల్గొన్నారు.



## 14 స్కూళ్ల బస్సులపై కేసుల నమోదు

మాధవధార, ఆగస్టు, 3, ప్రభాతవార్త

నిబంధనలను ఉల్లంఘించిన స్కూలు బస్సులపరియు స్కూలు ఆటోల పై శుక్రవారం,శనివారం నాడు నేడు బీచ్ రోడ్డు,తైలాపుపురం,గంభీరం తదితర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 14 స్కూలు బస్సులపై,ఒక స్కూలు ఆటో పై కేసు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.13.06.2024 నుండి నేటి వరకు 74 కేసులు నమోదు చేసి బస్సులను సీజ్ చేయడం జరిగిందని,అలాగే 26 ఆటోల పై కేసులు నమోదు చేసి 5 ఆటోలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారులు బాలాజీ రావు,మన్మోహన్,బి.రాజ రావు,బి. మాధవి,దుర్గ ప్రసాద్, కె పార్వతి తదితరులు పాల్గొన్నారు.ఈ తనిఖీలు కొనసాగుతాయని వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు.

## వీఎంఆర్డీఏ ఆర్థిక పరిపుష్టికి కృషి

విఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్

విశాఖపట్నం, ఆగస్టు, 3, ప్రభాతవార్త



వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ సంస్థకు ఆర్థిక పరిపుష్టి కలిగించడంతో పాటు మధ్య తరగతి ఆదాయ వర్గాలకు సంతృప్తి నిచ్చేలా కార్యాచరణ చేపట్టనున్నట్లు గా ఆ సంస్థ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఎం ఐ జీ స్మార్ట్ టౌన్షిప్ ల లో మౌలిక వసతులను కల్పిస్తామని ఆయన తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పలు అంశాలు ప్రస్తావించారు.వీఎంఆర్డీఏ సొంతంగా లేఅవుట్లు అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు కొత్త లే అవుట్లు వేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వీఎంఆర్డీఏ లేఅవుట్లలో అమ్ముడుపోని ప్లాట్లు వెయ్యి వరకు ఉన్నట్లు చెప్పారు. వీటిని వేలం ద్వారా విక్రయిస్తామని చెప్పారు.వీఎంఆర్డీఏ హరిత ప్రాజెక్ట్ సమీపంలో ఐటి పార్క్ ప్రతిపాదనలను కదిలించనున్నట్లు విశ్వనాథన్ వివరించారు. అక్కడ 31 అంతస్తుల టవర్ నిర్మాణాన్ని గతంలో ప్రతిపాదించారని, గతంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులను ఏ మేరకు ముందుకు తీసుకెళ్లగలమన్నది పరిశీలిస్తామన్నారు. వీఎంఆర్డీఏ భూములకు జియో ట్యాగ్ చేస్తామన్నారు. అనకాపల్లి జిల్లాలోని 13 మండలాలకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామన్నారు. గతంలో అనేక ప్రాజెక్టులను ప్రతిపాదించారని, వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. సంస్థ ఆదాయం పెంచేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తామన్నారు. విఎంఆర్డీఏ పరిధిలోని బాలల ఎరిన, గురజాడ కళాక్షేత్రం లకు ఆన్లైన్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉందని చెప్పిన ఆయన దుకాణాల సముదాయాల అద్దె బకాయిలు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేశామన్నారు.కైలాస గిరికిప్రత్యేక జోనల్ ప్లాన్ తయారు చేసినట్లు వెల్లడించారు. సైన్స్ మ్యూజియం పనులకు సంబంధించిన పురోగతిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రివాల్వింగ్ రెస్టారెంట్ పనులు కూడా తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



## కట్టుకున్న భర్తయే కడతేర్చాడు...

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 3, ప్రభాతవార్త

మండలంలోని బల్లుగుడ సమీపంలో గత నెల 31న అనుమానస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటనపై దర్యాప్తు చేయగా కట్టుకున్న తన భర్తయే హతమార్చినట్లు స్థానిక సీఐ రుద్ర శేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో హత్య చేసిన నిందితుడిని అదుపులో తీసుకొని శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 31న బల్లుగుడ గ్రామానికి చెందిన నిందితుడు ఎస్ రాజ్ కుమార్ తన భార్య దేవిని హత్య చేసి పరారయ్యారన్నారు. మృతురాలి కుటుంబీకులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా తన భర్త హత్య చేసినట్లు దర్యాప్తులో రుజువు కావడంతో ఒడిస్సా వైపు నుంచి వస్తున్న అతనిని జైపూర్ జంక్షన్ లో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని సిఐ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోండి

ఆనందపురం, ఆగస్టు, 3, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల నోటి ఫికేషన్ జారీ అయినందున కోడ్ అమలులో ఉందని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డీపివో శ్రీనివాసరావు చెప్పారు.ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన పంచాయితీ కార్యదర్శులు, విఆర్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు,వాల్ పోస్టర్లను తొలగించాలన్నారు. సమావేశాలు నిర్వహించడం, ప్రభుత్వ పథకాలపై ప్రసారం చేయరాదన్నారు.అధికారిక కార్యక్రమాలలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.అప్పలనాయుడు, ఈవోపిఆర్డి కె.రామారావు, కార్యదర్శులు విఆర్వోలుపాల్గొన్నారు.

## 1వ తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లింపు చంద్రబాబుకే సాధ్యం



అనకాపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 1 తేదీన సామాజిక పెన్షన్ తో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లుకు డి ఏ తో కూడిన జీతాన్ని అన్న మాట ప్రకారం విడుదల చేయడం అభి నందనీయమని, అది చంద్రబాబుకే సాధ్యమని మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర విశ్రాంతి ఉపాధ్యాల సంఘం కార్యదర్శి బుద్ధ కాశి విశ్వేస్వరరావు, అనకాపల్లి జిల్లా నొబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ సదరు డిమాండ్ల ను నాగ జగదీష్ కు సమర్పించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి సమర్పించి వివిధ సమస్యలను పరిస్కారం అయ్యే విదంగా తన వంతు కృషి చేస్తానని నాగ జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సిపిఎస్ తదితర ఉపాధ్యాయులపై విధించిన అక్రమ కేసులను రద్దు చేయాలని కోరారు.

## అడవుల్లో ఎస్సై శివకుమార్ బృందం జల్లెడ




మోతుగూడెం, ఆగస్టు, 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గజేంద్రకుమార్ వారి ఆదేశాల మేరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలను కట్టడి చేసేందుకు సివిల్ మరియు సిఆర్పిఎఫ్ బలగాలతో డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అడవుల్లో నిత్యం ముమ్మర తనిఖీలు నిర్వహించినట్లు డొంకరాయి ఎస్సై శివకుమార్ తెలియజేశారు జూలై 28వ తేదీ నుండి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టులు అమరవీరుల వారోత్సవాలు ప్రకటించిన నేపథ్యంలో వారోత్సవాలను మావోయిస్టుల యాక్షన్ ప్లాన్ లను భగ్నం చేసేందుకు మన్యం ప్రాంతంలో ముమ్మరంగా కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలియజేశారు. మావోయిస్టులు తిరుగుతున్న అనుమానాస్పద మన్యం ప్రాంతాల్లో సిఆర్పిఎఫ్ బలగాలతో జల్లెడ పట్టినట్లు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవికి నా పేరును పరిశీలనలోకి తీసుకోండి : కేకేవీఏ నారాయణరావు



అనకాపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి తన పేరు పరిగణలోకి తీసుకోవాలని అనకాపల్లి పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను కలసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాకాలంగా పార్టీకి సేవలు అందిస్తున్నానని, విద్యాధికుడైన తనకు అవకాశం కల్పించాలని కోరారు. కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని తాను బలంగా విశ్వసిస్తున్నానని, నామినేటెడ్ పదవుల భర్తీ సందర్భంగా విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర అధ్యక్షుడిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుద్ధ సోమేష్, మొల్లి నాగేశ్వరరావు, సేనాపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ సేల్స్ మాన్‌లను రెగ్యులర్ చేసే విధంగా ప్రభుత్వాన్ని కోరాలి

మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కు జిసిసి కాంట్రాక్టు ఉద్యోగులు వినతి:

పాడేరు, ఆగస్టు, 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న జిసిసి కాంట్రాక్టు సేల్స్ మాన్‌లు వారి సమస్యలు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లాలని శనివారం మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిసిసి సేల్స్ మాన్ కు రాష్ట్ర వ్యాప్తంగా 156 మంది ఉన్నాం అని 2009సం. డీఎస్సీ ద్వారా ఐటీడీఏ పీవో ఆధ్వర్యం లో జివో నెం. 55 ద్వారా కాంట్రాక్టు ఉద్యోగుల గా నియామకాలు జరిగాయి అని అనేక శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ను జి ఓ 144 ద్వారా రెగ్యులర్ చేస్తున్నారు అని జిసిసి కార్పొరేషన్ లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ను రెగ్యులర్ అవ్వక ఇబ్బంది గురి అవుతున్నన్నారన్నారు. జిసిసి కాంట్రాక్ట్ ఉద్యాగస్తుల సమస్యలను ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్తాను అని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకట రమణ రాజు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి శోభ కోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ టీడీపీ నాయకులు అచ్చి బాబు బుక్క జగదీష్ క్లస్టర్ ఇంచార్జీ మురళి తది తరులు ఉన్నారు.

## గిరిజన యువతకు ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు ఏర్పాట్లు చేయండి




ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్:

పాడేరు, ఆగస్టు, 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభత్వం మెగా డీ ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో గిరిజన యువతకు డిఎస్సీ కోచింగ్ అందించడానికి ఏర్పాట్లు చేయాలని ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. శనివారం ఐటిడి ఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 300 మంది నిరుద్యోగ గిరిజన అభ్యర్ధులకు డి ఎస్సీ శిక్షణ అందిస్తామన్నారు. అభ్యర్ధులు బి. ఇడి, డి. ఇడి మరియు డి ఎస్సీ పరీక్షకు అవసరైన టెట్ పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. మహిళలకు నిర్దేశించిన నిబంధనల మేరకు రిజర్వేషన్లు అమలు చేస్తాన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర్ , ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండల రావు, డి. ఇ. ఓ బ్రహ్మాజీ రావు, ఎటిడిబ్ల్యూ ఓ ఎల్.రజని పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసిన పంచాయతీ రాజ్ రాష్ట్ర నేత వినోద్ రాజు

నక్కపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు వినోద్ రాజు మర్యాదపూర్వకంగా శనివారం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి 2014 నుంచి 19 వరకు జరిగిన ఉపాధి హామీ, నీరు చెట్టు ఎస్డిఎఫ్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులతో కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పూర్తి స్థాయిలో వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక శాఖతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. వినోద్ రాజ్ తో పాటు కలసిన వారిలో , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, గోగిగినేని వసుధ, పంచాయతీరాజ్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు చుక్క ధనుంజయ యాదవ్, అనంతపూర్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంగమ నాయుడు, విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చింతకాయల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ



విశాఖపట్నం, ఆగస్టు, 3, ప్రభాతవార్త

శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పెందుర్తి బ్రాంచ్ 9వ తరగతి చదువుతున్న. జి. నందకిషోర్ రోల్ బాల్ స్కేటింగ్ రాష్ట్ర స్థాయి లో పాల్గొని ప్రధమ స్థాయి లో నిలిచి ట్రాఫి బహుమతి ని పొంది జాతీయస్థాయిలో పాల్గొనేందుకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. తారకేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను అన్ని రంగాలలో ఉత్తమ స్థానం పొందడానికి చక్కని శిక్షణ ఇస్తుందని, విద్యార్థి అభిరుచిని బట్టి ఆయా రంగాలలో అభివృద్ధి చెందటానికి చక్కని మార్గాన్ని చూపిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర పాఠశాల ఏ .జి. ఎం. ఎమ్ వి. సురేష్, రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ. విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఎస్ .వి గోవిందరావు ,సి- బ్యాచ్ ఇంచార్జ్. ఎం . ఆర్ .వి శేషగిరి ,అసిస్టెంట్ డీన్ హఫ్షా, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

## 5న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

అనకాపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

ఈనెల 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనమండలి స్థానాన్ని భర్తీ చేయుటకై భారత ఎన్నికల సంఘం వారు షెడ్యూల్ ను జులై, 30వ తేదీన విడుదల చేసియున్నారని, సదరు షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్, 6వ తేదీ వరకు ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున, జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) రద్దు పరచినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మరలా ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహిస్తామని తెలిపారు.

## సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్

కసింకోట ఆగస్టు, 3, ప్రభాతవార్త



సుప్రీం కోర్టు లో ఎస్సీ వర్గీకరణ పై తీర్పు ఇచ్చిన సందర్భం లో కశింకోట గుల్లం జాషువ యూత్ ఆధ్వర్యం లో జరిగిన వర్గీకరణ ఉత్సవాల సందర్భం గా జరిగిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏం ఎస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టుమూరి మంగ రాజు మాట్లాడుతూ మాదిగల మహాత్ముడు, మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ 30సం,, రాలు సుదీర్ఘ కాలం పోరాట ఫలితమే ఇప్పుడు జరిగిన సుప్రీం కోర్టులో తీర్పు అని ఈ తీర్పు వల్ల ఎస్సీ లో వున్న 59ఉప కులాల వారికి సమ న్యాయం జరుగుతుందని, విద్యా ఉద్యోగ అవకాశాలలో ఉప కులాల వారు అందరికీ సమ న్యాయం జరుగు తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, మందు గుండు కాల్చి, స్వీట్స్ పంచి పెట్టారు, సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ కనకేశ్వర్ రావు, ఎంఎస్పీ జిల్లా కోశాధికారి చేవ్వేటి అప్పారావు, గోటి వాడ రవి కుమార్,కొల్లి రామంజీ,చెవ్వేటి నాగరాజు,చేవ్వేటి ప్రకాష్,కొల్లి రమణ, ఓరెల అప్పారావు,చెవ్వెటి నర్సింగరావు,కొల్లి సంతోష్, పాపారావు, చేవ్వేటీ పరమేష్, చెవ్వేటీ గణేష్,కొల్లి చంటి,కొల్లి గోపి,రెల్లి సోదరులు బంగారు కొండబాబు,ఇంటి శంకర్ రావు,సోదరి కశింకోట అర్జునమ్మ గుల్ల జాషువా కాలనీ యూత్ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి

-ఏపీ సి ఎం చంద్రబాబు -స్టీల్ ప్లాంట్ను పరిరక్షించాలని వినతి

-ఎమ్మెల్యే పల్లా ఆధ్వర్యంలో సి ఎం ను కలిసిన ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు





గాజువాక, ఆగస్టు, 3, ప్రభాతవార్త

త్యాగాలతో ఏర్పడి కష్టాలలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఆదివారం ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా వర్కింగ్ క్యాపిటల్ లేక పూర్తిస్థాయి ఉత్పత్తి తీయకపోవడంతో సుమారు 5 వేల కోట్లు నష్టాలు వైపుకు నెత్తబడిందని అలాగే నూరు శాతం ప్రైవేటీకరణ చేయాలని చేయనివ్వకపోతే మూసివేస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రకటించి ఆ దిశగా అనేక ఆంక్షలు విధించి ప్లాంటు కో లుకోలేని స్థాయికి దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రస్తుత పరిస్థితి నుంచి బయట పడేందుకు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో కార్మిక వర్గం ఎదురుచూస్తున్నారు. 1269 రోజులుగా కార్మిక వర్గం పరిశ్రమపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడిన ఐదు లక్షల మంది నిద్రలేని రాత్రులు గడుపుతున్నావని తమ ఆవేదనను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. త్వరితగతిన ప్లాంట్ పరిరక్షణ కొరకు సెయిల్ , ఎన్ ఎం డీ సీ , ఒకే మంత్రిత్వ శాఖలో ఉన్న సెయిల్ లో విలీనం చేయాలని తద్వారా శాశ్వత పరిష్కారానికి కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సెయిల్, ఎన్ ఎం డీ సీ నుంచి రా మెటీరియల్స్, స్పేర్స్, ఇచ్చే విధంగా కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని చంద్రబాబును కోరారు. గతంలో అనేక సందర్భాల్లో ఆయా సంస్థల నుంచి సహకారాన్ని తీసుకున్న సంగతి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సొంత గనులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విశాఖ ఉక్కు శాశ్వత పరిష్కారాన్ని చూపాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ కార్మికులు అంకితభావంతో పనిచేసి పరిశ్రమను లాభాల బాటలో నడిపితే పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. యాజమాన్య పనితీరును సమీక్షించి లోపాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉక్కు యాజమాన్యం సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా ప్రధానమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పోరాట కమిటీ నేతలు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్,సిహెచ్ నర్సింగరావు, కెఎస్ఎన్ రావు, వరసా ల శ్రీనివాసరావు, విల్లా రామ్మోహన్ కుమార్, దొమ్మేటిఅప్పారావు, దాసరి సురేష్, కె ,శ్రీనివాస్ నాయుడు, పి సుధీర్ రాజు, ఎం సింహాద్రి, బి లక్ష్మణరావు, కారురమణ, పి. భాస్కర్, అట్ట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా ఆస్తి పన్నులు వసూలు చేయాలి

జోన్ -6 జెడ్సీ సన్యాసినాయుడు



గాజువాక, ఆగస్టు, 3, ప్రభాతవార్త

జోన్-6 జీవీఎంసీ పరిధిలోనున్న ఆస్తి పన్నులను క్రమం తప్పకుండా వసూలు చేయాలని గాజువాక జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు అన్నారు. శనివారం నాడు జోనల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ , ఆర్వో రెవిన్యూ, సిహెచ్ రామనారాయణ అధ్యక్షతన జరిగిన సచివాలయం అడ్మిన్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోనున్న ఇంటింటికి సర్వే చేసి ఆస్తి పన్నులు వసూలు చేసి జీవీఎంసీ ఆదాయం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రెడ్డి మోహన్, సుభాన్, శివ,సచివాలయం అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## రవ్వలగుడలో తల్లి పాల వారోత్సవాలు



అరకులోయ, ఆగస్టు, 3, ప్రభాతవార్త

అరకలోయ మండలంలోని రవ్వలగుడ గ్రామంలో శనివారం తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ శారద గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించి తల్లిపాలు ప్రాధాన్యత గురించి వివరించారు . తల్లిపాలు బిడ్డకు దివ్య ఔషధం వంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుణ, శ్రీ పార్వతి, కార్యకర్తలు, హెల్పర్లు ఏఎన్ఎం, ఆశా వర్కర్, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకోవాలని కరపత్రాలు పంపిణీ

గాజువాక, ఆగస్టు, 3, ప్రభాతవార్త



రాయితీతో కూడిన సోలార్ రూఫ్ టాప్ లను నిర్మించుకోవాలని,తద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేసారు. ఆదివారం పారిశ్రామిక ప్రాంతం ఏపీ ఇ పి డి సి ఎల్ శ్రీహరిపురం కార్యాలయం పరిధిలో ఎక్ససర్వీస్ మెన్ కాలనీ, భర్మా కాలనీ,శ్రీహరిపురం,అజంతా కాలనీ, హనుమాన్ సంజీవ్ కాలనీ,వుడా కాలనీ తదితర ప్రాంతాలలో మీటర్ విద్యుత్ రీడర్స్ ప్రతినిధి శ్రీనివాసరావు కర పత్రాలను అందించి విద్యుత్ వినియోగదార్లకు అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం తక్కువ వడ్డీ కె రుణాలు మంజూరు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని ద్వారా విద్యుత్ బిల్లులు తక్కువగా వస్తాయని,మిగులు విద్యుత్ ను తిరిగి గ్రిడ్ కి ఇవ్వడం ద్వారా ఆదాయం కూడా వస్తుందని శ్రీనివాసరావు వినియోగదారులకు వివరించారు.

## ఏఎల్‌పురంలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం...

## మాజీ జెడ్పిటిసి తారక వేణుగోపాల్



గొలుగొండ ఆగస్టు, 3, ప్రభాతవార్త

ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ తెలిపారు. మరిడిమాంబ ఆలయం వద్ద ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. విశాఖపట్నం నుంచి విచ్చేస్తున్న వైద్య నిపుణుల బృందం అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. చెవి ముక్కు గొంతు, స్త్రీలు ఎదుర్కొనే గైనిక్ సమస్యలు తోపాటు గుండెజబ్బు, కిళ్ళనొప్పులు తదితర వ్యాధు ఉచితంగా వైద్యం అందించి మందులు కూడా అందిస్తారని ఈ సందర్భంగా అన్నారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి కోరారు.

## స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు ఖరారు

- జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విశాఖపట్నం, ఆగస్టు, 3, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ పత్రములను ఎవరూ ఉపసంహరించుకోనందున, నామినేషన్ వేసిన 20 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని అదనపు కమిషనర్ తెలిపారు. సంబంధిత అభ్యర్థుల జాబితాను జివిఎంసి ప్రధాన కార్యాలయం నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనదన్నారు. ఆగస్టు 7, 2024 (బుధవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలు కూడా వెల్లడించడం జరుగునని ఆయన తెలిపారు.

## కళాశాలలో లెక్చరర్ల పోస్టుల భర్తీకి ఆహ్వానం

నర్సీపట్నం ఆగస్టు, 3, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి పని చేయుటకు డిగ్రీ స్థాయిలో విద్యార్థులకు చెప్పడానికి పలు లెక్చలర్ పోస్టులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ లెక్చరర్, కంప్యూటర్ సైన్స్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల నిమిత్తం అప్లికేషన్లు కోరుతున్నామన్నారు. కెమిస్ట్రీ లెక్చరర్ కొరకు ఎంఎస్సీ (కెమిస్ట్రీ) 55 శాతం ఉత్తీర్ణత అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ కొరకు ఎంఎస్సీ (కంప్యూటర్ సైన్స్) లేదా ఎంసిఏ, ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్) అర్హత అన్నారు. అలాగే ఫిజికల్ డైరెక్టర్ పోస్టు కొరకు ఎంపిఈడి 55 శాతం పాస్, ఉండాలన్నారు. పైన పేర్కొన్న అర్హతలు కలిగి యున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 7వ తేదీ సాయంత్రం లోపు కళాశాల ఆఫీసులో అందజేయాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 9న ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని చెప్పారు. డెమో, ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపికలు జరుగుతాయన్నారు.

## నీటి సరఫరా, వీధి దీపాల పరిస్థితిపై సమావేశం



నర్సీపట్నం ఆగస్టు, 3, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ కమీషనర్ రవిబాబు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని నీటి సరఫరా పరిస్థితి, వీధి దీపాల పరిస్థితిపై సచివాలయ అమెనిటీస్ సెక్రటరీలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావున కుళాయి నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలన్నారు. అమెనిటీ సెక్రటరీలు ప్రతీ రోజు నీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా పైపులైన్లు లీకేజీలు ఉన్న యెడల తక్షణమే సరి చేయాలన్నారు. ఎక్కడైనా కలుషిత నీరు వచ్చిన యెడల సంబంధిత సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వీధిదీపాల నిర్వహణ విషయమై వార్డు అమెనిటీస్ సెక్రటరీలు పర్యవేక్షణ చేయాలన్నారు. మరమ్మత్తులను గుర్తించి తక్షణమే బాగు చేయాలన్నారు.

## నేడు న్యూఢిల్లీలో అఖిల్ భారతీయ ఆదివాసీ వికాస్ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశం

పాడేరు, ఆగస్టు, 3, ప్రభాతవార్త

ఈ నెల 4వ తేదీన దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని సౌత్ అవెన్యూ లో గల ఎంపీల క్యాంటీన్ నందు ఉదయం 11 గంటలకు అఖిల భారతీయ ఆదివాసీ వికాస్ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశం పరిషత్ జాతీయ అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు సోంజీ భాయ్ దామోర్ అధ్యక్షతన జరుగనుందనీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మీనక సింహాచలం ,రాష్ట్ర యువజన అధ్యక్షులు జీ.డేవిడ్ రాజు పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఆరోగ్య కారణంగా హాజరు కాలేకున్నారని వారు తెలిపారు. అలాగే అల్లూరి జిల్లా నూతన జిల్లా అధ్యక్షులు గా నామినేట్ కాబడిన జిల్లా గిరిజన ఉద్యోగుల మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి చందర్ రావు పాల్గొంటారన్నారు. సమావేశంలో ఈ క్రింది ఆర్యక్రమలు ఉంటుందని తెలియచేసారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన నూతన ఆదివాసీ సభ్యుల సన్మాన కార్యక్రమం,రాష్ట్ర శాఖల పురోగతిపై నివేదికలు సమర్పణ,ఆర్టికల్ 244 నిబంధనలు ప్రకారంగా షెడ్యూల్ ప్రాంతాలకు వర్తించే ఉప ప్రణాళిక లు రాజ్యాంగం లోని 5.వ.షెడ్యూల్ ప్రకారంగా సమానంతరంగా అమలుకై చర్చ, రాష్ట్ర శాసనసభ వేదికలపై ఒకచట్టాన్ని అమలు చేయటం ద్వారా షెడ్యూల్ తెగ కమీషనర్ కు రాజ్యాంగబద్ధమైన అధికారులు చేర్చడం గూర్చి రాష్ట్ర షెడ్యూల్ తెగ కమీషన్ కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించుట గూర్చి.ప్రత్యేక రిక్రూట్ మెంట్ లో షెడ్యూల్ తెగలచే భర్తీ కానీ పోస్టులను మరియు బ్యాక్ లాగ్ ఖాళీలను పూరించే విధంగా నిబంధనలు చేయుట, గిరిజన సలహా మండలి %బాజ% ఏర్పాటుచేసి తదితర సమస్యలపై చర్చించటం జరుగుతుందన్నారు.

## మరిడమ్మకు వెండి ఆభరణాలు బహూకరణ

గొలుగొండ ఆగస్టు, 3, ప్రభాతవార్త



ఏ ఎల్ పురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారికి వెండి ఆభరణాలను భక్తులు కానుకగా సమర్పించారు. ఏ ఎల్ పురం గ్రామానికి చెందిన తానారి శివ.(ఆటో మెకానిక్)తానారి నాయుడు (ఎలక్ట్రిషన్) గ్రామంలో గల మరిడిమాంబ అమ్మవారి కి వెండి వస్తువులు అలంకరించారు అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## లబ్బూరు పీహెచ్‌సీ పరిధిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



ముంచంగిపుట్టు, ఆగస్టు, 3, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం లబ్బూరు పీహెచ్ సీ పరిధిలో శనివారం పలు అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు మరియు లబ్బూరు పీహెచ్ సీ వైద్య సిబ్బంది ఉమ్మడిగా తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.వీ విహెచ్. భాగ్యవతి, వనుగుమ్మ ఎం.ఎల్. హెచ్.పీ. వాసుపల్లి. అరుణలు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి యొక్క ముర్రిపాలు ఎంతో శ్రేయస్కరమని. తల్లిపాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని , నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో ఉపయోగమని రోగ నిరోధక శక్తిని పెంచుతుందని బాలింతలు గర్భిణీలు ఈ విషయాన్ని గ్రహించాలని వారన్నారు, అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, గర్భిణీలు మంచి బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీలు రక్తహీనత సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. బాలింతలు అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల బిడ్డకు సమృద్ధిగా పాలు అందుతాయి అన్నారు. ఈ విధంగా తల్లిపాల ప్రాముఖ్యత మరియు పౌష్టికాహారం వల్ల కలిగే ఉపయోగాలను గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ టీచర్లు మరియు వైద్య సిబ్బంది ఎం .ఎల్ .హెచ్ పీ లు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్బూరు పీ.హెచ్.సీ వైద్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పీలు సిహెచ్ నాగమణి, కె. భాగ్యవతి, ఆశా కార్యకర్త వి. పద్మ, అంగన్వాడీ టీచర్ కె. కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలి

పాడేరు, ఆగస్టు, 3, ప్రభాతవార్త

పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024-2025విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న ముఖ్యంగా వెబ్ ఆప్షన్స్ లో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొన్న వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవడానికి వీలుకాని పక్షంలో వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవడానికి కళాశాల ఆఫీసును సంప్రదించవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనమిచిట్టిబ్బాయి ఒక ప్రకటనలో తెలియజేశారు. వెబ్ ఆప్స్ ను పెట్టుకోవడానికి ఈ నెల 5 వ తేదీ లోగా చివరి తేదీ అని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## నాగాపురంలో సిసి రోడ్ నిర్మాణానికి కొలతలు

గొలుగొండ ఆగస్టు, 3, ప్రభాతవార్త



సిహెచ్ నాగపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం మాజీ సర్పంచ్ కొలగాన రామారావు ఆధ్వర్యంలో కొలతలు నిర్వహించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతమ నిధుల నుండి పది లక్షల రూపాయలు సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో కూనిశెట్టి గవరరాజు ఇంటి వద్ద నుండి ఉప్పులూరి గోపాలం ఇంటి వరకు సిసి రోడ్ నిర్మించేందుకు తీర్మానించామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఈ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాల గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక, ఆగస్టు, 3, ప్రభాతవార్త

హిందూస్తాన్ షిప్ యార్డ్ వాల్ చంద్ విగ్రహం వద్ద ఎఐటీయూసీ గోడపత్రికను రాష్ట్ర నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ,బూసి వెంకటరావులు ఆవిష్కరణ చేసారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సత్యాంజనేయ మాట్లాడుతూ 2024 సెప్టెంబర్ 1 2 3 తేదీలలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ గురజాడ కళాక్షేత్రంలో ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలు జరుగుతున్నాయని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఏఐటిసి నాయకులు అనుబంధ సంస్థలు కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని,కార్మిక చట్టాలను కాపాడాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ షిప్ యార్డ్ నాయకులు మధుసూదన రావు, శ్రీనివాస్,సిపిఐ నాయకులు గుడాల రాంబాబు,నూనెల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## సున్నం రాజయ్య ఆశయాలను సాధిస్తాం

ఎటపాక, ఆగస్టు, 3, ప్రభాతవార్త

అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 4వ వర్ధంతి సభ ఎర్రబోరులో ఇరప సత్యం అధ్యక్షతన జరిగింది. తొలుత సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి ఐ వి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా సేవ చేస్తూ, పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకా అర్జున్, పి.బాలకృష్ణ, బుద్ధుల భద్రయ్య, జి హుస్సేన్, సోయం వీరమ్మ, పొడియం రత్తమ్మ, బండారు స్టాలిన్, నూతలపాటి సుధాకర్, తోట శ్రీను, పసుపులేటి ప్రవీణ్, తాటి అశోక్, పి రాంబాబు పాల్గొన్నారు

## బొత్స సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన అల్లూరి జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, ఆగస్టు, 3, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు సీనియర్ నాయకులు ,బొత్స సత్యనారాయణ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం విశాఖలోని ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్సీ గెలుపుకు తన వంతు కృషి చేస్తానని భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు.

## కుమ్మరిపుట్టు గెడ్డపై వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలి



ముంచంగిపుట్టు, ఆగస్టు, 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజన కోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామానికి ఆనుకుని ఉన్న మత్స్య గడ్డపై వంతెనను వెంటనే నిర్మించాలని, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు గెడ్డ దాటేందుకు ఫైబర్ బోట్లు తక్షణమే ఐటీడీఏ ద్వారా అందించాలని శనివారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల గిరిజనులు చెక్క బోట్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కొర్ర త్రినాధ్,ఎస్.గాసి రామ్ దొర, ఎంఎం శ్రీను మాట్లాడుతూ జోలపుట్టుడ్యామ్ లో వర్షపు నీరు నిండడంతో గెడ్డ ఉధృతి పెరగడంతో కుమ్మరి పుటు గెడ్డ దాటలేక 14 గ్రామాల ప్రజల రాకపోకలు స్తంభించి పోయాయి,ఇదే ప్రాంతంలో గత 20 సంవత్సరాల కాలంలో 15 మంది గిరిజనులు,ఒక ఉపాధ్యాయుడు మృతి చెందారని వారన్నారు. అధికారులు స్పందించి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని,ముందుగా ఫైబర్ బొట్లు ఐటిడిఎ ద్వారా పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులకువిజ్ఞప్తి చేస్తున్నారు.,లేదంటే 14 గ్రామాల ప్రజలను కలుపుకొని పోరాటం చేయక తప్పదని వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సంఘం నాయకులు పి.భీమరాజు,పి.రామదాసు, కె.బాలు గ్రామస్థులు పి.దొన్నో,వి.భగత్,వి. పొదలం తో పాటుగా అధిక సంఖ్యలో ప్రజలు హాజరైయ్యారు.

## డాక్టర్ రవికిరణ్ సత్కరించిన "కొప్పిశెట్టి"

నక్కపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త



అత్యధికంగా ఆపరేషన్ విషయంలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఈ విషయంలో నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వైద్యులు రవి కిరణ్ లను టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు ఆసుపత్రి వర్గాలు ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయిలో డాక్టర్ రవి కిరణ్ ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రస్థాయిలో అత్యధికంగా ఆపరేషన్లు చేసే విషయంలో చూపించిన చొరవ వలన ఈ గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందని వెంకటేష్ అన్నారు. ఇటువంటి వైద్యులు మన ఆసుపత్రిలో పనిచేయడం గర్వకారణమని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి శిరీష వైద్యుల అనూష, మౌనిక, జమీమా ,ఈశ్వర, ప్రసాద్ ,లోహిత, శిరీష ,భవాని, ఇసాక్, ఫార్మసిస్ట్ ఇమామ్ తదితరులు ఉన్నారు.

## అఖిల భారత ఆదివాసీ వికాస్ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశానికి ఏపీ బృందం



అరకులోయ, ఆగస్టు, 3, ప్రభాతవార్త

న్యూఢిల్లీ లో ఆదివారం జరగనున్న అఖిల భారత ఆదివాసి వికాస్ పరిషత్ జాతీయ కార్యవర్గ సమావేశానికి ఏపీ బృందం తరలి వెళ్ళింది. ఈ మేరకు శనివారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనక సింహాచలం, ఉమ్మడి విశాఖ జిల్లా ప్రతినిధులు కోడా సింహాద్రి, అల్లూరి జిల్లా ప్రతినిధి వంతల రామన్న, మన్యం జిల్లా అధ్యక్షులు పువ్వల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జయసింహ, రాష్ట్ర యూత్ అధ్యక్షులు గుంట దేవిడ్ రాజు, విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు మజ్జి నారాయణరావు ఏపీ బృందం తరపున వెళ్తున్నట్లు వారు తెలిపారు.

## మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహనా సదస్సులు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, ఆగస్టు, 3, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల వినియోగంపై సమాజంపై దుష్ప్రభావాలపై ప్రజలు, విద్యార్థుల్లో చైతన్యం కలిగించడానికి అవగాహన సదస్సులు నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ విద్యా సంస్థలను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఆగస్టు 15 వతేదీలోగా మూడు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ, ఐటిడి ఏ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాప్రాధికార సంస్థ కార్యదర్శి సూచనల మేరకు సంబంధిత అధికారులకు శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. గిరిజన మహిళలు లీగల్ సెల్ అథారిటీ అందిస్తున్న ఉచిత న్యాయ సలహాలు సూచనలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఉమ్మడి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషిచేయాలి : ఎంపి సిఎం రమేష్

అనకాపల్లి, ఆగస్టు, 3, ప్రభాతవార్త

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి అంతా కృషి చేయాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కోరారు. ఉమ్మడి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తరుపున అభ్యర్థి ఎంపికకోసం నిర్వహించిన ఉమ్మడి కూటమి నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనకాపల్లి తన క్యాంపు కార్యాలయంలో బీజేపీ, టీడీపీ, జనసేన ముఖ్యనేతలతో సీఎం రమేష్ భేటీ అయ్యారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఈ నెల 6 న నోటిఫికేషన్ విడుదలవుతున్న సందర్భంగా ఈ సమావేశానికి అత్యంత ప్రాముఖ్యత ఏర్పడిందన్నారు. ముందుగా అభ్యర్థి ఎంపిక పై నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేసి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొనతాల రామకృష్ణ,పంచకర్ల రమేష్ బాబు, కేఎస్ ఎన్ రాజు, బండారు సత్యనారాయణ మూర్తి, సుందరపు విజయ్ కుమారు, టీడీపీ ,బీజేపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, పరమేశ్వరావు, కూటమి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బయ్యవరంలో వార్డు సభ్యుడు ఆత్మహత్య



కసింకోట, ఆగస్టు, 3, ప్రభాతవార్త

బిఐదేళ్ల నుంచి ఉన్న షాపు అక్రమం అంటూ వరుస రెవెన్యూ అధికారులు నోటీసులు ఇవ్వడంతో బిరెండుసార్లు ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిన వైసీపీ కార్యకర్త బాబురావు బినోటీసుల రూపంలో వేధింపులు ఎక్కువ కావడంతో శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు భార్య గొల్లవిల్లి దుర్గ శనివారం కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బయోవరంలోని జాతీయ రహదారి పక్కన గ్రామకంతం భూములో రెండు సెంట్లు స్థలంలో షెడ్ వేసి స్వీట్ స్టాల్ పెట్టుకొని జీవనం గడుపుతున్నామని ఆమె పేర్కొన్నారు. కోటమి నాయకుల ఒత్తిడి మేరకు రెవెన్యూ అధికారులు తమ సాపు పై నోటీసులు ఇవ్వడంతో మాస్తాపానికి గురై శనివారం తన భర్త గొలివెల్లి బాబురావు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆమె పోలీసులకు తెలియజేశారు. కసింకోట సిఐ వినోద్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## కృష్ణమహంతి చెరువును కాపాడండి



గాజువాక, ఆగస్టు, 3, ప్రభాతవార్త

గాజువాక మండల తుంగలం రెవెన్యూ పరిధి జీవీఎంసీ 69వ వార్డ్ నాతయ్య పాలెం గ్రామంలోని కృష్ణమహంతి చెరువు అక్రమార్కుల చేతులలో చిక్కుకుంది. చెరువును కప్పి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఇస్తానుసారం ఆక్రమించుకుం టున్నారు. సర్వే నెం 157లో 17ఎకరాలలో ఉన్న ఈ చెరువు ఒకప్పుడు వ్యవసాయ అవసరాలకు స్థానిక గ్రామస్తులు, రైతులు ఎంతోమంది దీని నుంచి నీరును ఉపయోగంచి వ్యవసాయం చేసుకొని జీవించేవారు. ఏంతో మందికి వ్యవసాయ ఆధారంగా ఉన్న ఈ సహజ సిద్దంగా ఏర్పడ్డ చెరువు పరిశ్రమలు రావడంతో కాలక్రమేనా వ్యవసాయం తగ్గడం తో ఆదరణ కోల్పోయింది. గతంలో దీనిపై కన్నేసిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమణకు పాల్పడ్డారు. స్థానికులు ఫిర్యాదు మేరకు గాజువాక మండల రెవెన్యూ అధికారులు స్పందించి చెరువును ఆక్రమణల చెర నుంచి రక్షించారు. ప్రస్తుతం మళ్ళీ చేరువును ఆక్రమించి వ్యర్థ పదార్ధాలతో నింపి రాత్రికి రాత్రే రహదారిని నిర్మించేసారు. దీనివలన స్థానికులు ప్రమాద బారిన పడే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు చెరువు నిండితే నీరు బయటకు పోయేందుకు ఉన్న కాలువ మొత్తం ఆక్రమించి వ్యర్థ పదార్ధాలతో రోడ్డు వేయడం వల్ల చెరువు ఉప్పొంగి పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే జరిగితే నాతయ్య పాలెం ఊరంతా మునిగి భారీ గా ప్రాణ,ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని తక్షణమే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు,పలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## పోలీసుల విధులకు అవరోధం కలిగిస్తే చర్యలే..



విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్, ఆగస్టు, 3, ప్రభాతవార్త

పోలీసుల విధులకు అవరోధం కలిగిస్తే చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు.. నగరంలో ఈ మధ్య పోలీసులపై జరిగిన దాడుల నేపథ్యంలో ఆయన ప్రకటన విడుదల చేసారు.. పోలీసులపై దాడులు , బెదిరింపులకు పాల్పడినా, అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. గత నెల 13వ తేదిన పికెట్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ పై మద్యం మత్తులో ఉన్న వ్యక్తి దాడికి పాల్పడ్డాడు .. దీంతో ఆ ఘటనలో ముద్దాయి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్టు పేర్కొన్నారు. అలాగే గత నెల జూలై 15 వ తేదిన మద్దిలపాలెం జంక్షన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు నిర్వహిస్తున్న పోలీసుల విధులు ఆటంకపరుస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుకు నిరాకరిస్తూ, బెదిరింపులకు పాల్పడిన ఐదుగురు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి 7 సంవత్సరాలు లోపు శిక్ష పడే అవకాశం ఉన్నందున 41(ఏ) నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు . గత నెల 29 వ తేదిన ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో తన భర్త ఇంటి వద్ద గొడవ చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు బ్లూ కోట్స్ విధులలో ఉన్న కానిస్టేబుల్ సిబ్బందితో అక్కడకు వెళ్లి సర్దిచెప్పే ప్రయత్నం చేయగా నిందితుడు నకుల్ ఫిస్ట్ తో సదరు కానిస్టేబుల్ ముఖం పై దాడి కి పాల్పడినట్టు తెలియపరు.. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్టు తెలిపారు.

## 9న కమిటీ కుర్రాళ్ళు సినిమా విడుదల : నిర్మాత నిహారిక కొణిదెల



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్ పి.శ్రీరాధాదామోదర్ స్టూడియోస్ బ్యానర్స్ పై రూపొందించిన చిత్రం కమిటీ కుర్రోళ్ళు యూనిట్ శనివారం విశాఖలో సందడి చేసింది. యదు వంశీ దర్శకుడు ఆగస్ట్ 9న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా శనివారం విశాఖలో ఒక హోటల్ జరిగిన ప్రెస్‌మీట్‌లో నిహారిక కొణిదెల మాట్లాడుతూ అనుదీప్‌దేవ్ వీనుల విందుగా సంగీతం అందించారన్నారు. సాయికుమార్ కీలకపాత్రలో కనిపిస్తారు అన్నారు. గ్రామీణ జాతర బ్యాక్ డ్రాప్‌తో కథ నడుస్తుందని అన్నారు. విశాఖలో ప్రమోషన్ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మీడియా సమావేశంలో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మన్యం రమేష్ చిత్రం నటీనటులు పాల్గొన్నారు.

## వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ కుశాల్ మెటర్నిటీ హెల్త్ ప్రాజెక్ట్

### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు





మధురవాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త

వాంబే కాలనీ మధురవాడ అంగన్‌వాడీ కేంద్రంలో వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ కుశాల్ మెటర్నిటీ హెల్త్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాం. గర్భిణీలు బాలింతలుకు తల్లిపాలు, శిశువుకు ఆరోగ్యం తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షింతం సంపూర్ణ పౌష్టికాహారం బిడ్డకు ముఖ్యంగా తల్లిపాలు ఇవ్వాలి బిడ్డకు కావల్సిన అన్ని పోషకాలూ విటమిన్స్ మినిరల్స్ ప్రోటీన్స లభిస్తాయి.కుశాల్ ప్రాజెక్టు కమ్యూనిటీ కోఆర్డినేటర్ కెవి పారవ్తి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎ.లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డా.జెసుశ్మిత, హెచ్‌వి ఎమ్ రాధ, మహిళా పోలీసు స్వర్ణకుమారి అంగన్‌వాడీ టీచర్స ఇందిరా హేమలత, విజయకుమారి, లక్ష్మి రమణమ్మ సన్మాసమ్మ, కనకదుర్గ పాల్గొన్నారు. సన్యాసమ్మ కనకదుర్గ పోల్గొన్నారు. అంగడివాడి ఆయాలు ఎన్ఎంలు, ఆశ వర్కర్స్ గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఆమోదయోగ్యంగా లేదు

### మహానాడు జాతీయ అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఆమోదయోగ్యంగా లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. ఈమేరకు విశాఖలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ తీర్పు ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమని రాజ్యాంగానికి లోబడి సుప్రీంకోర్టు తీర్పులిస్తుందా అని ఆమె ప్రశ్నించారు. అసలు వర్గీకరణకు సంబందించిన కమిటీలో దళితులు ఉన్నారా అనే అనుమా నం కలుగుతుందన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న దళితులను వర్గీకరణ చేసి విడదీయటం ఆవేదనకు గురి చేస్తుందనానరు. ఈ అంశంపై రిజర్వేషన్లు పొందిన నాయకులు, అధికారులు వర్గీకరణకు వ్యతిరేక పోరాటం చేసిన వారు మాట్లాడకపోవడం ఏంటని నిలదీశారు. కేవలం స్వప్ర యోజనాల కోసం జాతిని తాకట్టు పెడతారా అని ప్రశ్నించారు. ఏదిఏమైనా వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అవసరమైతే మహోద్యం చేపట్టి ఎస్సీ వర్గీకరణను నిలుపుదలచేస్తామని మల్లేశ్వరి స్పష్టం చేశారు.

## విశాఖలో అడుగంటిపోతున్న భూగర్భజలాలను పరిరక్షించాలి : ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు

జగదాంబ, ఆగస్టు 3, ప్రభాతవార్త

విశాఖలో అడుగంటిపోతున్న భూగర్భజలాలను పరిరక్షించాలని ఉపకార్ ఛారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు ప్రభుత్వాన్ని కోరారు. విచక్షణారహితంగా వందల అడుగుల బోర్లు తవ్వేయడం వలన ముడసర్లోవ వంటి జలాశయాల్లోని భూమి అడుగుపొరల జలాలు కూడా ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం ఉదయం విశాఖలో ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరిలోవ, ముడసర్లోవ వంటి ప్రాంతాల్లో వందలవేల అడుగులబావులు తవ్వేయడం వలన నీటి జలాలు ఆరిపోతున్నాయన్నారు. భూగరభజలాలు పూర్తిగా ఇంకిపోకుండా ఉండేదందుకు వీలుగా ఇంకుడు గుంతల ద్వారా భూమిఅడుగు పొరల జీవాలన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. జలాశయం వంటిర పాంతాల్లోకూడా నీరు భూమిలోకి ఇంకిపోవడం వలన విశాఖ నగరంలోని కొన్ని సందర్భాల్లో ప్రతీరోజు కుళాయి నీరు విడుదల చేయలేని పరిస్థితులు కూడా వస్తున్నాయన్నారు.దానికోసం ప్రభుత్వం పరిమితి తాటి తవ్విన బోరుబావులను నియంత్రించాలన్నారు. అదే సమయంలో ఆసుపత్రులు, కమర్షియల్ కాంప్లెక్సులు, ప్రతీ ఇంటివద్ద ఇంకుడు గుందలు ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలకు మళ్ళీ తిరిగి జీవం వస్తుందన్నారు. జలాశయాల ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేయడంతోపాటు చెట్టునునాటాల్సిన అత్యవసర పరిస్థితి విశాఖలో వచ్చిందన్నారు. దానికోసం జివిఎంసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్టు ద్వారా భూగర్భజలాలు అడుగంటి పోతున్న పరిస్థితిపై ప్రజల్లో చైతన్యంతో పాటు అవగాహన కార్యమ్రాలుచేపడతామని జలాశయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి నిత్యం నీటితో కళకళ లాడేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అందులో పేరుకు పోయిన పూడికను తొలగించాలన్నారు. అక్కడ పార్కులు అభివృద్ధి చేసి మొక్కలను నాటి తద్వారా శివారు ప్రాంతాలను కాలుష్యం నుంచి కాపాడాలని కోరారు.

## పెదమడక అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు




అగనంపూడి, ఆగస్టు 3, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు పెదమడక అంగనవాడి సెంటర్లో తల్లి పాలు వారోత్స వాలు ఆగస్టు 1నుంచి 3వ తారీఖు వరకు జరుగు వారోత్స వాల సందర్భంగా ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్స హించాలని బిడ్డ పుట్టిన తర్వాత తల్లి నుంచి మూడు రోజులపాటు అదే తల్లిపాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించడం తప్పనిసరి అని అన్నారు. అంగన్వాడీ సెంటర్ వర్కర్ కె.పైడితల్లి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 85వ వార్డు టీడీపీ ఇంచార్జి గంతకోరు అప్పారావు జనసేన పార్టీ నాయకులు మొఆటూరు వెంకటరమణ మదుగుల రాము పెదమడక ఎంపీపీ పాఠశాల ఉపాధ్యా యులు డి.శ్రీనివాసరావు ఎం.నాగమణి, సరోజిని అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 39వ వార్డులో ఒక గృహానికి హౌస్‌టాక్స్, కరెంటు ఇవ్వాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాలు

అల్లిపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో గత ఐదు సంవత్స రాలుగా కనీసం హౌస్ టాక్స్ బుక్కు, గాని కరెంటుకు గాని నోచుకోని 39వ వార్డులోని ఒక గృహానికి దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వెనువెంటనే ఇంటి పన్ను బుక్కు, ఇవ్వడం జరిగింది. శనివారం 39వ వార్డు వాసులకు వంశీకష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా బుక్కు హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది. వంశీకృష్ణ యువసేన అధ్యక్షుడు జనసేన యువ నాయకులు రాజీవ్ గౌడ్‌యాత, 39వవార్డు నాయకులు సీనియర్ నాయకులు పోలవరం శ్రీనివాస్, దొడ్డిరాజుమాధవి పాల్గొన్నారు.

## ఎన్నికలల్లో హామీపై విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లు : మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు



రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త

గడుఒకుర్తి పంచాయితీ దోనెలపాలెం గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థుల విజ్ఞాపనపై ఎన్నికల్లో సమస్యను పరిష్కరిస్తామని అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి హామీ ఇచ్చారని మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. శనివారం విద్యుత్ స్థంబాలకు ఏర్పాటు చేసి లైను పనులు పూర్తి చేసి కనెక్షన్‌లు ఇచ్చినట్లు పెద్ధిరాజు అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, దూసరపాము యంపిటిసి నల్లా సత్యనారాయణ, ముర్ల వీరబాబు,అంకం రవికుమార్, నమ్మి అప్పారావు, రెడ్డి రమణ, పడాల చిన్నబ్బాయి, వెలిశెట్టి భద్రం పాల్గొన్నారు.

## వాతావరణం అనుకులిస్తే రవాణా పునరుద్ధరిస్తాం



చింతూరు ఆగష్టు3 ప్రభాతవార్త

చింతూరు నుండి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యస్.హెచ్.326, విజయ వాడ -జగ్దల్‌పూర్ జాతీయ రహదారి ఎన్.హెచ్.30 రహదారుల నిర్మాణాన్ని శనివారం విజయవాడకు చెందిన ఆర్ అండ్ బిఎన్.హెచ్.సర్కిల్ ఎస్.ఇ.టి.సత్యనారాయణ పరిశీలించారు. గత నెల 14 నుంచి భారీ వర్షాల కారణంగా రహదారుల నిర్మాణానికి తీవ్రంగా ఆటంకం ఏర్పడటం, గోదావరి- శబరి నదులకు వరదలు సంభవించటంతో రెండు జాతీయ రహ దారులు నీటమునిగి నాలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు స్ధంభించాయి. శనివారం పూర్తి స్ధాయిలో వరద ఉధృ తి తగ్గి చింతూరు-ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి బయటపడింది. దాంతో అధికారులు హుటాహుటిన చింతూరుకు తరలివచ్చి రహదారులను పరిశీలించారు. జూలై 14 నుంచి చింతూరు- ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి నీటమునగటంతో ఎపి-ఒరిస్సా మధ్య రాకపోకలు నిలిచిపోయి 19 రోజులు అయ్యింది. వరదల్లో జాతీయ రహదారి కొట్టుకోని పోయిన ప్రదేశాన్ని అధికారులు పరిశీలించారు.వరదల తరువాత చేపట్టాల్సిన పనుల గురించి గుత్తేదారు సంస్ధ ప్రతి నిధులకు ఇంజనీరింగ్ అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఎస్.ఇ.సత్యనారా యణ వెంట విశాఖపట్నంకు చెందిన ఆర్‌అండ్‌బి ఎన్.హెచ్. డివిజన్ ఇ.ఇ.ఈ.శ్రీనివాస్, కాకినాడ ఎన్.హెచ్, సబ్‌డివిజన్ డి.ఇ.ఎల్.ఎస్. సుబ్రమణ్యం, ఎ.ఇ.పి.బి.చక్రవర్తి, గుత్తెదారుసంస్ధ ప్రతినిధులు రామకృష్ణ, నాగారాజు ఉన్నారు.

## వరద బాధితుల సమస్యలు పరిష్కరించండి

### పురంధేశ్వరికి వినతి పత్రం ఇచ్చిన బీజేపి నాయకులు

చింతూరు/కూనవరం ఆగష్టు3 ప్రభాతవార్త



బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరిని విలీన మండలాల బిజేపి నాయకులు శనివారం రాజమండ్రిలో కల్సి పోలవరం ముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పోలవరంకు కేంద్రం కేటాయించిన రూ.12వేల కోట్ల పోలవరం నిర్వాశితుల కోపం అధిక మొత్తాన్ని వెచ్చించాలని, ప్రతి నిర్వాశిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆమెను కోరారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మీ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేలా చూస్తానని, వరదలతు తగ్గిన తరువాత కూటమి నాయకులతో కల్సి ముంపు మండలాల్లో పర్యటిస్తానని ఆమె హామి ఇచ్చినట్టు నాయకులు తెలిపారు. పురందేశ్వరిని కల్సిన వారిలో బిజేపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు,కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల బిజేపి అధ్యక్షులు రమణారెడ్డి. నోముల నర్సింహారావు, కొండలరావు, బోజ్జిరెడ్డి, స్వప్నకుమారి తదితరులు ఉన్నారు.

## ఆంధ్ర రిజర్వాయర్ నీరును విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి



మెంటాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండలంలో ఆంధ్ర రిజర్వాయర్‌లో నీరును మంత్రి సంధ్యారాణి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రిజర్వాయర్ పనులలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నాయని జరిగిన పనిని చేయని పనిని నమోదు చేసుకుంటూ 14 కోట్లు రూపాయలు పైచిలుకే ఖర్చయిందని ఇంజనీరింగ్ అధికారులు గిరిజన శాఖ మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నాకు మూడు రోజుల్లో ఏఏ పనులు మీరు చేశారు ఇంకా ఏఏ పనులు చేయలేదు తప్పనిసరిగా చెప్పాలని ఇంజనీరింగ్ శాఖాధికారులకు ఘాటుగా సమాధానం తెలిపారు. ఉన్న పాటున పది గ్రామ పంచాయతీ రైతులు ఆ సభ వచ్చి రైతులు ఎడమ కాలువ కుడికాలువ పనులు ఏమీ జరగలేదని బ్రిడ్జిలు వేశామని మీ ముందు చెప్పిన అధి రికార్డులకు పరిమితంగా కనిపిస్తాయని వాస్తవానికి ఒక్క బ్రిడ్జి కూడా వేయలేదని అక్కడ ఉన్న రైతులు ఎలుగెత్తి చెబుతున్నారు. ఇదిలా ఉండగా మంత్రి ఇంజనీరింగ్ అధికారులను రైతుల అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండని అడగంతో చేయలేని పనులు కూడా వాళ్ళ రికార్డుల్లో చదివి వినిపించడం అక్కడ మా పొలం వద్దే బ్రిడ్జి ఉందని మీరు ఎక్కడ చేశారని మంత్రి ఎదుట రైతులు నిలదీశారు. దానికి సమాధానం జెఈ ఈడి సమాధానం చెప్పలేన స్థితిలో ఉండిపోయారు. గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మూడు రోజుల్లో నాకు తప్పనిసరిగా మీరు ఏఏ పనుల చేశారో తెలుగులో క్షుణ్ణంగా నాకు వివరణ ఇవ్వాలని లేని పక్షంలో దీని మీద విచారణ చేసి ప్రభుత్వ అధికారుల దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని సమాధానం చెప్పారు. కనీసం కొంత అమైంట్ జంగిల్ క్లియరెన్స్ పెట్టినట్లయితే రైతులుచెప్పకుందురేమో కనీసం క్లియరెన్స్ కూడా చేయలేని పరిస్థితి ఏర్పందన్నారు. ఈ కార్యక్రమంలో మెంటాడ టీడీపీ పార్టీ అధ్యక్షుడు చలుమూరు వెంకట రావు, ముల్నాయుడు, అన్నవరం రెడ్డి ఆదినారాయణ, పడాల బొంగునాయుడు పాల్గొన్నారు.

## కలుపులను ఏరివేయాలి



బాడంగి, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండలంలోని రేజేరులో వరినాట్లు తరువాత కలుపు యాజమాన్యంలో భాగంగా నాట్లు వేసిన మూడు రోజుల్లోపు ప్రీ ఎమర్జెన్సీ కలుపునాసినిలు అయిన ప్రెటిలాక్లోర్, అక్వడయార్జిల్ పొడి ముందు వాడాలని వ్యవసాయ సహాయకుడుఏ వాడాడ సాయికుమార్ తెలిపారు. 3,8 రోజుల్లోపు అయితే పైరజోసలివ్యూరాన్ ఇథైల్ 80 గ్రామాలు ఎకరానికి వాడుకోవాలన్నారు. సిఫార్సు లు మేరకే కలుపు మందులు వినియోగించాలన్నారు.

## తుమ్మికాపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



గజపతినగరం, ఆగస్టు 3 ప్రభాతవార్త : తల్లిపాలుతోనే శిశువులకు మెరుగైన ఆరోగ్యం సొంత మవుతుందని అంగన్‌వాడీ బోధకురాలు సుభాషిణి అన్నారు. మండలంలోని తుమ్మికా పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లి పాల వారోత్స వాలు నిర్వహించారు. ఐసిడిఎస్ పిఓ నాగమణి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ శకుంతలమ్మ పర్యవేక్షణలో తల్లి పాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎపిజిఇఎ నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడుగా వీరన్నదొర



నెల్లిమర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) నెల్లిమర్ల తాలూకా శాఖ అధ్యక్షుడుగా పి.వీరన్నదొర ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఈ కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. సంఘం కార్యదర్శిగా తాడుతూరి శివప్రసాద్, సహాధ్యక్షులుగా డాక్టర్ జి.చక్ర వర్తి, కోశాధికారిగా ఎం.మురళీమోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి.వెంకటరావు, ఉపాధ్యక్షులుగా కె.విజయలక్ష్మి, బి.ఉమ, జి.పద్మగౌరి,జె.వేణుబాబు,జెవి లీల, ంయుక్త కార్యదర్శిలుగా బి.ఎ.వెంక టేశ్వరరావు, ఎం.చిన్నారావు, కె.శ్యామ్‌కుమార్ యాదవ్,సౌజన్య, జి.కృష్ణవేణి ఎన్నికయ్యారు. ఎన్నికయిన నూతన కార్యవర్గంతో ముఖ్యఅతిధిగా హాజరైన సంఘం జిల్లా అధ్యక్షుడు కంది వెంకట రమణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఎన్నికకు పరిశీలకుడుగా లెంక సత్తిబాబు, ఎన్నికల అధికారిగా ఎన్.వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

## ఎస్పీ మాధవ రెడ్డిని కలిసిన విరేష్‌దేవ్



కురుపాం, ఆగస్టు 3 ప్రభాతవార్త : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విరేష్‌చంద్ర శనివారం కలిశారు. గంజాయి వినియోగం రవాణా అణచివేతకు అక్రమ మద్యం అమ్మకాలు అరికట్టడంలో ఉక్కుపాదం మోపాలని కోరారు. తనవంతు కృషి చేస్తానని ఎస్పీ తెలిపారు.

## గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



బొబ్బిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త : గిరిజనులు సీజనల్‌వ్యాదులపై అప్రమతంగా ఉండాలని ఎంపిడిఓ రవికుమార్ అన్నారు.శనివారం మండలం ఎరకందొరవలస డొంగురువలస, మోసూరు వలస గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు, మెడికల్‌క్యాంపు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈసీజన్‌లో మీరు మరగకాచిన నీరువాడాలని ఏమైన వ్యాదులు వస్తే వెంటనే డాక్టర్లును సప్రదించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై మీకు అవగాహన కల్పించడానికి మాసచివాల సిబ్బంది ఎప్పటికప్పుడు వచ్చి తెలియజేస్తామన్నారు. పిరిడి మెడికల్‌ఈఫీసర్ భరద్వాజ్ బొబ్బిలి సిహెచ్‌సి డాక్టర్ ఇఎన్‌టి కూడా హాజర్యారన్నారు. ఈఓ అర్‌డి అల్లుబాస్కరరావు పాల్గొన్నారు. అక్కడ ఉన్న ఎలిమెంటరీపాటశాలలో మధ్యహాన్నభోజనం పరిశీలించారు.

## శిశు మందిర్‌కి ల్యాప్‌టాప్ వితరణ



పాచిపెంట, ఆగస్టు 3 ప్రభాతవార్త : శిశుమందిర్ విద్యార్థులకు డిజిటల్ విద్యనభ్య సించేందుకు కమిటీ సభ్యులు నిర్ణయించి ఆ మేరకు అవసరమైన వాటిని సమకూర్చడంలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగా కమిటీ సభ్యులు స్థానికంగా ఉన్న సంబుమహంతి నారా యణ పట్నాయక్‌కు సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి విలువైన ల్యాప్‌ట్యాప్‌ను సంబు మహంతి నారాయణపట్నాయక్ దంపతులు నాగమణి కమిటీ సభ్యుల సమక్షంలో పాఠశాల ప్రధానా చార్యులు మరడాన సూర్యనారాయణ నాయుడుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దండి కొండలరావు, పాఠశాల కార్యదర్శి కామరాజు, దన్నాన తిరుపతిరావు, దుగ్గివలస ప్రహ్లాదకరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి



చీపురుపల్లి , ఆగస్టు 3 ప్రభాతవార్త : దర్మశాస్త్ర అయ్యప్ప సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చీపురుపల్లి శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ సమీపంలో సుమారు మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం జరపతలపెట్టిన శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ట్రస్టు సభ్యుడు ఎస్వీజి శ్రీనివాసరావు, కొంచార శ్రీనివాసరావు, ఎ.సన్యాసిరావు, అప్పికొండ ఆదిబాబు, వాసురెడ్డి, విష్ణుమూర్తి, గుడ్ల శ్రీనివాసరావు, దాసరి రవి బెల్లాల శ్రీను, ఏ పుండరీ మీసాల గొల్ల తదితరులు కోరారు. శనివారం వారు విలేర్లతో మాట్లాడారు సుమారు యాభై సెంట్లు స్థలాన్ని గంట్యాడ సీతరాజు విష్ణుమూర్తిలు దానం చేశారన్నారు. బారీ స్థాయిలో నిర్మాణం జరుగుతున్నాయి. అయ్యప్ప స్వామి ఆలయంలో సుమారు 40 లక్షల రూపాయలు వ్యయంతో ఏకశిల మెట్ల విగ్రహాన్ని సాథపించనున్నామన్నారు. ఇప్పటి వరకు దాతల ద్వారా అందిన 70 లక్షల రూపాయలు నిర్మాణం జరిపినప్పటికీ నిర్మాణం పూర్తి కావడానికి మరిన్ని నిధులు అవసరమవుతాయన్నారు. దాతలు ముందుకు వచ్చి నిర్మాణం సహకరించాలని వారు కోరారు.

## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం



బలిజిపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో శని వారం సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర హాజరయ్యారు. స్థానిక ఎంపిపి గుడి వాడ నాగమణి అధ్యక్షత వహించి కార్యక్ర మాలు నిర్వహించారు. ముందుగా పంచాయతీశాఖ నుంచి అధికారులను అడుగుగా అక్కడి నుంచి సరైన సమాధానం రాకపోయేసరికి ఎమ్మెల్యే ఆగ్రహించారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏఈ మాట్లాడుతూ మా పనులు సక్రమంగా నిర్వహిస్తున్నాం తెలియపరచుగా లయన్‌మేన్ జీఎల్‌ఎంసి గ్రామాల్లో విధులు చక్కగా నిర్వహించడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహించారు. ఉన్న ప్రాంతాల్లో తొందరగా విద్యుత్ కెపాసిటీ పెంచాలని ఆదేశించారు. వీధిలో ఉన్నటువంటి విద్యుత్ తీగల స్తంభాలు అమర్చి గ్రామాలకు సేవ చేయాలని చెప్పారు. ఇరిగేషన్ ఏఈ పనితీరుపై సకాలంలో నీరు అందించడం లేదని సాగునీరు అందులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఆర్‌డిఎ సంబందించి నటువంటి పద్మాయవలస టీచర్ పల్లి ఉచివాలయం పరిధిలో ప్రసాద్ వాగ్వావాదానికి దిగారు. ఎమ్మెల్యే దీనికి నచ్చజెప్పారు. అధికారులందరికీ తదుపరి మావేశ్యానికి వచ్చేసరికి సరైన నివేదికలు తేవాలని చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలం మారుతున్న బట్టి మనం మారాలి అని పాత పద్దతులు అవలంబిచిందుకుంటా కొత్త విధానాన్ని అమలుపరచాలన్నారు. సోలార్ విద్యుత్ త్వరలో తీఉకొస్తామన్నారు. దీనిని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. మండల తహశీల్దార్ పనితీరు బాగా లేదని సర్పంచ్‌లు ఎంపిటిసిలు ఈ సమావేశంలో జడ్పీటీసీ రవి మాట్లాడుతూ మురగడం గ్రామంలో విఏఓను తొలగించడంపై వెలుగు ఏబిఎన్ ఉమామహేష్‌ను అడుగుగా ఎమ్మెల్యే దాని విషయాన్ని పక్కన పెట్టండి మీరు గతంలో ఇలా చేశారని నెపంతో తోసిపుచ్చారు. సమావేశానికి జడ్పీటీసీ అలజంగి రవికుమార్, వైస్ ఎంపిపి సాయిరాం, ఎంపిడివో రమేష్‌నాయుడు, తహశీల్దార్ జనార్థన్ వివిధ శాఖల నుంచి వచ్చినట్లు అధికారులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పథకాలు అమలుకు బ్యాంకర్లు సహకరించాలి



చీపురుపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త : మహిళా సంక్షేమ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొనుటకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా డిఆర్‌డిఎ పిడి కె.సావిత్రి అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక స్టేట్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో జిఎంఎల్‌బిసి సమావేశానికి స్థానిక వెలుగు ఏపిఎం చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వివి రమణమూర్తి ఆధ్వర్యంలో సమీక్ష జరిపిన అనంతరం ఏపిడి సావిత్రి ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు సంబందించి శతశాతం లక్ష్యాలు సాధించాలన్నారు. జిల్లాలో గల 40 వేలు 400 డ్వాక్రా సంఘాలకు సంబందించి ఆయా సభ్యుల జమలు వాయిదాల చెల్లింపులు ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకత పాటిస్తున్నట్లు ఏపిడి సావిత్రి తెలిపారు. సంఘ సభ్యులు వారి అవసరాల మేరకు పిఎంఈజిపి సీఎం ఎపిఆర్ రుణాలను మంజూరు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడిఎస్ కోటేశ్వరరావు, చీపురుపల్లి గరివిడి, మెరకముడిదాం ఎంపిడిఒలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

## వయనాడ్ వరద బాధితులకు ఒక ఇల్లు నిర్మిస్తా

### - పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ



గరివిడి, ఆగస్టు 3 ప్రభాతవార్త : కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లా వరద బాధితులకు తనవంతు ఒక ఇంటిని రాజీవ్ నివాస్‌పేరుతో నిర్మిస్తామని పిసీసీ మాజీ ప్రదాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ వెల్లడించారు. ఈ మేరకు ఈ మేరకు పీసీసీ చీఫ్ షర్మిల రెడ్డికి విన్నవించారు. ఎఐసిసి ప్రదాన కార్యదర్శి రాయబేరెలి లోక్‌సభ సభ్యుడు రాహుల్‌గాంధీ వయనాడ్ వరద బాధితులకు వరద ఇళ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించిన నేపథ్యంలో తాను కూడా ఒక ఇంటిని సొంతంగా నిర్మించనున్నట్లు జమ్ము పేర్కొన్నారు. గతంలో డెహ్రాడూన్ వరదల సమయంలో పాతిక వేలు విలువైన వాటర్ ప్లాంట్ అందించామని ఆయన పేర్కొన్నారు. జమ్ము దయార్థ హృదయానికి సేవా తత్పరతకు పలువురు అభినందిస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు కృషి : ఎమ్మెల్యే



భోగాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త : ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మొదటి రోజు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉనన ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని వీలైనంత మేరకు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరణ



గజపతినగరం, ఆగస్టు 3 ప్రభాతవార్త : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం శనివారం సిపిఎం పార్టీ నాయకులు గజపతినగరం మెయిన్ రోడ్డులో విరాళాలు సేకరణ చేపట్టారు. ప్రతి దుకానం వద్దకు వెళ్ళి సహాయ నిధులు కోసం అభ్యర్థించినా వ్యాపారస్తులు సానుకూలంగా స్పందించి తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సిపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి.లక్ష్మి మాట్లాడుతూ నిధులు సేకరణకు తమవంతు సహాకారం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తక్షణమే కేంద్ర విపత్తుగా ప్రకటించి తగినంత సహయ కేంద్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీను, పార్ట నాయకులు హరికృష్ణ, వేణి, రాము, లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

## మత్తులో యువత భవిష్యత్‌ను చిత్తు చేసుకోవద్దు



చీపురుపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త : గంజాయి మత్తులో పడి యువత వారి భవిష్యత్ లను నాశనం చేసుకోవద్దని చీపురుపల్లి జడ్జి వై.ప్రేమ లత కోరారు. శనివారం న్యాయ సేవా సదస్సు ఆధ్వ ర్యంలో శ్రీ వెంకటరమణ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపైన అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జడ్జీ ప్రేమలత ముఖ్య అతిధిగా పాల్గొని యువతకు సందేశం ఇచ్చారు. గంజాయి మొత్తులో పడి యువత వారి జీవితాలను నాశనం చేసుకోవడం వల్ల వారిపై ఎన్నో ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రదాన సమస్య మాదకద్రవ్యాలని అన్నారు. గంజాయి మత్తుకు బానిసలు కాకుండా మాదక ద్రవ్య నిరోధక చట్టంలో దోషులు కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై యువత కూడా దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్ఐ కె.కిరణ్‌కుమార్‌నాయుడు, సీనియర్ న్యాయవాది నాగభూషణరావు, న్యాయవాదులు త్రినాద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పారసాంలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



నెల్లిమర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండలంలోని పారసాం గ్రామంలో శనివారం సాయంత్రం స్వర్గీయ సంగంరెడ్డి జగదీష్ మెమోరియల్ జిల్లా స్థాయి డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంగం రెడ్డి జగన్నాథం లాంఛనంగా ప్రారంబించారు. అంతకు ముందు స్వర్గీయ జగదీష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొద్ది సేపు మౌనం పాటించారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు జరుగనున్నాయి. ఆదివారం రాత్రి ముగుస్తాయి.ఈ కార్యక్రమంలో స్వర్గీయ జగదీష్ కుటుంబీకులు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు, గ్రామస్తులు, సాయి యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్




విజయనగరం, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలోని ఎస్.సి, ఎస్.టిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాధితులకు అండగా నిలుస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హామీ ఇచ్చారు. ఎస్.సి కాలనీలకు తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా జిల్లాలోని ఎస్.సి కాలనీలను పరిశీలించి, తాగునీటి సదుపాయం ఉన్నది లేనిది మూడు వారాల్లో తమకు నివేదిక అందజేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. గత సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై తీసుకున్న చర్యలను, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి బి.రామనందం ముందుగా వివరించారు. అనంతరం జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అనధికార సభ్యులు కమిటీ ముందుంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎస్సిలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి మోనటరింగ్ కమిటీ దృష్టికి తీసకొస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 10 నుంచి ఈ ఏడాది జూన్ 30 వరకు జిల్లాలో మొత్తం 66 ఎస్.సి, ఎట్.టి అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో 41 కేసుల్లో దర్యాప్తు కొనసాగుతోందని తొమ్మిది కేసులు ట్రయిల్‌కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని, 16 కేసులను రిఫర్ చేయడం జరిగిందని వివరించారు. అట్రాసిటీ కేసుల్లో వీలైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్.డి అనిత, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, సోషల్ వెల్ఫేర్ డిడి బి.రామానందం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, కమిటీ అధికార సభ్యులు జిల్లా బిసీ సంక్షేమాధికారి సందీప్‌కుమార్ సుష్మా పిడి సుధాకరరావు, మత్స్యశాఖ డిడి నిర్మలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



పాచిపెంట, ఆగస్టు 3 ప్రభాతవార్త : పాచిపెంట పోలీస్టేషన్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ శనివారం చేశారు. ఈ సంద ర్భంగా స్టేషన్‌లోని రెసెప్షన్ కేంద్రం రికార్డుల నిర్వహణ ప్రాపర్టీ భద్రపరిచే గదులు, పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు, పనితీరుపై ఆరాతీశారు. పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గంజాయి, నాగుసారా అక్రమ రవాణాలు అరికట్టాలని అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం స్టేషన్ చుట్టుపక్కల పరిసరాల పర్యవేక్షిస్తూ భద్రత ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకుని అధికారులకి తగు సలహాలిచ్చారు. సాలూరు పట్టణ సిఐ సి.హెచ్.వాసునాయుడు, సాలూరు రూరల్ సిఐ జి.బాలకృష్ణ, పాచిపెంట ఎస్ఐ నారాయణరావు, సిబ్బంది హాజరయ్యారు.

## ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ



కురుపాం, ఆగస్టు 3 ప్రభాతవార్త : పాఠశాలలకు వస్తు రూపేణ ధర రూపేణ గతంలో చదువుకున్న విద్యార్థులు గ్రామస్తులు ఇవ్వటం జరుగుతుందని ఉద్యోగరీత్యా వచ్చి ఇదే పాఠశాలలో రిటరై పాఠశాలపై తనకు ఉన్న అభిమా నాన్ని చాటుకున్నారు. కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత ప్రదానోపాధ్యాయులు పల్ల సింహచలం నాయుడు 20 వేల రూపాయలు మైక్‌సెట్‌ని బహూకరించారు. ఇదే పాఠశాలలో ప్రదానోపాధ్యాయినిగా రిటైరైన సింహచలంనాయుడు శనివారం ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయుడు సోమేశ్వరరావుకు మైక్‌సెట్‌ను అందజేశారు. భవష్యత్‌లో పాఠశాలకు ఎటువంటి అవసరాలున్నా తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు కర్రి ఉమామహేశ్వరరావు, బుజ్జి పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన : ఎంవిఐ



సాలూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త : సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంకా ఏపిటిడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో శని వారం ఉదయం మాబార్ వహికల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఎస్.ప్రసాద్ రహదారి భద్రతపై తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ అలాగే కారులో ప్రయాణం చేసినప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. అంతేకాకుండా డ్రంక్ డ్రైవ్ చాలా ప్రమాదకరమని లెసెన్స్‌లేకుండా వాహనాలు నడపడం చట్టపరంగా నేరమని పలు విషయాలను సూచించారు. అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.కాశీనాయుడు, సిఎంఒ పి.నారాయణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణిని కలిసిన ఎస్పీ మాధవరెడ్డి



సాలూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో మహిళా శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నివాసం వద్ద ఉన్న క్యాంప్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహూకరించారు. అనంతరం మంత్రి సంధ్యారాణి జిల్లాలో గంజాయి అలాగే శాంతిభద్రతుల నియంత్రణపై ఎస్పీ మాధవరెడ్డితో కొంతసేపు చర్చించారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే లోకం



నెల్లిమర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త : ఎంఎల్ఏ లోకం నాగమాధవి శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రదాన కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆమె పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం ప్రజలకు అందుబాటులో ఉండి వినతులు స్వీకరించారు. వినతులతో పాటు వారితో మాట్లాడి సమస్యల సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆమె వినతులు స్వీకరణ కార్యక్రమాన్ని ఈ నెల 4వ తేదీ ఆదివారం కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆమె భర్త, జనసేన నాయకుడు లోకం ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

గరివిడి, ఆగస్టు 3 ప్రభాతవార్త : స్థానిక పశువైద్య కళాశాలలో శనివారం జాతీయ సేవా పథక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. విద్యార్థినీ విద్యార్థులు అద్యాపకులు ఉత్సాహంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. 54 మంది రక్తదానం చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కువ శ్రీను, చీపురుపల్లి సి.హెచ్‌సి వైద్యాధికారి ఝాన్సీ రాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వై.ఆర్.అంబే ద్కర్, డాక్టర్ ఇక్బాల్ తదతరులు వివరించారు.

## సీతయ్య ఫౌండేషన్ ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు



**కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సోంపేట మండల న్యాయసేవ సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు మరియు సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దు సర్వేశ్వరరావు, అడ్వకేట్లు ఎన్.విజయ్‌కుమార్‌లు శనివారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంను సందర్శించి అక్కడ ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులు, మానసిక వికలాంగుల స్థితిగతులు అడిగి తెలుసుకుంటూ వారికి అందుతున్న సేవలను పరిశీలించారు. వృద్ధులకు, మానసక వికలాంగులకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన సేవలు, హక్కులను వారికి తెలియజేస్తూ వృద్ధులు, దివ్యాంగుల న్యాయపరమైన సమస్యలు మా దృష్టికి తెస్తే వాటిని పరిశీలించి తగు న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తూ అభాగ్యులకు ఆదరించి ఆశ్రయం కల్పిస్తున్న సీతయ్య ఫౌండేషన్‌కు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.

## ఎస్సీ వర్గీకరణపై వీరఘట్టంలో నిరసన

**వీరఘట్టం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



ఎస్సీ వర్గీకరణలో సుప్రీంకోర్టు తీర్పును పునఃపరిశీలన చేయాలని కొన్ని కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా సర్వోన్నత న్యాయ స్థానం తీర్పును వెలువరించడం చాలా బాధాకర మని దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత ఉద్యోగ కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని వారంతా వాపోయారు. వర్గీకరణ వద్దు ఐకమత్యమే ముద్దు అంటూ నినాదాలు చేసి మానవహారంగా ఏర్పడి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో మాల నాయకులు అన్ను వెంకటరావు, దూసి శ్రీబాబు, జంపు ఉమామహేశ్వరరావు, రావాడ ప్రసాద్, జంపు శేఖర్, అంపిల్లి ప్రేమ్‌కుమార్, గొల్ల ఉమామహేష్, దూసి అనంతబాబు, అన్ను ప్రసాద్, దూసి విజయ రావు, దూసి తిరుపతిరావు, పక్కి రవి, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన నాయకులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెడితే కఠిన చర్యలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

బాల కార్మికులను పనిలో పెడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా బాలల రక్షణ విభాగం అధికారులు హెచ్చరించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.విజయ్‌కుమార్, మండలం మున్సిపాలిటీ పరిధిలో మెకానిక్ గ్యారేజీలు, బేకరీలలో తనిఖీలు నిర్వహించారు. బ్రెడ్స్ సంస్థ వలంటీర్ స్వాతి సమక్షంలో సామాజిక కార్యకర్త జనార్ధన్, హెల్ప్‌లైన్ కౌన్సిలర్ సునీత, ఎన్‌జీవో సభ్యులు చిరంజీవి, పోలీస్‌శాఖ నుంచి షరాగ్‌వుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం.. సామాజిక అవసరం

**రణస్థలం, ఆగష్టు 3 ప్రభాతవార్త :**



నేటి కాలంలో రక్తదానం సామాజిక అవసర మని జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు అన్నారు. మండల కేంద్రం జెఆర్‌పురం పంచాయతీలోని సీతంవలస గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ యువనాయకుడు ముద్దాడ రాజశేఖర్ జన్మదినం సంధర్భంగా శనివారం రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాల వల్ల రక్తలేమికి గురై మృత్యువుతో పోరాటం చేస్తున్న వారికి రక్తాన్ని అందివ్వడం ద్వారా అత్యంత విలువైన మానవ ప్రాణాలను కాపాడే భాగ్యం రక్తదాతలకు దక్కుతుందన్నారు. ఈ శిభిరంలో రక్తదానం చేసిన యువకులను వారు అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇదదాసుల తిరుపతిరాజు, వైద్యులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రేమ్ సభ్యులకు అత్యంత వేగంగా డెలివరీ చేసిన అమెజాన్

**టెక్కలి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

అమెజాన్ ప్రైమ్ ఇప్పుడు అదే రోజు 10 లక్షలకు పైగా వస్తువులను మరుచటి రోజు 40 లక్షలకు పైగా వస్తువులను డెలివరీ చేసింది. స్థిరమైన డెలివరీలు అందించడంలో తమ నిబద్ధతను శక్తివంతం చేసిందని ఆ సంస్థ ప్రతినిధి అక్షయ్‌సాహి చెప్పారు. భారతదేశం వ్యాప్తంగా కస్టమర్ల కోసం వేగవంతమైన, నమ్మకమైన మరియు సౌకర్యవంతమైన డెలివరీ ఆప్షన్స్ కోసం ఎన్నడూ లేనంత పెద్ద ఎంపికను ఆరంభించడానికి అమెజాన్ ఇండియా వినూత్నతను కొనసాగిస్తుందన్నారు. అంతర్జాతీయంగా ప్రైమ్ సభ్యులకు అదే రోజు లేదా మరుచటి రోజు 5 బిలియన్ వస్తువులకు పైగా 2023లో మా అత్యంత వేగవంతమైన వేగాలను చేరుకున్న తర్వాత ఈ ఏడాది ఆరంభంలో మేము సరికొత్త రికార్డ్ సృష్టించామన్నారు. భారతదేశంలో ఈ సంవత్సరం 2024 వరకు అన్ని ప్రైమ్ సభ్యుల ఆర్డర్స్‌లో సుమారు 50 శాతం ఐలైనర్స్ నుంచి బేబీ ఉత్పత్తుల వరకు, తోట పని ముట్లు నుంచి వాచీలు, ఫోన్లు వరకు అదే రోజు, మరుచటి రోజు లేదా అత్యంత వేగంగా చేరుకున్న ఉత్పత్తుల శ్రేణిలో ఉన్నాయి.

## ప్రెస్‌క్లబ్ భవన స్థలం కోసం ఎమ్మెల్యేకు వినతి



**పాతపట్నం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయించాలని కోరుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును స్థానిక విలేకర్లు వినతిపత్రం అంద జేశారు. ప్రెస్‌క్లబ్ భవనం లేక ఇబ్బంది పడుతు న్నామని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి తహశీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి విలేకర్లకు ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని గుర్తించి మంజూరు చేయాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో పోలాకి వెంకటరమణ, సూరబత్తుల చంద్రశేఖర్, కంచరాన రవి, రావాడ అశోక్‌కుమార్, గోపికృష్ణపట్నాయక్, సంతోష్‌కుమార్ పట్నాయక్, కొంచాడ కృష్ణ భగవాన్, తమ్మిరెడ్డి జగన్, కూర్మాపు రామారావు తదితరులు ఉన్నారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న మాజీ మంత్రి సీదిరి

**కాశీబుగ్గ, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



పలాస నియోజకవర్గం పరిధిలో పలు పరామర్శ కార్యక్రమాల్లో పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొ న్నారు. ఇటీవల అనివార్య కారణాల వల్ల మృతి చెందిన పెంటిభద్ర గ్రామానికి చెందిన సవర ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలాస మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొర్రె వేణు తల్లి గొర్లె పద్మావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మందస మండలం మందస పంచాయతీ సర్పంచ్ తల్లి చెరుకుపల్లి పోలమ్మ అకాల మరణం చెందడంతో పార్టీ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను అరికట్టాలి : ఎఐవైఎఫ్ డిమాండ్




**రణస్థలం, ఆగష్టు 3ప్రభాతవార్త**

మారక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్ని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రం జెఆర్‌పురం జాతీయ రహదారిపై ఎఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో శనివారం మారక ద్రవ్యాలను అరికట్టాలని మానవహారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ప్రాంతాల ద్వారా మత్తు పదార్థాలను తరలిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతున్న పూర్తిస్థాయిలో నిలువరించే పరిస్థితి లేదని వారన్నారు.

## సీసీ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు



**వీరఘట్టం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాలతో శనివారం అధికారులు తెలుగుదేశం పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రహదారులను పరిశీలించి అంచనాలను వేశారు. ఈ మేరకు స్వామి థియేటర్ సెంటర్ నుంచి ఆర్అండ్ బంగ్లా వరకు, ఎస్సీ కాలనీ, సెగిడివీధి నుంచి పొల్లరోడ్డు వరకు, కర్రల డిపో నుంచి స్మశాన వాటిక రహదారి, ఎగుడుదిగుడు రోడ్డు నుంచి తెలగవీధి వరకు దుర్గపేట, మందీరపు వీధులతో పాటు మేదరవీధి నుంచి కురాకుల పాఠశాల వరకు సీసీ రోడ్లు నిర్మానానికి గత ఐదు సంవత్సరాలుగా రహదారులకు నోచుకోకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆదేశాలతో అధికారులు రహదారుల కొలతలు వేసి నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, రాయపల్లి రత్నాకర్, తూముల రమేష్, పప్పల మహేష్, భోగి నారాయణరావు, దేవుపల్లి ఆనంద్, పూతి రాంబాబు, డిడ్డిమి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**రణస్థలం, ఆగష్టు 3 ప్రభాతవార్త :**



పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లి పాలను ఇవ్వడం వలన బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రణస్థలం ఐసిడిఎస్ ప్రోజెక్టు అదనపు సీడీపీఓ సుగుణ పేర్కొన్నారు. శనివారం కొండ ములగాం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లులకు వచ్చే పాలను ముర్రుపాలు అంటారని అవి బిడ్డకు తొలి టీకా లాంటివి శిశువు ఎదగడానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు కొవ్వు సమపాలలో ఉంటాయన్నారు. దింతో బిడ్డకు సంపూర్ణ పోషణ లభిస్తుందని తెలిపారు. బిడ్డకు తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం కేవలం తల్లిపాలు మాత్రమే అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టార్ నాగేశ్వరరావు, సూపర్‌వైజర్ టి మంగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలి

**కోటబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

రైతులు భూసార పరీక్షల ఆధారంగానే పంట సాగులో ఎరువులు వాడాలని రైతు రక్షణా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ టి.త్రినాధస్వామి అన్నారు. శనివారం మండలంలో గల ఎత్తురాళ్లపాడు గ్రామ రైతులకు ఖరీఫ్‌లో వరి సాగు చేస్తున్న రైతులకు ఎరువుల వాడకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట దమ్ములో ఒక ఎకరాకు ఒక బస్తా డీఏపీ, 20 కేజీల పొటాష్, 10 కేజీల యూరియా వాడాలని, వరి నాటిన 20 రోజులు తర్వాత ఎకరాకు 30 కేజీల యూరియా వేసుకోవాలని, మూడవ ఎరువుగా 30 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ కలుపుకుని పొట్ట దశలో జల్లుకోవాలని సూచించారు. రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు కె.కృష్ణారావు, మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు పాల్గొన్నారు.

## సచివాలయం మెట్లు ధ్వంసం చేసిన వ్యక్తి




**సంతబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

తనకు ప్రభుత్వం పట్టా ఇచ్చిం దని ఏకంగా గ్రామ సచివాలయం మెట్లును, బయట ఫ్లోరింగ్‌ను ధ్వంసం చేసిన ఘటన సంతబొమ్మాళి మండలంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంతబొమ్మాళి మండలం మేఘవరం గ్రామానికి చెందిన పనపాన వెంకటరెడ్డి అనే వ్యక్తి తనకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 14/9 సర్వే నెంబర్‌లో 2 సెంట్లు స్థలం తన భార్య కుమారి పేరున పట్టా ఇచ్చారని ఆ స్థలంలో సచివాలయం గొడౌన్ మెట్లు కట్టేశారని వెంకటరెడ్డి ఈ దుస్సాహసానికి పాల్పడ్డాడు. ప్రభుత్వం నుంచి మనపాన కుమారి పేరున ఎటువంటి పట్టా లేదని గ్రామంలో కొందరు ప్రోద్బలంతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసానికి పాల్పడ్డాడని సర్పంచ్ అంటున్నారు. గతంలో అప్పటి తహశీల్దార్ ఎటువంటి పట్టా మంజూరు చేయలేదని అండర్స్టేట్‌మెంట్ ఇచ్చారని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ భర్త శ్రీనివాసరెడ్డి కోరారు.

## పెద్ద ఎత్తున జనసేన సభ్యత్వ నమోదు

**కోటబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



యువత మద్ధతుతో పెద్దఎత్తున జనసేన పార్టీకి సభ్యత్వ నమోదు జరుగుతుందని జనసేన టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త కణితి కిరణ్‌కుమార్, జనసేన జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల జనసేన నాయకులతో కలిసి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం భద్రమైన భవిత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో యువత, నిరుద్యోగులు పెద్దఎత్తున ముందుకు వచ్చి జనసేనపార్టీ సభ్యత్వ నమోదు తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పాగోటి అనిల్‌కుమార్, జనసేన నాయకులు తెలగవలస ప్రసాద్, ఇలపండు రమేష్, సందీప్, రాజేష్, సంతోష్, కుమారస్వామి, త్రివేణి, లక్ష్మణ్, శ్రీను, హరి పాల్గొన్నారు.

## ఆముదాలవలస ఎంపిడిఓను సస్పెండ్ చేయాలి



**ఆముదాలవలస, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

మండలంలోని కనుగులవలస పంచాయతీలో దొంగ సర్టిఫికేట్లుతో వికలాంగులు పెన్షన్ పొందుతున్నారని, ఈ విషయంపై ఎంపీడీఓ వాసుదేవరావు గత నెల 22వ తేదీన ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని కనుగులవలస సర్పంచ్ నూకరాజు అన్నారు. శనివారం మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీఓ వాసు దేవరావును మండల టీడీపీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లీశ్వరరావులు నిలదీశారు. ఈసందర్భంగా సర్పంచ్ నూకరాజు మాట్లాడుతూ గత వైకాపా హయాంలో వికలాంగుల పెన్షన్లు దొంగ సర్టిఫికేట్లుతో సచివాలయంలో అప్‌లోడ్ చేసి పొందారని, భార్యాభర్తలకు పెన్షన్లు పొందుతు న్నారని గత నెల ఫిర్యాదు చేస్తే ఎంపీడీఓ వాసుదేవరావు కనీసం పట్టించు కోవడం లేదన్నారు. ఇలాంటి వికలాంగుల దొంగ పెన్షన్లు చాలా ఉన్నాయని వీటిపై వెంటనే విచారణ చేపట్టాలన్నారు. మరలా ఈ నెల 1న ఎంపీడీఓ కార్యాలయంకు పిలిపించి సీపాన ఆనందరావుకు సంబంధించిన రెండు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. వెంటనే ఎంపీడీఓ వాసుదేవరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు.

### అధ్వాన్నంగా మున్సిపాలిటీ

## శ్రమదానం చేసుకుంటున్న వార్డు ప్రజలు

**కాశీబుగ్గ, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 23వ వార్డు అన్నపూర్ణ ఆశ్రమం వీధి గత పాలకుల రాజకీయ నిర్లక్ష్యానికి గురైంది. దీనికి తోడు టీడీపీ కౌన్సిలర్ ఈ వార్డును పూర్తిగా పట్టించుకోకపోవడంతో రోడ్లు మురికి కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. మురికి కాలువలు పూర్తిస్థాయిలో మెరుగుపర్చక పోవడంతో ఆ మురికి నీరు మంచినీటి బావుల్లోకి, బోరుల్లోకి చేరుతుంది. అదే విధంగా చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు వలస దోమలు విషసర్పాలకు నిలయంగా మారడంతో శుక్రవారం రాత్రి ఆ వార్డు ప్రజలే స్వచ్ఛందంగా మురికి కాలువల్లో దిగే దుస్థితి ఏర్పడింది.

శ్రీకాకుళం వార్త



## మండల సమావేశానికి అధికారులు డుమ్మా



**ఆముదాలవలస, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

ఆముదాలవలస మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన శనివారం జరిగింది. ముందుగా కనుగులవసలస సర్పంచ్ నూక రాజు మాట్లాడుతూ చాలా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడానికి మండల సమావేశాన్ని ఏర్పాటు చేస్తే కనీసం అధికారులు ఎవరూ రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమైన శాఖలు రెవెన్యూ, ఆర్అండ్‌బి, వంశధార అధికారులు మండల సమావేశానికి హాజరు కాకపోవడంపై సభ్యులు ధ్వజమెత్తారు. రెవెన్యూ దస్త్రాలు సమస్యలపై చాలా సమస్యలు ఉన్నాయని అయినా చెప్పడానికి తహశీల్దార్ రాలేదని సభ్యులు అన్నారు. ఎరువులు, పురుగుమందులను బయట బ్లాక్‌మార్కెట్‌లో డీలర్లు అధిక రేట్లుకు అమ్ముతున్నారని వాటిని నియంత్రించాలని సనపల ఢిల్లీశ్వరరావు ఏఓ మోహనరావును నిలదీశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, చిగురుపల్లి దశరధ, తాండ్ర లక్ష్మి, కార్యదర్శులు బగాది నాగరాజు, సీపాన హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. పీఓ నాగరాణి పర్యవేక్షణలో తేలుకుంచిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్యనారాయణ, సర్పంచ్ రాజశేఖర్, సూపర్‌వైజర్ పుష్పలత, ధర్మపురం కార్యక్రమంలో పైల హేమరాజు, ఎం.తోటూరులో ఎంపీటీసీ కాళ్ల నీలవేణి, కాళ్ల గోపాలరావు, లొద్దపుట్టిలో శిరీష, మున్సిపాలిటీ పరిధిలో బోరవీధి, హరిజనవీధి, చాకలిపేట, చిన్నాకులవీధి, ముడియావీధి, పెద్దకంసాలవీధి, తదితర ప్రాంతాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1. 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 81144 35036. 98850 84217. ఇ-మెయిల్: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

| | |
|---|---|
| బ్రాంచ్ పేరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎల్ఐసి బిల్డింగ్ (046200), విశాఖపట్నం. |
| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు & చిరునామా | (1) M/s కెవిఆర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, చైర్మన్ శ్రీ కె. వెంకట రావు, ఆఫీసు చిరునామా: ఫ్లాట్ నెం 2, 5వ అంతస్తు, 47-11-3, ఈశ్వర హోమ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016 మరియు హామీదారులు: (1) శ్రీ కె. వెంకట రావు, ఫ్లాట్ నెం 2, 5వ అంతస్తు, 47-11-3, ఈశ్వర హోమ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016 మరియు #15-141, చీపురుపల్లి రోడ్డు, రాజాం, శ్రీకాకుళం జిల్లా, ఏపి - 532127. (2) శ్రీ నరమళ్ల ఆనందరావు (డైరెక్టర్), డి.నెం. 6-86, విపి కాలనీ, కొత్తవలస, రాజాం, జివిఎమ్ఆర్ నగర్, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532127, (3). శ్రీ వి. హారిక (మేనేజింగ్ డైరెక్టర్), డి.నెం15-141(A), చీపురుపల్లి రోడ్డు, రాజాం, శ్రీకాకుళం-532127, (4) శ్రీ కె. రత్నకుమారి (డైరెక్టర్), డి.నెం. 15-141(A), చీపురుపల్లి రోడ్డు, రాజాం, శ్రీకాకుళం-532127. |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేది | 11.09.2020 |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు తేది | 31.03.2021 |
| స్వాధీనత (నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక) | లాంఛనాత్మక స్వాధీనత (రెసిడెన్షియల్ బిల్డింగ్ & ఫ్లాట్) భౌతిక స్వాధీనత (ఒపెన్ ప్లాట్లు) |
| డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం | CC(H) - రూ. 14,06,53,067/- (అక్షరాల పద్నాలుగు కోట్ల ఆరు లక్షల యాభై మూడు వేల అరవై ఏడు రూపాయలు) మరియు WCTL - రూ. 4,81,81,003/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల మూడు రూపాయలు) కలిపి మొత్తం బకాయి రూ. 18,88,34,070/- (అక్షరాల పద్దెనిమిది కోట్ల ఎనభై ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల డబ్బై రూపాయలు) మరియు మొత్తం చెల్లించేంత వరకు తేది 01.06.2020 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు. |

**ఇ-వేలం తేది & సమయం: 06.09.2024, ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు**
**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 05.09.2024**

| స్థిరాస్తి వివరములు (తనఖాదారు/ఆస్తి యజమాని పేరు) (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎనకంబరెన్స్‌లు: బ్యాంకు రికార్డుల ప్రకారం ఎనకంబరెన్స్‌లు ఏమీ లేవు, భౌతిక స్వాధీనం అందుబాటులో లేకపోవడం మినహాయించి) | రిజర్వు ధర (లక్షల్లో) / ధరావత్తు (లక్షల్లో) / బిడ్ పెంపుదల (లక్షల్లో) |
|---|---|
| ఆస్తి నెం.1: విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం టౌన్, అల్లీపురం వార్డు, ద్వారకానగర్, 1వ లేన్, డి.నెం 47-11-3/21, టి.ఎస్.నెం. 653 మరియు 683, ఫ్లాట్ నెం. 200B, మొత్తం 902.27 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 30 చ॥గ॥ స్థలంతో "ఈశ్వర్ హోమ్స్", 4వ అంతస్తులో 1346 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.2 శ్రీమతి కె. రత్నకుమారి, భర్త: శ్రీ కె. వెంకట రావు పేరునగలదు. మొత్తం బిల్డింగ్‌కు హద్దులు: ఉత్తరం: డి.నెం.47.10.35 గల ఇల్లు, దక్షిణం: 40 అ॥ రోడ్డు, తూర్పు: వెస్టర్న్ ఆటోమొబైల్ ఫ్లాట్ నెం. 201B, పడమర: జ్యోతి స్వరూప్ లాడ్జి వారి ఫ్లాట్ నెం. 199B. ఫ్లాట్‌కు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.4, దక్షిణం: ప్రహరీ గోడ, తూర్పు: ప్రహరీ గోడ, పడమర: ఫ్లాట్ నెం.1. | రిజర్వు ధర (లక్షలు): రూ. 85.57 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 08.56 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.50 లక్షలు |
| ఆస్తి నెం.2: శ్రీకాకుళం జిల్లా, చీపురుపల్లి రోడ్డు, రాజాం, సర్వే నెం. 373/2, 15, 89 & 697/11, 3, 92, మొత్తం 288.44 చ॥గ॥లలో డి.నెం. 15-141(1) గల రెసిడెన్షియల్ బిల్డింగ్ విస్తీర్ణం 287.33 చ॥గ॥ శ్రీ కొత్త వెంకట రావు పేరునగలదు. హద్దులు: ఉత్తరం: 12 అ॥ రోడ్డు, దక్షిణం: అండమల్ గోడౌన్ ప్రహరీ గోడ, తూర్పు: శ్రీ డి.ఎస్. మల్లయ్య స్థలం, పడమర: రాజాం నుండి చీపురుపల్లి. | రిజర్వు ధర (లక్షలు): రూ. 133.20 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 13.32 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 1.00 లక్షలు |
| ఆస్తి నెం.3: శ్రీకాకుళం జిల్లా, రాజాం మండలం, గోపాలపురం గ్రామం, ఎస్.నెం 61-4 నందు ఫ్లాట్ నెంలు 1 నుండి 16 శ్రీ కొత్త వెంకటరావు గారు తనఖాపెట్టినవి. ఫ్లాట్లు వివరములు దిగువున తెలుపబడినవి: | |
| ఫ్లాట్ నెంలు. 1, 2 మరియు 3: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4052/2005: మొత్తం విస్తీర్ణం 217 చ॥గ॥. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఉమ్మడి దారి, ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: చింతా కళావతి భూమి. | రిజర్వు ధర (లక్షలు): రూ. 11.70 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 1.17 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.4: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4053/2005, మొత్తం విస్తీర్ణం 72.22 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఎమ్. శివరావు భూమి, పడమర: ఎమ్. సూర్యదామ మరియు సత్యనారాయణ భూమి, ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.90 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.39 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.5: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3929/2005, మొత్తం విస్తీర్ణం 72.22 చ॥గ॥. హద్దులు: తూర్పు: వెండర్స్ నుండి సిహెచ్. ప్రసాద్ భూమి, పడమర: ఫ్లాట్ నెం.6, ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.90 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.39 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.6: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3932/2005, మొత్తం విస్తీర్ణం 72.22 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.5; పడమర: ఫ్లాట్ నెం. 7 & 8; ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.90 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.39 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెంలు. 7 & 8: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3943/2005, మొత్తం విస్తీర్ణం 144.44 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.6; పడమర: అర్నిపల్లి నారాయణ ఇతరులు అమ్మిన భూమి; ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 7.80 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.78 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెంలు. 9 & 10: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4004/2005, మొత్తం విస్తీర్ణం 144.44 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 7 & 8; పడమర: ఫ్లాట్ నెం. 11 & 12; ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 7.80 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.78 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెంలు. 11 & 12: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3931/2005, మొత్తం విస్తీర్ణం 144.44 చ॥గ॥. హద్దులు: తూర్పు: పూడి లక్ష్మణ భూమి, పడమర: ఫ్లాట్ నెం.13, ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 7.80 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.78 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెం.13: రిజిష్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 3930/2005, మొత్తం విస్తీర్ణం 65 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 11 & 12, పడమర: ఫ్లాట్ నెం.14, ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 3.51 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 0.35 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |
| ఫ్లాట్ నెంలు. 14, 15 & 16: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3944/2005, మొత్తం విస్తీర్ణం 247 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 13, పడమర: కె. మోహన్ రావు భూమి, ఉత్తరం: ఉమ్మడి కాలువ, దక్షిణం: ఉమ్మడి రోడ్డు. | రిజర్వు ధర (లక్షలు): రూ. 13.34 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 1.33 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |

ఇ-వేలం నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమనిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలును అనుసరించి అమ్మకం జరుపబడును. 1. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే" పద్ధతిపై విక్రయించబడతాయి. 2. అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలిసిన అవసరం లేదు. 3. **అమ్మకం ఇ-వేలం పోర్టల్: https://ebkray.in** ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది 06.09.2024, ఉ॥ 10.00 గం.ల నుండి నిర్వహించబడును.** 4. అమ్మకం యొక్క పూర్తి వివరములకు, నియమనిబంధనల కొరకు దయచేసి వెబ్‌సైటులు **https://ebkray.in** & **www.pnbindia.in** చూడవలెను.

తేది: 02.08.2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

4-8pg10.qxd:4-8pg10.qxd 1/1/02 6:39 AM Page 1





### విదేశీ ఆటగాళ్లు హ్యాండిస్తే

# రెండేళ్లు నిషేధం

### ఐపిఎల్ వేలంలో కీలక మార్పులు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో జరగబోయే మెగా వేలంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ), ఇండియన్ ప్రీమియర్‌లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ (ఐపీఎల్‌జిసి) కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా చట్టబద్ధమైన కారణం లేకుండా ఓ విదేశీ ప్లేయర్ సీజన్‌కు దూరమైతే అతనిపై రెండేళ్ల పాటు నిషేధం విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. చట్టబద్ధమైన కారణాలలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు, గాయం, ఫ్యామిలీ కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ఇక మెగా వేలంలో పాల్గొనే ప్లేయర్ల పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకో వాల్సి ఉంటుంది. అలాగే ఈ మెగా ఆక్షన్‌లో ఆటగాళ్లు అన్‌సోల్డ్‌గా మిగిలిపోతే తదుపరి ఏడాది జరిగే మినీ వేలంలో పాల్గొనడానికి అర్హులుగా ఉంటారనే నిబంధనలను అమలు చేసే దిశగా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో కొనుగోలు చేసిన తర్వాత అందుబాటులో ఉండని విదేశీ ప్లేయర్లను నిషేధించాలని సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రాంచైజీ సిఇఒ కావ్య మారన్ ఇటీవల బిసిసిఐ-ఐపీఎల్‌జిసి ఇండియాలోని ఫ్రాంచైజీల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో పలు డిమాండ్లు ముందుంచారు. గాయంతో దూరమైతే ఫర్వాలేదు కానీ, ఇతరత్రా కారణాలతో సీజన్‌కు అందుబాటులో లేకపోతే సీరియస్ యాక్షన్ తీసుకునేలా నిబంధనలు చేయాలని సూచించింది. శ్రీలంక ఆల్ రౌండర్ హసరంగ కారణంగానే కావ్య ఈ వ్యాఖ్యలు చేసిందని తెలుస్తోంది. గత ఐపీఎల్ మెగా వేలంలో హసరంగను సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 1.5 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. కానీ గాయం కారణంతో హసరంగ ఐపీఎల్-2024 నుండి తప్పుకున్నాడు. అయితే 2023 వరకూ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో హసరంగకు 10 కోట్ల రూపాయల కాంట్రాక్ట్ ఉండేది. కానీ రాయల్ ఛాలెంజర్స్ వదులుకోవడంతో వేలంలోకి వచ్చిన హసరంగ తక్కువ ధర పలికాడు. దీంతోనే అతను గాయం కారణం చెప్పి ఐపీఎల్-2024 సీజనుకు దూరమయ్యాడనే అభిప్రాయం ఫ్రాంచైజీ యాజమాన్యంలో ఉంది. వాస్తవంగా హసరంగా ఒక్కడు మాత్రమే కాకుండా కొందరు విదేశీ ప్లేయర్లు ఐపీఎల్‌లో తెలివిగా వ్యవహరిస్తున్నారు. మెగా వేలానికి కాకుండా, మినీ వేలానికి మాత్రమే అందుబాటులోకి వస్తున్నారు. మినీ ఆక్షన్‌లో భారీ ధర సొంతం చేసుకుంటున్నారు 2018-24 మధ్యలో రెండు సార్లు మెగా వేలం జరిగింది. ఈ మెగా వేలంలో అత్యధికంగా 15.25 కోట్ల రూపాయలు. 2022లో ఈ భారీ మొత్తాన్ని ముంబై ఇండియన్స్ ఇషాన్ కిషన్‌పై వెచ్చించింది. కానీ 2024 సీజన్ కోసం నిర్వహించిన మినీ వేలంలో మిచెల్ స్టార్క్ 24.75 కోట్ల రూపాయలు, ప్యాట్ కమిన్స్ 20.50 కోట్ల రూపాయల మేర భారీ ధర పలికారు. ఈ ఆస్ట్రేలియా స్టార్ ఆటగాళ్లు వ్యూహాత్మకంగా మినీ వేలంలోనే పేర్లను నమోదు చేసుకుంటారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇక కనీస ధరకే అమ్ముడు పోయిన కొందరు విదేశీ ప్లేయర్లు లీగ్ నుండి తప్పుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి సదరు ప్లేయర్ వ్యక్తిగత మేనేజర్ ఎక్కువ ధర ఇస్తే ఫ్రాంచైజీలకు అందుబాటులో వస్తామని తెలిపిన ఉదంతాలు ఉన్నాయని ఈ సమావేశంలో కొన్ని ఫ్రాంచైజీలు ఫిర్యాదులు చేశాయి. వేలంలో పాడుకొన్న తదుపరి ఎవరైనా విదేశీ ప్లేయర్ ఐపీఎల్ సీజను నుండి వైదొలగితే దాని ప్రభావం జట్టుపై తీవ్రంగా చూపుతోంది.

# మరో పతకం వేటలో భారత్

### బ్యాడ్మింటన్‌లో సెమీస్‌కు లక్ష్యసేన్

### ఆర్చరీలో దీపిక పతక ఆశలు ఆవిరి

### చేజారిన మనూ హ్యాట్రిక్ పతకం

### మిక్స్‌డ్ ఆర్చరీలో ధీరజ్-అంకిత ఓటమి

**ఢిల్లీ:** విశ్వ క్రీడల్లో భారత్ తరపున మరో సంచలనం. బ్యాడ్మింటన్‌లో దేశానికి పతకం పట్టుకొస్తారని భావించిన స్టార్ షట్లర్లంతా తీవ్ర నిరాశ పరిచి క్వార్టర్స్ పోరుకంటే ముందే ఇంటిబాటపట్టినా అసలు అంచనాలే లేని యువ షట్లర్ లక్ష్యసేన్‌మాత్రం సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో లక్ష్యసేన్ 19-21, 21-15, 21-12తో చైనీస్ తైఫీకి చెందిన చో టీన్ చెన్‌పై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లడమే కాకుండా ఒలింపిక్స్‌లో ఈ క్రీడ నుండి సెమీ



ఫైనల్స్‌కు అర్హత సాధించిన తొలి పురుష షట్లర్‌గా నిలిచాడు. మొదటి సెట్‌ను త్రుటిలో కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకున్న అతడు రెండు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థికి చుక్కలు చూపించాడు. సేన్ గెలుపుతో ఈ మెగా ఈవెంట్‌లో భారత్ మరో పతకం వేటలో ఉన్నట్లే అయింది. సెమీస్‌లో సేన్‌సింగపూర్‌కు చెందిన లోకీన్‌యి, డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్సెన్ మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడతాడు. ఈపోరులో నెగ్గితే భారత్‌కుకనీసం రజతం ఖాయమవ్వనుండగా, అందులోఓడితే కాంస్యమైనాపట్టుకొచ్చే ఛాన్స్ ఉంది.

**క్వార్టర్స్‌లో దీపికా ఓటమి**

పారిస్ ఒలింపిక్స్‌లో క్వార్టర్స్‌కు చేరుకుని భారత్ సీనియర్ ఆర్చర్ దీపికా కుమారి పతకంపై ఆశలు అడియాశలయ్యాయి. విశ్వక్రీడల్లో రెండోసారి క్వార్టర్ ఫైనల చేరిన దీపిక సెమీ ఫైనల్‌కు మాత్రం హర్హత సాధించలేకపోయింది. శనివారం దక్షిణ కొరియా ఆర్చర్‌సు హైయస్ చేతిలో 4-6తో ఓటమి పాలైంది దాంతో ఆమెపై కోట్లాది మంది పెట్టుకున్న ఒలింపిక్ మెడల్ నమ్మకం వమ్ము అయింది. కాగా ఇప్పటికే మహిళల వ్యక్తిగత ఆర్చరీలో ఆమె రెండు సార్లు ఒలింపిక్ మెడల్స్ గెలిచిన జర్మనీ క్రీడాకారిణి మిచ్చెల్లి క్రొప్పన్‌ను 6-4 తేడాతో ఓడించింది. దీపికా తొలి రౌండ్‌లో మంచి స్టార్ట్ ఇచ్చింది. అన్ని 9 పాయింట్లు స్కోర్ చేసింది. కీలకమైన దశలో ప్రత్యర్థి మిచ్చెల్లిపై ఆధిపత్యాన్ని సాధించింది. సెకండ్ సెట్‌లో ఇద్దరు అర్చర్లు 27స్కోర్ చేశారు. మూడవ సెట్‌లో దీపికాలీడింగ్ తీసుకున్నది. నాలుగో సెట్‌ను క్రొప్పన్ గెలుచుకుంది. దీంతో ఫైనల్ సెట్ ఆసక్తికరంగా మారింది. కానీ దీపికా కుమారి అద్భుత ప్రదర్శనతో క్వార్టర్స్‌కు ఎంట్రీ ఇచ్చింది. కాగా మరో షూటర్ భజన్ కౌర్ ప్రీక్వార్టర్స్‌లోనే ఓటమి చవిచూసింది.

**నిరాశ మిగిల్చిన షూటర్ మనూ**

భారత్ యువ షూటర మనూ భాకర్ ఓటమి పాలై హ్యాట్రిక్‌కు బ్రేక్ పడి చరిత్రకు అడుగు దూరంలో నిలిచిపోయింది. ఒలింపిక్స్ చరిత్రలో అత్యధికంగా మూడు వ్యక్తిగత పతకాలు గెలిచిన మొట్టమొదటి భారత ప్లేయర్‌గా నిలుస్తుందని భావించిన భారత్‌కు నిరాశే మిగిలింది. ప్యారిస్ ఒలింపిక్స్-2024లో తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన 22 ఏళ్ల మనూ, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం కైవసం చేసుకుంది. తాజాగా శనివారం జరిగిన 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలోనూ పతక రేసులో మనూ నిలిచింది. ఆదిలో కాస్త వెనుకబడ్డా, తర్వాత పుంజుకుననఆమె కాంస్య పతకానికి చేరువగా వచ్చింది. అయితే మూడు, నాలుగు స్థానాల కోసం జరిగిన ఎలిమనేషన్ ప్లే ఆఫ్‌లో దురదృష్టవశాత్తూ మనూ ఓడిపోయింది.

**ఆర్చరీలో చే జారిన కాంస్యం**

విశ్వక్రీడల్లో భారత్ ఆర్చర్లకు మరోసారి నిరాశ తప్పలేదు. 36 ఏళ్ల ఒలింపిక్స్ ఆర్చర్ చరిత్రలో తొలిసారి సెమీఫైనల్‌కు చేరి పతక ఆశలు రేపిన మన మిక్స్‌డ్ ఆర్చర్ జట్టు చివరకు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఒలింపిక్స్ ఆర్చరీలో సెమీ ఫైనల్స్‌కు చేరిన భారత్ మిక్సడ్ జట్టు పతకం పట్టే అవకాశాన్ని చేజార్చుకుంది. బొమ్మదేవర ధీరజ్-అంకిత భకత్ జోడీ ప్యారిస్ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచింది. రికర్వ్ మిక్స్ టీమ్ విభాగంలో కాంస్య పతకం కోసం జరిగిన పోరులో ధీరజ్-అంకిత ద్వయం 2-6తో (37-38, 35-37,38-34, 35-37) అమెరికాకు చెందిన బ్రాడీ ఎలీసన్-క్యాసికౌఫ్‌హోల్డ్ జంట చేతిలో ఓడింది. ధీరజ్ గురి అంచనాలకు తగ్గట్లుగా సాగినా, ఒత్తిడికి గురైన అంకిత పలుమార్లు గురితప్పడం ఫలితంపై ప్రభావం చూపించింది. నాలుగు సెటల్‌లలో కలిపి అంకిత రెండు సార్లు 7 పాయింట్లు సాధించడంతో జట్టు విజయవకాశాలను ప్రభావితం చేసింది. తొలి సెట్‌లో అంకిత 7, 10 పాయింట్లు సాధించగా, ధీరజ్ రెండు 10లు నమోదు చేశాడు. ప్రత్యర్థి ఆర్చర్లు 10, 9, 9, 10 పాయింట్లు సాధించి ముందంజ వేయగా, రెండో సెట్‌ను కూడా అంకిత 7 పాయింట్లతో ప్రారంభించింది. ఈసారి కూడా ప్రత్యర్థిదే పై చేయి కాగా, మూడో సెట్‌లో అంకిత 10, 9, ధీరజ్ 9, 10 పాయింట్లు గురిపెట్టారు. ప్రత్యర్థి జంట 10, 7, 9, 8 పాయింటున చేసి వెనుకబడింది. ఇక నాలుగో సెట్‌లో అంకిత రెండు బాణాలకు ఎనిమిదేసి పాయింట్లు రాగా, ధీరజ్ 9, 10 పాయింట్లు గురిపెట్టాడు. అయితే వరుసగా 10, 9, 9, 9 పాయింట్లు సాధించిన అమెరికా జట్టు కాంస్య పతకం కైవసం చేసుకుంది. దీంతో సెమీ ఫైనల్లో దక్షిణ కొరియా జోడీ చేతిలో ఓడిన ఈ జోడీ కాంస్య పతక పోరులో అమెరికా ద్వయం చేతిలో ఓడి రిక్తహస్తాలతో వెనుదిరిగింది.



### శ్రీలంక మ్యాచ్ పరిణామాలతో..

## టీమిండియాలో దూబేపై వేటు

### రెండో వన్డే జట్టులో మార్పులు

**ఢిల్లీ:** వన్డేలో భాగంగా శ్రీలంకతోఆడుతున్న మ్యాచ్‌ల పర్యవసానం టీమిండియాలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ భారత్-శ్రీలంక తలపడిన గత రెండు మ్యాచ్‌లు టైగా మారడం గమనార్హం. ఓడిపోయే మ్యాచ్‌లో గొప్పగా పోరాడి మూడో టీ 20ను టీమిండియా టైగా ముగించింది. ఇక సులువుగా గెలిచే తొలి వన్డేలో మాత్రం తడబడి ప్రత్యర్థితో విజయాన్ని పంచుకుంది. అయితే తొలి వన్డేలో చేజారిన గెలుపును రెండో వన్డేలో దక్కించుకోవాలని టీమిండియా పట్టుదలతో సన్నద్ధమవుతోంది. మరోవైపు ఈ పర్యటనలో తొలిసారి భారత్ విజయాన్ని అడ్డుకున్న ఆతిధ్య జట్టు శ్రీలంక అదే ఉత్సాహంతో రెండో మ్యాచ్‌లో గెలవాలని భావిస్తోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా కొలంబో వేదికగా ఆదివారం రెండో మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే స్లో పిచ్‌కు తగ్గట్లుగా తుది జట్టు కూర్పును సిద్ధం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపధ్యంలోనే పేస్ ఆల్ రౌండర్ శివమ్ దూబే స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్‌ను జట్టులోకి తీసుకోవాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు భావిస్తోంది. జింబాబ్వే పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన 22 ఏళ్ల పరాగ్ 6 టీ 20లు ఆడాడు. అయితే ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ మాత్రమే తుది జట్టులో కొనసాగుతుండడంతో బ్యాకప్ పేసర్‌గా దూబెకు తొలి వన్డేలో అవకాశం ఇచ్చారు. కానీ కొలంబో పిచ్ స్పిన్‌కు బాబా అనుకూలిస్తోంది. తొలి వన్డేలో ఆడిన తుది జట్టుతోనే రెండో వన్డేలో బరిలోకి దిగే ప్లాన్-బి కూడా ఉంది. ఈ క్రమంలో రిషభ్ పంత్, హర్షిత్ రాణా, ఖలీల్ అహ్మద్ బెంచ్‌కే పరిమితం కానున్నారు. శ్రీలంకతో రెండో వన్డేకు భారత్ తుది జట్టు ఈ విధంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్; అక్షర్ పటేల్; రియాన్ పరాగ్/ శివమ్ దూబె, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, అర్షదీపన సింగ్ ఉంటారని అంచనా.

### డిపిఎల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సెహ్వాగ్

**ఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సీజన్ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత్ మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ నియమితులయ్యాడు. ఈ మేరకు ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) శనివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇక ఢిల్లీలోని అత్యుత్తమ ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసిఎ) లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపధ్యంలో ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించింది. ప్రీమియర్ లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో 6 ఫ్రాంచైజీలు భాగం కానున్నాయి.

# వాణిజ్యం


## రూ.1.25 లక్షల కోట్లు బెజోస్ సంపద ఆవిరి

**వాషింగ్టన్, ఆగస్టు 3:** మాంద్యం భయాలు అమెరికా మార్కెట్లను ముంచేశాయి. అంతర్జాతీయ భౌగోళిక అనిశ్చితులతో అగ్రరాజ్య సూచీలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా దిగ్గజ కంపెనీ షేర్లు కుంగాయి. దీంతో ఒక్క రోజులోనే ప్రపంచ కుబేరుల సంపద భారీగా ఆవిరైంది. ముఖ్యంగా ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ షేర్ల పతనంతో ఆ సంస్థ అధినేత జెఫ్ బెజోస్ సంపదలో ఏకంగా రూ.1.25 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో అమెజాన్ షేర్లు 8.8శాతం మేర నష్టాలను చవిచూశాయి. దీంతో బెజోస్ నికర సంపద 15.2 బిలియన్ డాలర్ల మేర తగ్గి 191.5 బిలియన్ డాలర్లకు పడిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి వెల్లడించింది. అమెజాన్ అధిపతి ఒక్కరోజులో ఈ స్థాయి నష్టాన్ని చూడడం ఇది మూడోసారి కావడం విశేషం. అంతకుముందు 2019 ఏప్రిల్ 4న తన విడాకుల ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన సంపద 36 బిలియన్ డాలర్ల మేర కుంగింది. ఆ తర్వాత 2022 ఏప్రిల్‌లోనూ అమెజాన్ షేర్లు 14శాతం మేర పతనమైప్పుడు, బెజోస్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఇక శుక్రవారం ఒక్కరోజే ప్రపంచంలోనే 500మంది అత్యంత సంపన్నుల మొత్తం నికర సంపదనలో ఏకంగా 134 బిలియన్ డాలర్ల మేర ఆవిరైంది. బిలియనీర్ ఎలాన్ మస్క్ 6.6 బిలియన్ డాలర్లు, ఒరాకిల్ కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిస్ 4.4బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశారు. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్, గూగుల్ సహ వ్యవస్థాపకులు సెర్గీ బ్రిన్, ల్యారీ పేజ్ 3 బిలియన్‌డాలర్ల చొప్పున కోల్పోయారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి ప్రకారం, ప్రస్తుతం 235బిలియన్ డాలర్ల నికర సంపదతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. బెజోస్ రెండో స్థానంలో ఉండగా, 182 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. మార్క్‌జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్ తర్వాత స్థానాల్లో ఉన్నారు.



## ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీ పథకం గడువు పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు ఎలక్ట్రిక్ వాహనాలను ఆదరిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజలకు తక్కువ ధరకే అందుబాటులో ఉంటున్నాయి. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఈఎంపిఎస్) 2024 పొడిగింపును ప్రకటించింది. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ స్కీమ్‌ను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. వాస్తవానికి జులై 31న ముగియనున్న ఈ పథకం ఇప్పుడు సెప్టెంబర్30 వరకు అమల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇఎంపిఎస్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఏప్రిల్ 1న ప్రారంభమైన ఈఎంపిఎస్ 2024కి మొదట రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ ఇప్పుడు రూ.778 కోట్లకు పెరిగింది. ఈ పథకం 5,60,789 ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు మద్దతు ఇచ్చేలా అందు బాటులో ఉంచారు. అయితే ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌లు వంటి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్‌లను కూడా ప్రస్తుతం ఈ పథకం పరిధి లోకి తీసుకొచ్చారు. అందువల్ల బడ్జెట్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన సాంకేతికతలను ప్రోత్సహించడానికి అధునాతన బ్యాటరీలతోకూడిన ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రమే ప్రస్తుతం ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ పథకం పరిమిత ఫండ్‌తో ఉంటుంది. ఇఎంపిఎస్ 2024లో కేటాయించిన సబ్సిడీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంలో ప్రతి కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ సామర్థ్యంపై రూ.5000 గా ఉంటే, 2 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై రూ.10వేలు సబ్సిడీని అందిస్తున్నారు. అయితే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు గరిష్ట సబ్సిడీ కూడా రూ.10వేలకే పరిమితంచేశారు. 2024బడ్జెట్‌లో భారతీయ మార్కెట్లోని ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని మరింత బలోపేతం చేసేలా కీలక చర్యలు తీసుకున్నారని మార్కెట్ నిపుణులు వివరిస్తున్నారు.




## యుపిఐ పేమెంట్స్ రూ.20.64 లక్షల కోట్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో డిజిటల్ పేమెంట్స్ భారీగా పెరుగుతోన్నాయి. ముఖ్యంగా యూపీఐతో భారీగా లావాదేవీలు కొనసాగుతున్నాయి. డిజిటల్ ఆర్థికవ్యవస్థ అభివృద్ధిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చాలా ముఖ్యమైన పాత్రపోషిస్తుంది. యుపిఐ ద్వారా చెల్లింపు చేయడం చాలా సులభంకావడంతో చాలా మంది యుపిఐని వాడుతున్నారు. నెల నెలకు యుపిఐ పేమెంట్స్ పెరుగుతోన్నాయి. జులైలో యుపిఐ చెల్లింపులు భారీగా పెరిగాయి. జులైలో యుపిఐ లావాదేవీలు కొత్త రికార్డును సృష్టించాయి. ఈ నెలలో యుపిఐ ద్వారా 1,444 కోట్ల లావాదేవీలు జరిగాయి. రూ.20.64 లక్షల కోట్లు ఒక ఖాతానుంచి మరో ఖాతాకు బదిలీ అయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం జూన్‌లో రూ.20.07 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. మేలో యుపిఐ ద్వారా రూ.20.44 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. యుపిఐ ద్వారా లావాదేవీలు రూ.20లక్షల కోట్లు దాటడం ఇది వరుసగా మూడోసారి. వార్షిక ప్రాతిపదికన జులై 2023లో యుపిఐ ద్వారా మొత్తం 9,964 కోట్ల లావాదేవీల ద్వారా రూ.15.33 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. గత సంవత్సరతో పోలిస్తే యుపిఐ లావాదేవీల సంఖ్యలో 45 శాతం, మొత్తంలో 35శాతం పెరుగుదల నమోదు అయింది. జూన్ 2024లో యుపిఐ ద్వారా 1,389 కోట్ల లావాదేవీల ద్వారా రూ.20.07 లక్షల కోట్ల బదిలీ అయ్యాయి. జూన్ నెలతో పోలిస్తే జులై నెలలో లావాదేవీల సంఖ్య 3.96 శాతం పెరుగుదల నమోదు అయింది. మొత్తం 2.84 శాతం పెరుగుదల ఉంది. యుపిఐని నియంత్రించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి నెలా ప్రారంభంలో దేశవ్యాప్తంగా యుపిఐ లావాదేవీల గణాంకాలను విడుదల చేయడం విశేషం. ఎన్పీసిఐ భారతదేశంలో యుపిఐని నియంత్రిస్తుంది. యుపిఐ అనేది వర్చువల్ చెల్లింపు సేవ, దీనిద్వారా మీరు క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి బ్యాంకు ఖాతా, నంబర్ లేకుండానే ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు డబ్బును బదిలీ చేయవచ్చు.



## కాగ్నిజెంట్ ఫలితాల జోష్

**ముంబై, ఆగస్టు 3:** భారత ఐటి కంపెనీల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అధిక వేతనాలతో నియమించుకోవడం పై తీవ్ర వివాదాన్ని సృష్టించిన కాగ్నిజెంట్ సంస్థ తన త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ప్రస్తుతం చాలా మంది మార్కెట్లో వీటిని దేశీయ టెక్ కంపెనీలైన టిసిఎస్, హెచ్‌సిఎల్, విప్రో, ఇన్ఫోసిస్ సంస్థల ఫలితాలతో పోల్చి చూస్తున్నారు. అమెరికా ప్రధాన కార్యాలయంగా పనిచేస్తు న్న కాగ్నిజెంట్ జూన్ త్రైమాసిక లాభం 22.2 శాతం పెరిగి 566 మిలియన్ డాలర్లకు చేరుకుంది. అంతకు ముందు త్రైమాసికంలో 546 మిలియన్ డాలర్లుగా ఉంది. ఇవి భారతీయ ఐటిసేవల కంపెనీల కంటే ఎక్కువగా ఉండడం విశేషం. జూన్ త్రైమాసికంలో కాగ్నిజెంట్ ఆదాయం 4.85 బిలియన్ డాలర్లకు పెరిగింది. యేడాది కిందట ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 4.89 బిలియన్ డాలర్లుగా ఉంది. అయితే ఇక్కడ గమనించాల్సి న విషయం ఏమిటంటే కాగ్నిజెంట్ సిఇఒగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కంపెనీ పనితీరు యాక్టివ్‌గా కొనసాగుతోంది. అయితే తర్వాతి కాలంలో కంపెనీ తన వ్యాపార ప్రయోజనం కోసం కార్యకలాపాలను అమెరికా కేంద్రంగా మార్చేసింది. ప్రస్తుతం అమెరికన్ కంపెనీగా కొనసాగుతున్నప్పటికీ కాగ్నిజెంట్ భారతదేశంలోనే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. కంపెనీ భవిష్యత్ అంచనాలను గమనిస్తే, 2024లో 19.3నుంచి 19.5 బిలియన్ డాలర్ల మధ్య ఆదాయాన్ని ఆశిస్తోంది. ఈ క్రమంలో జూన్ త్రైమాసికంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 8100 తగ్గి 3,36,300కి పడిపోయిందని పేర్కొంది. అలాగే అట్రిషన్ రేటు గతయేడాది ఇదేకాలంలో 19.9శాతం నుంచి ప్రస్తుతం పరిశీలనలో ఉన్న త్రైమాసికంలో 13.6శాతానికి చేరుకుంది. కాగ్నిజెంట్ జూన్ త్రైమాసిక లాభం 22.2శాతం పెరగడంతో దాని దేశీయ పోటీదారుల పరిస్థితి ఎలా ఉందనే కంప్యారిజెస్ పెరిగింది. ఈక్రమంలో టిసిఎస్ జూన్ త్రైమాసిక లాభం రూ.12,040 కోట్లుగా నమోదైంది. ఇదియేడాది ప్రాతిపదికన 9శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ నికర లాభం 20శాతం పెరిగి రూ.4,257 కోట్లకు చేరుకోగా, ఇన్ఫోసిస్ కేవలం 7.1శాతం వృద్ధితో రూ.6,368 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే సమయంలో విప్రో ఏకీకృత నికర లాభం 4.6శాతం వృద్ధితో రూ.3,003 కోట్లుగా నమోదైంది.



## టెలికం సంస్థలకు ట్రాయ్ కొత్త రూల్స్..

**ముంబై, ఆగస్టు 3:** టెలికం కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సిన కొత్త నిబంధనలను టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తాజాగా విడుదల చేసింది. ఈ నిబంధనలు పాటించని కంపెనీలకు జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. ఇక ట్రాయ్ తీసుకొచ్చిన కొత్త సేవా నిబంధనల ప్రకారం, జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాల్సి ఉంటుంది. అదే ప్రీపెయిడ్ వినియోగదారులకు అయితే కనెక్షన్ చెల్లుబాటు గడువు పెంచాలి. నెట్‌వర్క్ అంతరాయం 24 గంటలకు మించితే సర్వీసు ప్రొవైడర్లు అద్దెలో కొంత భాగాన్ని రిబేటుగా ఇవ్వాల్సి ఉంటుంది. పోస్ట్ పెయిడ్ వినియోగదార్లకు వచ్చే బిల్ సైకిల్లో వాటిని చూపించాలి. 12గంటలకుపైగా అంతరాయం ఉన్నా అద్దెలో రిబేటు లేదా వ్యాలిడిటీ కొనసాగింపునకు దానికి ఒక రోజుగానే పరిగణించాల్సి ఉంటుంది. వారం రోజుల్లోగా నెట్‌వర్క్ సమస్య లేకుండా చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో మాత్రమే ఈ ప్రయోజనాలను అందించాల్సి న అవసరం ఉండదు. నాణ్యతా ప్రమాణాలను పాటించడంలో విఫలమైతే కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచింది ట్రాయ్. నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.లక్ష, రూ.2లక్షలు, రూ.5లక్షలు, రూ.10లక్షల మేర జరిమానాను విధిస్తుంది. ప్రైమరీ, సెల్యులార్ మొబైల్ సర్వీసెస్, బ్రాడ్ బ్యాండ్ సేవలు, బ్రాడ్ బ్యాండ్ వైర్లెస్ సేవలకు ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి.




## సావరిన్ గోల్డ్ బాండ్స్ ధర ఫిక్స్ చేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో చాలామంది ఇన్వెస్టర్లు డిజిటల్ రూపంలో గోల్డ్ కొనుగోలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రిజర్వ్‌బ్యాంకు ఆగస్టు5, 2016న జారీ చేసిన సావరిన్ గోల్డ్ బాండ్స్ రిడెమ్షన్ ధరను ప్రకటించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంకు ఆగస్టు 5, 2024న మెచ్యూర్ అయ్యే సావరిన్ గోల్డ్ బాండ్స్ రిడెంప్షన్ ధరను గ్రాముకు రూ.6,938గా నిర్ణయించింది. ఇది వాస్త వంగా జారీ చేసిన ధర కంటే 122 శాతం అధికం. వాస్తవానికి ఆర్‌బిఐ ఆగస్టు 2016లో గోల్డ్‌బాండ్లను గ్రాము ధర రూ.3,119తో జారీచేసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిపై వార్షికంగా 2.75శాతం వడ్డీ రాబడిని కూడా అందుకున్నారు. దీనిని కూడా పరిగణనలోకి తీసుకుంటే 2016 ఆగస్టు సిరీస్ గోల్డ్ బాండ్స్ కొన్ని వ్యక్తుల రాబడి మొత్తం 144శాతం కంటే కొంచెం ఎక్కువకు చేరుకుంది. ఈ క్రమంలో వడ్డీ మొత్తం నేరుగా బాండ్ హోల్డర్ల ఖాతాలకు పంపబడుతుంది. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుత రేటును జులై 29-ఆగస్టు 2, 2024రోజున మార్కెట్ విక్రయ ధర సగటును ప్రస్తుత రిడెంప్షన్ ధరగా నిర్ణయించింది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం సబ్‌స్క్రిప్షన్ వ్యవధికి ముందు వారంలో ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన 999 స్వచ్ఛత బంగారం ముగింపు ధర సాధారణ సగటు ఆధారంగా ఎస్‌జిబిల ధర నిర్ణయించబడుతుంది. వాస్తవానికి బంగారంపై పెట్టుబడులు పెట్టాలనుకునే వ్యక్తులు భౌతిక బంగారాన్ని హోల్డ్ చేయడానికి ప్రత్యామ్నాయంగా ఈ బాండ్లు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రభుత్వం తరపున ఈ బాండ్ల జారీ అధికారంగా ఆర్‌బిఐ కలిగి ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.